'ol. XII
[o. 3

5th October, 1979.
(Friday)
13 Asvin, 1901 S.E.

THE ANDHRA PRADESH
Legislative Assembly Debates
OFFICIAL REPORT
CONTENTS

PAGES

Oral Answers to Questions. .. 179

Written Answers to Questions. .. 197

Matters Under Rule 329:

re: (1) Procurement Rates of Paddy. .. 212

re: (2) Land-grab Movement to Occupy the Excess Lands of the Rajah of Challapalli. .. 219

re: (3) Non-implementation of the G. O. by the Hotel Owners for Reduction of Prices of Food Stuff. .. 224

re: (4) Lock out in Indo-Nippon Precession Bearings Ltd., Mculali. .. 229

re: (5) Minimum Wages for the Workers of Cinemas, Hotels etc. .. 236

re: (6) Accumulation of Handloom Cloth. .. 237

re: (7) Allotment of Toddy Shops to the Societies. .. 241

Business of the House. .. 245

Papers Laid on the Table. .. 249

Government Bills:

1. The A. P. Open Places (Prevention of Disfigurement) Bill, 1979. .. 254

2. The A. P. Excise (Amendment) Bill, 1978. .. 254

Motion:

re: Extension in the Terms of the Financial Committees. .. 254

[Contd. on 3rd Cover.

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRAPRADESH,
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD.

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES,

OFFICIAL REPORT

Third Day of the Fifth Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday the 5th October, 1979.

The House met at Half-past Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS.

Starting of Research Centre at Rajahmundry to Improve the Quality of Graphite Musalu

13—

*4512–Q.-Sri D Narasaiah (Asifabad):—Will the Minister for Co-operation and Small Scale Industries be pleased to state:

(a) whether it is a fact that the Central Government has agreed for the starting of research centre at Rajahmundry to Improve the Quality of Graphite Musalu (Crusibulls) ;

(b) if so, the stage at which the matter stands at present ?

సహకార లఘు పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ ఎన్. అమరనాథరెడ్డి):—

(ఎ) కాదండీ.

(బి) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ బి. నమ్మయ్య (పరకాల):— కేంద్రప్రభుత్వంతో సంప్రదించి దీనిని స్థాపించడానికి అలోచన ఏమన్నా ప్రభుత్వానికి ఉందా?

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :—సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రిసర్చ్‌వారు. ఒక ప్రతిపాదన పంపించారు. అది 37 లక్షల 10 వేల రూపాయలతో ఒక ఫీల్డ్ సేషన్ రాజమండ్రిలో పెట్టాలని, దానిలో 50 శాతం ఈ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రిసర్చ్ వారి షేర్ ఆఫ్ కాస్ట్ ఉంటుంది. బేలన్స్ ఆ ఇండస్ట్రీస్‌వారు భరించాలి. అయితే ఇండస్ట్రీస్ వారు ఒక లక్ష రూపాయలు కంట్రిబ్యూట్

*An asterisk before the name indicates confirmation by the Member

చేస్తామన్నారు. రాష్ట్రప్రభుత్వం ప్రపోజలును ఎగ్జామిన్ చేస్తున్నది. మిగతా అక్కడ ఉన్న గ్రానైట్ కూ్పిబుల్ ఇండస్ట్రీ. క్వాలిటీ మార్కెటింగ్ స్కీము, పికిల్ జార్సు అండ్ బౌల్స్ యూనిట్, వీటి అన్నిటిని ఒక పార్ట్ ఆఫ్ ది షేర్ గా చేస్తే సుమారు 5 లక్షల 80 వేల రూపాయలు అవుతుంది. దీనితో ఒక పిల్డ్ స్టేషన్ పెట్టి అక్కడ గ్రానైట్ ఇండస్ట్రీ నాణ్యతకు ఉపయోగపడేట్లుగా ఈ కార్యక్రమం చేయాలనేది ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

Construction of New Bridge over Krishna River at Vijayawada

14—

*4855Q.—Sri S. Alwar Das (Visakhapatnam-I) :— Will the Minister for Panchayati Raj, Roads and Buildings be pleased to state:

(a) whether it is a fact thatthe Central Government have asked the State Government to conduct Traffic Survey on Prakasam Barrage, at Vijayawada and send the Report expeditiously to take up the construction of a spacious new bridge over the river 'Krishna' there and ; to submit Economic and Technical details of the Proposed Coastal Road from 'Tada' to 'Ichapuram' to that the Central Government may approach the World Bank for necessary financial assistance;

(b) if so, whether the Reports were submitted to the Central Governemnt ; and

(c) if not, the reasons for such inordinate delay in the case of such important projects?

పంచాయతి రాజ్ శాఖామంత్రి (శ్రీ ఎం. భాగారెడ్డి): —(ఎ) కృష్ణానది పై క్రొత్త వంతెన నిర్మించుటకు, ప్రస్తుతమున్న ప్రకాశం బ్యారేజి మొదలు చివర వివరాలు పంపమని భారత ప్రభుత్వ నౌకాయాన రవాణా మంత్రిత్వ శాఖా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. కోస్తా రోడ్డు ప్రాజెక్టు విషయంలో ప్రపంచ బ్యాంకు సహాయం కోరకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ఆర్థిక వ్యవహారాల మంత్రిత్వ శాఖను సంప్రదించాలని తెలియజేసింది.

(బి). (సి) కృష్ణానదిపై ప్రతిపాదించబడిన క్రొత్త వంతెనకు సంబంధించిన అన్ని వివరాలు 20—8—78 తేదీన పంపించబడినాయి. కోస్తా రోడ్డు ప్రాజెక్టు విషయంలో వరంగల్లులోని ప్రాంతీయ ఇంజనీరింగు కళాశాల వారు తయారు చేసిన సాధ్యత నివేదికను కేంద్రప్రభుత్వ సలహాపై చీఫ్ ఇంజనీరు(రోడ్లు,భవనాలు శాఖ) సవరించారు. దానిలో నౌక రవాణా మంత్రాంగ శాఖ కోరిన అన్ని వివరాలు ఉన్నాయి. ప్రపంచ బ్యాంకు సహాయం కోరడం కోసం వివరాలు తయారు చేయడానికి కేంద్ర నౌక, రవాణా మంత్రాంగ శాఖను కేంద్ర ఆర్థిక విషయాల శాఖను సంప్రదించడానికి ఇప్పుడు ప్రతిపాదించడింది.

శ్రీ ఎస్. ఆల్వార్ దాస్:—కృష్ణానది మీద వంతెన రిపోర్టు పంపమన్నారు. సంతోషం. మత్స్య పరిశ్రమ అభివృద్ధికి, మత్స్య కారుల అభివృద్ధికి, టూరిజమ్ అభివృద్ధికి, కోస్తాప్రాంతం ఆర్థికాభివృద్ధికి, తడ నుండి ఇచ్చాపురం పోయే రోడ్డు

చాలా ముఖ్యమైనది కాని దాని రిపోర్టు నేను ఇప్పుడే చూశాను, దానిప్రకారం కేంద్రప్రభుత్వంలో ఉండే ఉన్నతోద్యోగులు చాని విషయం అంత ఉత్సాహంగా ఉన్నట్లు కనిపించడం లేదు. అందుచేత మన ప్రభుత్వం ఈ రోడ్డుకు ఎట్లాగైనాసరే కేంద్ర ప్రభుత్వ మంజూరు వచ్చేట్లు, వనరులు తక్కువైతే బ్రిడ్జెస్ చాలా ఉండాలన్నారు, వాటి మీద టోల్ కలక్టు చేసి, ఈప్రాజక్టు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుంది?

(శ్రీ ఎం. భాగారెడ్డి : —ఈ ప్రశ్నలో రెండు ఇండిపెండెంట్ ప్రశ్నలు ఉన్నాయి. ఒకటి కృష్ణానదిపై రెండవ వంతెన, రెండవది కోస్తా రోడ్డు గురించి. కృష్ణానదిపై వంతెన అన్న ప్రశ్నకు సంబంధించి 1—8—79 నాడు నేను ఒక లెటర్ కేంద్రప్రభుత్వానికి దాని అవసరం గురించి తెలుపుతూ వ్రాసాను. దానికి వారు 23-8-79 నాడు రిప్లయి ఇచ్చారు. ఇక్కడకు నేషనల్ హైవేస్ అడిషనల్ డైరక్టర్ జనరల్ వచ్చినప్పుడు నేను వారితో మాట్లాడాను, దీని విషయం చాలా అవసరమని వారికి నచ్చచెప్పడం జరిగింది. 8 కోట్ల 50 లక్షల రూపాయల ఎస్టిమేటు ఈ రెండవ బ్రిడ్జికొరకు తయారు చేశారు కేంద్రప్రభుత్వం దీనిని మంజూరుచేసి ప్లానింగ్ కమిషన్ అప్రూవల్‌కు పంపించింది, దీనిని 6వ పంచవర్ష ప్రణాళిలో చేరుస్తామని, తొందరగా చేపడతామని వారు చెప్పారు. తడ నుంచి ఇచ్చాపురం వరకు వేసే కోస్తా రోడ్డు కోస్తా బెల్టులో ఉన్న మత్స్య పారిశ్రామికులకు, వికర్ సెక్షన్సుకు, పరిశ్రమలకు డెవలప్‌మెంట్ కొరకు చాలా అవసరం. దీనికి 197 కోట్ల 36 లక్షల రూపాయల లైన్ ఎస్టిమేట్ తయారయింది. దీనికి ప్రపంచ బ్యాంకు లోన్ అడగడానికి నిర్ణయం జరిగింది. వరంగల్‌లో ఉన్న ఇంజనీరింగ్ కళాశాలవారికి దీనిని చూపించి వారి సలహాలు తీసుకోవడం జరిగింది. ఈనెలాఖరుకు దీనిని కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరుగుతుంది.

(శ్రీ పి. సుందరయ్య (గన్నవరం):—అధ్యక్షా, 197 కోట్లు విదేశీబ్యాంకుతో మనం ముడివేసుకొని వాళ్ళకొంత ఇచ్చినా మూడింట రెండు పాళ్ళు మనంపెట్టుకోవలసివుంటుంది కాబట్టి కోస్టల్ గ్రామాలనుంచి వేసే ఈ 200 కోట్ల రోడ్డు కన్నా నేషనల్ హైవేస్‌కు పెర్ పెండిక్యులర్ రోడ్స్ వేస్తే ఇంత కన్నా చౌకగా అవుతుంది. సముద్రం ప్రక్కనే అంగళ్లు వుండవు. అవి లోపలకు రావలసిందే. మత్స్య పారిశ్రామికులు సముద్రతీరంనుంచి లోపలకు రావడానికి గాని, చేపలను చేరవేయడానికి గాని ఈ పెర్ పెండిక్యులర్ రోడ్ ఎక్కువ ఉపయోగకరంగా వుంటుంది. ఖర్చుకూడా చాలా తక్కువగా అవుతుంది. సముద్రం ఒడ్డున ఆవేక నదులపై బ్రిడ్జిలు కట్టి 200 కోట్ల రూపాయలు వెచ్చించేదానికంటే ఈ పథకాన్ని చేపట్టడానికి ప్రభుత్వం పునరాలోచిస్తుందా?

(శ్రీ యం. భాగారెడ్డి:—అధ్యక్షా, గౌరవ సభ్యులు సుందరయ్య గారు చెప్పినట్లుగానే కేంద్ర ప్రభుత్వం కూడా సలహా యిచ్చింది. ఇప్పుడు ఆల్టర్నేటివ్ కూడా ప్రభుత్వం ఆలోచిస్తుంది. ఈ సముద్రం దగ్గరకు వెళ్ళినప్పుడు నదులపై వంతెన కట్టేందుకు చాలా డబ్బు ఖర్చు అవుతుంది. లెవల్ కూడ పెంచాలని వారు చెప్పడం జరిగింది. ఎపోక్ రోడ్స్ టు ది కోస్టల్ సిటీస్ వేయడం చాలా అవసరమని కేంద్ర ప్రభుత్వం సలహా యిచ్చింది.

(శ్రీ ఎస్. అశ్వార్ చాస్:— తడనుంచి ఇచ్చాపురం వరకు రోడ్ వేసే పర్పస్ వేరు. గౌరవ సభ్యులు సుందరయ్య గారు చెప్పేది మత్స్య పారిశ్రామికులు అమ్ముకోవడానికి గాను రోడ్స్ అన్నారు. ఆ రోడ్సు ఏట్లాగైనా వెయ్యాలి. ఆ రోడ్డే కాకుండా ఈ రోడ్ యొక్క ప్రాముఖ్యతవుంది. కాబట్టి ఈ విషయం స్టేట్ గవర్నమెంట్ విడిచిపెట్టకుండా పర్సూయ్ చేసి త్వరలోనే ఈ ఆరవ పంచవర్ష ప్రణాళికలో ఇన్‌క్లూడ్ చేసేటట్లు చూడాలని మనవి చేస్తున్నాను.

(శ్రీ యం. భాగారెడ్డి:—అధ్యక్షా, ఇప్పుడు నేను మనవి చేసినట్లు ఈ ప్లాను తయారైంది. దీనిని కేంద్ర ప్రభుత్వానికి పంపుతున్నాము. మరి కేంద్ర ప్రభుత్వం కూడా వరల్డ్ బ్యాంకుద్వారా లోన్ కోసం ప్రయత్నం చేయవలసి వస్తుంది. ఇక అది ఆరవ పంచవర్ష ప్రణాళికలో ఇన్‌క్లూడ్ అవుతుందా లేదా అనే విషయం నేను ఇక్కడ చెప్పడం కష్టం. కాని ప్రయత్నం చేస్తాను.

Formation of P. R. Sub-Division at Warangal

15—

*3946–(Q) – Q. —Sarvasri P. Janardhan Reddy (Kamalapur) M. Jagannadham (Wardhannapet) C. Janga Reddy(Syampet) and Bh.ttam Sreerama Murthy (Parawada) :—Will the Minister for Panchayat Raj, Roads & Buildings be pleased to state:

(a) Whether it is a fact that a seperate P. R. Sub-Division at Warangal covering P. S. Hanamakonda and P. K. WarJhannapet was not formed inspite of the receipt of the recommendation to the effect by Department and popular demand for the same; and

(b) if so, whether the Government will expedite action in this behalf as the progress of irrigation works are otherwise being hampered?

8-40 a.m. పంచాయతీరాజ్ శాఖామంత్రి (శ్రీ యం. భాగారెడ్డి) —(ఎ) ఈ క్రింది సమితులకు చెందిన పనులను చూడడానికి వరంగల్లులో ఒక సబ్‌డివిజను ఉంది.

(1) ఘనాపూర్.
(2) హసుమకొండ.
(3) వర్ధన్నపేట.

1978, ఆగస్టు, సెప్టెంబరులలో వరంగల్లు డివిజనులో రెండు క్రొత్త సబ్ డివిజన్లు ఏర్పడినాయి. ఇందువల్ల పంచాయతీ రాజ్ సూపరింటెండింగు ఇంజనీరు పై సబ్ డివిజన్ల అధికార క్షేత్రాలను ఈ క్రింది విధంగా నిర్ణయిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

వరంగల్లు సబ్ డివిజను : హనుమకొండ పంచాయతీ సమితి,
వర్ధన్నపేట పంచాయతీ సమితి.

ఘనపూర్ సబ్ డివిజన్ : ఘనాపూర్ పంచాయతి సమితి,
కొడకొండ్ల పంచాయతీ సమితి.

హనుమకొండ ఘనపూర్ సమితులను కలిపి ఒక సబ్ డివిజనుగా చేయాలని, వర్ధన్నపేట, కొడకొండ్ల సమితులను కలిపి మరో సబ్ డివిజనుగా చేయాలని ఒక సూచన చేయబడింది. ప్రభుత్వం, పంచాయతి రాజ్ శాఖ చీఫ్ ఇంజనీరుతో సంప్రతించి, 1978, ఫిబ్రవరిలో ఈ సూచనకు ఆమోదం తెలిపింది. దానిని అమలు పరిచేందుకు ఉత్తర్వులు కూడఇచ్చింది. ఉత్తర్వులు కూడ జారీ అయ్యే సమయానికి విజ్ఞప్తులేవీ లేవు.

(ii) ఒక సబ్ డివిజనుకు బదులు రెండు సబ్ డివిజన్లు పనిచేస్తున్నాయి. వీటి హెడ్ క్వార్టర్లు వరంగల్లు, హనుమకొండలవద్ద ఉన్నాయి. అందువల్ల నీటి పారుదల పనుల అమలు తగులుపడతాయనడానికి ఎలాంటి అస్కారం లేదు.

(శ్రీ పి. జనార్దన్ రెడ్డి :— డివిజన్ను ఏర్పాటుచేసినప్పుడు ఒక్క వరంగల్ లోనే రెండు సబ్ డివిజన్స్ పెట్టడానికి కారణం ఏమిటి? సబ్ డివిజన్స్ పెట్టాలంటే తాలూకా ప్లేస్‌లో ఎక్కడైనా పెట్టవచ్చు. ఇప్పుడు కొడకొండ్ల అని చెప్పారు. అది జనగామలో పెట్టవచ్చుకదా అని నేను మనవిచేస్తున్నాను Why are you neglecting Taluq head quarters ?

(శ్రీ యం. భాగారెడ్డి :— సర్, గౌరవ సభ్యులు జనార్దన్ రెడ్డిగారు సూచించినట్లు, న్యాయంగా చూస్తే పంచాయతీరాజ్ డిపార్టుమెంట్‌లో వర్క్‌లోడ్ ఎక్కువైంది. ప్రతి పంచాయతీ సమితికి ఒక సబ్ డివిజన్ పెట్టవలసిన అవసరం వుంది. ఇప్పుడు వరంగల్‌లో ఉండాలని నిర్ణయించబడినటువంటి సబ్‌డివిజన్ జనగామలోగాని, లేదా మరో తాలూకాలోగాని పెడితే కొంతవరకు సౌకర్యంగా వుంటుందని వారు చెప్పారు. కొన్ని సందర్భాలలో ఒక వ్యక్తి ఒక పనిమీద డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్‌కు వచ్చినప్పుడు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్ కార్యాలయాలలో కూడా తన పనులను చూసుకొనే సౌకర్యంకూడా ఉంటుంది. కాని నేను ఈ పాలసీని బలపరచడంలేదు. ఇప్పుడు మేము పంచాయతీరాజ్ డిపార్టుమెంటును రిఆర్గనైజ్ చేయాలనుకుంటున్నాను. రూరల్ వాటర్ సప్లయి ఇంజనీరింగ్ డిపార్టుమెంటు వేరువేసి ఆ డివిజన్సుగాని, సబ్-డివిజన్స్‌గాని ఏర్పాటు చేసినప్పుడు వారు సూచించిన విషయాలనుకూడా నేను దృష్టిలో పెట్టుకుంటాను.

(శ్రీ యం. జగన్నాథం:—అధ్యక్షా, ఇది చాలా రోజుల క్రితం వేసినప్రశ్న సబ్‌డివిజన్స్ ఏర్పాటు చేయడంలో ఏవేవి కలిపినా మాకు అభ్యంతరం లేదు. కాని ఈ సబ్‌డివిజన్స్‌తోపాటు వర్క్‌లోడ్ దృష్ట్యా సూపర్‌వైజింగ్ స్టాఫ్‌ను పెంచడానికి కూడా ఏదైనా ఆలోచనవుందా?

శ్రీ యం. బాగారెడ్డి:—ఆలోచన ఉందండి. ఈ మధ్యనే కొంత స్టాఫ్‌ను పెంచాము. కొన్ని ఎస్. ఇ. పోస్టులు కూడా క్రియేట్ చేసాము. ఈ మధ్యనే 120 మంది సూపర్ వైజర్స్‌ను కూడా రిక్రూట్ చేయడం జరిగింది. సి. ఇ. ఆఫీసుల్లో పని చేస్తున్న ఎస్. ఇ. లను గాని, ఇ. ఇ. లను గాని తరువాత ఎస్. ఇ లకు పి.ఏ.లుగా పనిచేస్తున్న ఆ. ఇ. కేడర్ వాళ్ళను బై ఫర్ కేట్ చేసి డిస్ట్రిక్ట్స్‌కు పంపించి వర్క్‌లోడ్ ఎక్కువగా వున్న చోట్ల వర్క్‌లోడ్ తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్నాం. గౌరవ సభ్యులు అన్నట్లు వర్క్ లోడ్‌ను బట్టి చూస్తే కొన్ని జిల్లాలలో ఒక్కొక్క ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు నాలుగు, ఐదు కోట్లవరకు కూడా వర్క్‌లోడ్ వుంది. ఈ వర్క్‌లోడ్‌లోకూడా వెరైటీ ఆఫ్ వర్క్స్ ఉన్నాయి. పికర్ సెక్షన్స్ హట్టింగ్ ప్రొగ్రాం, స్కూల్ బిల్డింగ్స్, రోడ్స్, మైనర్ ఇరిగేషన్ వర్క్స్. ఈ విధంగా నూక్ అండ్ కార్నర్‌లో కూడా వర్క్స్ వున్నందున ఇంజనీరింగ్ స్టాఫ్‌కు వర్క్‌లోడ్ వున్నమాట నిజమే. కాని ప్రస్తుతం మనరాష్ట్రం ఎదుర్కొంటున్న ఆర్థిక పరిస్థితులలో మనకు కావలసిన మొత్తం స్టాఫ్ దొరుకుతుందనే నమ్మకం నాకు లేదు. కాబట్టి వున్న స్టాఫ్‌లోనే ఈ పి.ఎ. లను సపరేట్ చేసి, చీఫ్ ఇంజనీర్ ఆఫీసుల్లో ఉన్న స్టాఫ్‌ను సపరేట్ చేసి, అవసరంగా స్టాఫ్ వున్న చోట్లవాళ్ళను తీసివేసి, సపరేట్ డివిజన్, సబ్ డివిజన్స్ ఏర్పాటుచేసి వర్క్ డిస్ట్రిబ్యూషన్ చేయాలని ప్రభుత్వానికి వుంది.

Mr. Speaker :— Question Nos. 16 and 17 are postponed.

Arrears of Excise Revenue Due from the Bidders to the Excise Dept.

18—

*4379—Q.—Sri B. R. Doraswamy Naidu (Kuppam) :—Will the Minister for Excise be pleased to state :

(a) whether it is a fact that huge amount of arrears of revenue from Excise Department is accumulated right from 1978 to 1979 in the State;

(b) if so, the Districtwise total amount of arrears excise of revenue due from the bidders ; and

(c) whether there are any concrete proposals with the Government to collect the same?

Minister for Excise (Sri P. Ganga Reddy):—

(a) Excise arrears accumulated during the years 1969 —70 to 1972—73.

(b) A Statement giving the particulars is placed on the table of the House.

(c) necessary action being taken to recover the recoverable arrears under the provision of Revenue Recovery Act.

STATEMENT SHOWING THE DISTRICTWISE BALANCES OF EXCISE ARREARS AT THE END OF JUNE, 1979.

Sl. No.	Name of the District		Balance (Rs. in lakhs)
1.	Ranga Reddy	..	34.39
2.	Hyderabad	..	129.76
3.	Medak	..	65.54
4.	Mahaboobnagar	..	46.93
5.	Nizamabad	..	13.55
6.	Nalgonda	..	56.31
7.	Warangal	..	16.92
8.	Karimnagar	..	15.93
9.	Adilabad	..	11.70
10.	Khammam	..	47.86
11.	Kurnool	..	43.92
12.	Chittoor	..	18.31
13.	Anantapur	..	9.17
14.	Cuddapah	..	60.72
15.	Guntur	..	30.90
16.	Prakasam	..	1.98
17.	Nellore	..	9.52
18.	East Godavari	..	159.99
19.	West Godavari	..	33.79
20.	Krishna	..	61.28
21.	Srikakulam	..	11.66
22.	Visakhapatnam	..	65.18
23.	Vizianagaram	..	6.18
	Total :	..	952.49

(శ్రీ వి. ఆర్. దొరస్వామినాయుడు :— ఇప్పుడు బకాయిలు వున్న డబ్బుపైన వడ్డీకూడా వసూలు చేస్తున్నారు. అలాకాకుండా వడ్డీని తీసివేసి అ లు (ప్రిన్సిపుల్ ఎమవుంట్) మాత్రం వసూలు చేయడానికి ఏదైన ప్రతిపాదన వుందా?

(శ్రీ పి. గంగారెడ్డి :— చట్టప్రకారం పైములో ఇవ్వకుంటే పర్సంటేజ్ ప్రకారం ఇంట్రెస్టు కూడా కలిసి వసూలు చేస్తారు.

(శ్రీ) సిహెచ్. విఠల్ రెడ్డి (నర్సంపూర్) :—ఇప్పుడు మొత్తం రాష్ట్రంలో 952 లక్షల రూపాయలు బకాయ పడి వున్నది. ఈ బకాయలు వసూలు చేసేటందుకు ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటున్నది. కాని ఈ బకాయలు పెట్టిన వాండ్లు రాజకీయ కమ్ కాంట్రాక్టర్సా ? అందువల్లనా ఈ బకాయలు ఆగిపోయి వాయి ? వానిని గురించి ఏమి చర్యలు తీసుకుంటారు ?

(శ్రీ) సి. గంగారెడ్డి:— రు. 925 లక్షల మింజువలె 741 లక్షలరూపాయలు 72–78 వరకు వున్నది. దానిలో డిఫెక్టివ్ రూల్స్ ఉండుటవల్ల వసూలు చేయడంలో కష్టాలు అయినాయి. దానికోసం చట్టం మార్చినాము. చాల కఠినమైన చర్య తీసుకుంటున్నాము వివరంగా చెప్పాలంటే–కోర్టుల ద్వారా 111 లక్షల రూపాయలు స్టేలు ఉన్నాయి. 868 లక్షలు బాడ్ డెబ్సు వున్నాయి 109 లక్షల రూపాయలు యింకో స్టేట్ నుంచి వచ్చేవి ఉన్నాయి. వారు చెప్పిన పట్లు పొలిటికల్ కమ్ కాంట్రాక్టర్ అనేది నాకు తెలియదు. కాని దీనిలో ఎవరికి కూడా ఎగ్జంప్షన్ యివ్వకుండా తప్పక ఈ డబ్బు వసూలు చేస్తాము.

(శ్రీ) పూల సుబ్బయ్య (మార్కాపూర్) :—రెండు జిల్లాలలో దాదాపుగా మూడు కోట్ల రూపాయలు రావలసి వున్నది. హైదరాబాద్, తూర్పుగోదావరి జిల్లా, హైదరాబాద్ రు.129 లక్షలు. తూర్పుగోదావరి జిల్లా రు. 169లక్షలు చిల్లర వారు ఎంత కాలం నుంచి బకాయిపడి ఉన్నారు. ప్రభుత్వం తీసుకొన్న చర్యలు ఎమిటి ? వసూలు చేయకపోతే అది బాడ్ డెట్ అవుతుంది. ప్రభుత్వ ఎక్స్‌చెకర్‌కు నష్టం గదా ? ఎందుకు ప్రభుత్వం ఉదాసీనతతో వీరిని చూస్తున్నది ? వారు చెప్పినది వాస్తవం కాకపోతే వసూలు చేసి ఉండాలి గదా?

(శ్రీ) పి. గంగారెడ్డి :— అన్ని చర్యలు తీసుకుంటారు. రెవిన్యూ రికవరీ యాక్టు ప్రకారంగా రెవిన్యూ డిపార్టుమెంట్ యిది వసూలు చేస్తున్నది. దీనికి ఒక ప్రొసీజర్ వున్నది. వారి ప్రాపర్టిస్ ఏవైతే పెట్టినారో దానిని కాన్‌ఫిస్కేట్ చేసి.....

(శ్రీ) పూల సుబ్బయ్య:—ఎంత కాలం నుంచి వారు బకాయిపడి ఉన్నారు. మీరు తీసుకొన్న చర్యలు ఏమిటి? దానినిబాడ్ డెట్స్‌గా ట్రీట్ చేసి వేవ్ చేయాలని ఉద్దేశ్యమా?

(శ్రీ) పి. గంగారెడ్డి:—ఆ ఉద్దేశ్యం కాదు. ప్రాపర్టిస్ ఎటాచ్ చేసి వేలం చేసి కలెక్ట్ చేయాలనే ప్రయత్నం జరుగుతున్నది.

8.50 a.m

(శ్రీ) పూల సుబ్బయ్య:—ఎంత కాలం నుంచి వున్నది అని అడిగితే చెప్పడం లేదు

(శ్రీ) పి. గంగారెడ్డి:—1972–78 నుంచి.

(శ్రీ) పూల సుబ్బయ్య:—1972 నుంచి ఉంటే వసూలు చేయక పోవడానికి కారణం ఏమిటి? ఈ రెండు పద్దులు బాడ్ డెట్స్‌గా ట్రీట్ చేశారా ?

మిస్టర్ స్పీకర్ :—ఈ గవర్నమెంట్ 1978 లో వచ్చినది.

శ్రీ పూల సుబ్బయ్య.—ఒక వైపు ఆర్థికంగా లోటు. రెండవ వైపున రావలసిన బకాయిలు రాబట్టకపోవడం. ఇది రాష్ట్రానికి నష్టం. ఏ చర్యలు తీసుకుంటారో చెప్పండి.

శ్రీ పి. గంగారెడ్డి:—రూ. 100 కోట్లు చాదాపు ఇవ్వాలి. సబ్ సిక్వెంట్ యియర్స్‌లో చూస్తే .54 పర్సంట్, 1. పర్సంట్. ఒక పర్సంట్ కూడ లేదు. బిజినెస్ డిపార్ట్‌మెంట్‌లో ఒక పర్సంట్ ఉండడం సహజం. దాని విషయంలో తిరిగి రీ లాక్సేషన్ ఇవ్వడం లేదు.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి): —మంత్రిగారు సమాధానంలో 9 కోట్ల రూపాయలు చాల చిన్న మొత్తం గదా అంటున్నారు. మన వేస్ అండ్ మీన్స్ పొజిషన్ చాల బాడ్‌గా వున్నది. రైతుల దగ్గర వసూలు చేసేటప్పుడు ప్రతి దమ్మిడి కూడ వసూలు చేయడం కోసం విపరీతమైన మేజర్స్ తీసుకుంటున్న సందర్భంలో వీటి పట్ల యి త ఉదారంగా ఉండాల్సిన అవసరం ఏమిటి? ఇన్ని సంవత్సరాల నుంచి యిట్లా ఉంచి దీనిని రైటాఫ్ చేయాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉన్నట్లు అనుమానం కలుగుతున్నది. అది నిర్ధారణ చేస్తారా?

శ్రీ పి. గంగారెడ్డి: —రూల్స్‌లో లేకున్నా ఉండడంవల్ల ఆలస్యం అయింది సబ్ సీక్వెంట్ యియర్స్‌లో రిలాక్సేషన్స్, అభ్యర్థి ఏమి లేదని చెప్పారు.

శ్రీ కె. వెంకటరామయ్య (గుత్తి):—ఇక్కడ యిచ్చిన పట్టీ ప్రకారం చూసినట్లయితే తూర్పు గోదావరి, హైదరాబాద్ జిల్లాలు రిచ్ డిస్ట్రిక్ట్స్ ఎవరైతే బిజినెస్ చేస్తూ ఉంటారో ఎక్సైజ్ పద్దులో ఆ కాంట్రాక్టర్స్‌కు ప్రతిసారి లాభాలు వస్తాయి. గాని నష్టం ఉండదు. ఈ ఎరియర్స్ ఎట్లా ఎక్యుమలేట్ అయినాయి? లీజ్ ఎందుకు మళ్ళీ కాంట్రాక్టర్స్‌కు యిచ్చారు? లీజ్ పీరియడ్ ఎక్స్టెండ్ చేశారు? ఏరియర్స్ ఉన్నట్లయితే, లీజ్ పీరియడ్ ఎక్స్టెండు చేయరు. ఎక్స్టెండ్ చేయకుండా ఉన్నటువంటి కేసేనా? లేకుంటే వసూలు చేసే దానికి ఏమి చర్యలు తీసుకుంటారు?

శ్రీ పి. గంగారెడ్డి:—గౌరవసభ్యులకు ఎక్సైజ్ గురించి ఎక్కువ తెలుసు. ఒక సంవత్సరం లీజ్ యిస్తారు? ఎక్స్టెండ్ చేసే సమస్య రాదు. బకాయి ఉన్న వారు మరల తీసుకునే అధికారం లేదు.

Mr. Speaker :—He is telling about the exterding of payment period.

Sri P. Ganga Reddy :—Where the Court has given stay orders. we have kept quiet. ఇందులో మా గవర్నమెంట్ ప్లీడర్ ఎప్పియర్ అయినాడు. మిగిలిన వాటిలో రూల్స్‌లో లేకున్నా ఉండడం వల్ల అది ఆగిపోయింది. ఆ రూల్స్ చేంజ్ చేసినాము. ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్ లేనిది పాట పాడ నివ్వము ప్రాపర్టీస్ కూడ ఎటాచ్ చేస్తున్నాము.

శ్రీ బి. ఆర్ముగం (వేపంజెరి):—1969 సంవత్సరం నుంచి ఈ సంవత్సరం వరకు కంట్రాక్టర్స్ వేలం పాట పాడేటప్పుడు రెండు నెలల లీజ్ – పాతిక శాతం లీజ్ ఇస్తే ఈ మొత్తం బ్యాంక్‌లో రోల్ డిపాజిట్‌లో సహా లీమిట్ చేశారు. వారు

కంటాక్ట్ విరమించుకున్న తరువాత ఆరోజు నుంచి ఈరోజు వరకు బ్యాంక్ నుంచి 8 పర్సంట్ యింటరెస్ట్ సూపరింటెండెంట్ పేరుతో యిచ్చేశారు. ఈ నాటికి ప్రతి జిల్లాలో అనేక లక్షల రూపాయలు ఆ కాంట్రాక్టర్స్‌కు యివ్వకుండా, నశాయిస్తున్నారు. డబ్బు రాదు అని చిన్నచిన్న కాంట్రాక్టర్స్ విరమించుకున్నారు ప్రభుత్వానికి రావలసినది మాట్లాడుతున్నారు. వారికి రావలసిన డబ్బు గురించి కూడ యోచన చేస్తారా?

(శ్రీ పి. గంగారెడ్డి:—అది వేరే నోటీసు యిస్తే నేను యివర్మేషన్ చెప్పిస్తాను.

(శ్రీ కె. వెంకటేశ్వరరావు (కొల్లాపూర్):—ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత, గంగారెడ్డిగారు ఎక్సైజ్ శాఖామాత్యులు అయిన తరువాత ఎన్ని స్టేలు యిచ్చారు?

(శ్రీ పి. గంగారెడ్డి:—అవన్నీ నాకు జ్ఞాపకం లేదు. ఒక చానిలో యిచ్చాను. వేరు ఒక్కటే. ఒకరి పార్టీవర్టి ఎటాచ్ చేసేది ఒకరిది చేశారు. వారు ఎక్స్ ఎమ్.ఎల్.ఎగా ఉండిరి. ఎవరో రామచంద్రారెడ్డి బకాయి ఉంటే నా వేరు మీద వచ్చినది అంటే యిది తేల్చుకొనేవరకు వసూలు చెయవద్దని స్టే యిచ్చినది ఒకటే నాకు యాద్ వున్నది.

Ful-filling the Standards Fixed by Indian Medicine Central Council for Ayurveda Colleges

19—

*4874 (F) -Q —Sri B. Sammaiah (parkal):— Will the Minister for Technical Education and Indian Medicine be pleased to state:

(a) whether it is a fact that the standards fixed by Medicine Central Council for Ayurveda Colleges are not ful-filled in State; and

(b) if so, the reasons therefor, and the action proposed to be taken by the Government?

సాంకేతిక విద్య, భారతీయ వైద్య శాఖలమంత్రి (శ్రీ టి. హయగ్రీవాచారి):— (ఎ) అవునండి.

(బి) భారతీయ వైద్య కేంద్రమండలి నిర్ణయించిన క్రొత్త సిలబస్‌ను 1978-79 సంవత్సరం నుండి రాష్ట్రంలోని మూడు ఆయుర్వేద కళాశాలల్లోను ప్రవేశపెట్టారు. ఆ సిలబస్ ప్రకారం ప్రతి కళాశాలలో ఒక నిర్దిష్ట స్కేలు ప్రకారం సిబ్బందితో 12 శాఖలు ఉండవలెను. కాని ఇది అధిక ఖర్చుతోకూడు కొన్నందువలన ఆ స్కేలు ప్రకారం సిబ్బందిని మంజూరు చేయుటకు వీలుకాదు అయినప్పటికీ యీ సంవత్సరాంతంలోవున్న ఆ మూడు ఆయుర్వేద కళాశాలల్లో ప్రతి ఒక్కదానిలోను తగినంత సిబ్బందితో కనీసం ఒక శాఖను అప్‌గ్రేడు చేయాలనే ప్రతిపాదనను ప్రభుత్వం శీఘ్రంగా పరిశీలిస్తున్నది. ఈ విషయంకై ఉత్తరువులు త్వరలో జారిచేయబడతాయి.

శ్రీ బి. సమ్మయ్య:— దేశీయ వైద్య కేంద్రీ మండలిలో కొన్ని స్టాండర్డ్సు వారు నిర్ణయించారు. దాని ప్రకారంగావ్వతి కాలేజీలో ఒక ప్రొఫెసర్, ముగ్గురు లెక్చరర్స్, ఒక డెమాన్స్ట్రేషన్ ఉండాలి. అదే కాకుండా భవన సౌకర్యాలు సరిగా ఉండాలి. అవసరమైన పరికరాలు ఉండాలి. ఈ విధమైన పరిస్థితి అన్ని ఆయుర్వేద కళాశాలలో కూడ లేనట్లుగా వున్నది. ముఖ్యంగా వరంగల్ ఆయుర్వేద కళాశాలలో ఈ విధమైన సౌకర్యాలు లేవు. దేశీయ వైద్య కేంద్రీ మండలి ఈ వరంగల్ ఆయుర్వేద కళాశాలను గుర్తింపు చేయకుండా ఉండేటటు వంటి సమగ్రమైన అభిప్రాయానికి రాబోతున్నట్లు తెలుస్తున్నది దానిని గురించి ప్రభుత్వం ఏవిధమైన చర్యలు తీసుకోబోతున్నదీ?

శ్రీ టి. హయగ్రీవాచారి:— దేశీయ వైద్యం గురించి మొదటినుంచి 9-00a.m. కొంచెం చల్లచూపు ఉండడం అందరికి ఎఱుక ఉన్న విషయమే. అది కొంచెం ప్రయత్నం చేస్తున్నాము కేంద్ర లో గాని, రాష్ట్రంలో గాని, మన రాష్ట్రం కూడా — దానికి డబ్బు కేటాయింపు తక్కువగా వున్నది. అయినప్పటికి ఈ కాలేజీల స్టాండర్డు తగ్గవద్దని ఈ సంవత్సరం ఒక్కొక్క డిపార్టుమెంట్ — ఒక ప్రొఫెసర్, ఒక రీడర్, యిద్దరు లెక్చరర్స్ అని, దానికి ఫైనాన్స్ మినిష్టరుగారు ఒప్పుకున్నారు. అక్కడ కొద్ది రోజుల లోపల అనులు పెడతాము. ఇంకా స్టాండర్డ్సు పెంచాల్సిన అవసరం వున్నది. భవనాలు కట్టాల్సిన అవసరం వున్నది. ఈ సంవత్సరం ఒక ఐదు రూపాయలు ఖాంక్షన్ చేసి భవనానికి కొంత పెంచడానికి ప్రయత్నం చేశాము. ఈ విధంగా ఉన్న వనరులు, వాటి యొక్క స్టాండర్డ్సు తగ్గకుండా పెంచాలని ప్రయత్నం చేస్తున్నాము స్టాండర్డ్సు పెంచడమే ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యం.

శ్రీ పి. జనార్దనరెడ్డి:—ప్యూర్ ఆయుర్వేదం, యింటిగ్రేటెడ్ మెడిసిన్ అని రెండు విధములు. ప్యూర్ ఆయుర్వేదం చదువుకొన్న విద్యార్థులకు వీరు ఉద్యోగాలు కల్పించలేరు. ఇంటిగ్రేటెడ్ మెడిసిన్ చదువుకొన్న వారినిప్రభుత్వం ఎంకరేజ్ చేస్తున్నది. ఇది కూడ మీ పాలసీయా?

శ్రీ టి. హయగ్రీవాచారి:— 1972 నుంచి జి.సి.ఐ.ఎమ్. అపేశారు. శుద్ధ ఆయుర్వేదం ఆరంభించారు. జి.సి.ఐ.ఎమ్. పాస్ అయినవారు ఎమ్.బి.బి.ఎస్ చదువుకోడానికి అవకాశం యిచ్చారు. వారు పాస్ అయ్యారు. ఉద్యోగాలు దొరకకపోవడం వేరు శుద్ధఆయుర్వేదాన్ని ప్రోత్సహించడం, పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్స్ పర్చాటుచేయడం, పుస్తకాలు ట్రాన్స్లేట్ చేయడం జరుగుతున్నాయి.

Collection of Electricity Bills in Twin Cities through Mobile Vans

20—

*4393-Q.—Sri A. Eswarareddy(Tirupati):—Will the Minister for Finance and Power be pleased to state:

(a) whether a mobile van is introduced in the city to collect electricity bills in Twin Cities;

(b) the areas covered for collection of Tariff dues of the APSEB and

(c) whether such facilities would be extended to important towns also apart from the twin cities?

ఆర్థిక, విద్యుచ్ఛక్తి శాఖమంత్రి శ్రీ (జి. రాజారాం):—(ఎ) అవునండి. ఈ సదుపాయం ప్రయోగాత్మక చర్యగా ప్రవేశపెట్టడం జరిగింది.

(బి) సంచార వాహనము ద్వారా ఎల్.టి.బిల్లులు వసూలు చేసే పద్ధతి ఈ క్రింది ప్రాంతాలకు వర్తింపజేయబడినది:—

వసూలుచేసే ప్రదేశం.		ఈ సదుపాయం వర్తించు ప్రాంతాలు.
(1) తార్నాకా.	...	1. తార్నాకా.
		2. బతకమ్మకుంట.
		3. రవీంద్రనగర్.
		4. వారాసిగూడ.
		5. చిల్కలగూడ.
		6. మెట్టుగూడ.
(2) లాలా పేట్.	....	1. లాలాగూడ (కొంత భాగం)
		2. లాలా పేట్.
		3. మౌలాలి.
		4. బాలాజీనగర్ కాలనీ.
(3) అంబర్ పేట్.	....	1. అంబర్ పేట్.
		2. సెంట్రల్ ఎక్సైజు కాలనీ.
		3. అంబర్ బాగ్.
		4. ఇందిరానగర్.
		5. విద్యానగర్.
		6. నల్లకుంట (కొంత భాగం)
(4) దిల్‌సుఖ్‌నగర్.	....	1. దిల్‌సుఖ్‌నగర్.
		2. గడ్డి అన్నారం(కొంత భాగం)
		3. మూసారాంబాగ్.
		4. లలితానగర్ కాలనీ.
		5. ద్వారకాపురి కాలనీ.
(5) ఎస్.బి.హెచ్.కాలనీ మలక్ పేట్.	....	1. గడ్డిఅన్నారం(కొంత భాగం)
		2. ఎస్.బి.హెచ్.కాలనీ.
		3. వెంకటగిరి కాలనీ.
		4. పి.అండ్ టి కాలనీ.
		5. సంతోషర్ బజార్.

(6) కండికల్ గేట్.

1. ఉప్పుగూడ
2. కండికల్ గేట్
3. చంద్రాయణగుట్ట (కొంత భాగం)
4. మైసారం.
5. ఫలక్‌నుమా.
6. చావునిగులామ్ ముర్తుజా.

(సి) ఈ పద్ధతి విజయవంతంగాను, లాభసాటిగాను ఉన్నదని తేలినచో దానిని క్రమేపి ఇతర పట్టణాలకు విస్తరింపచేసే విషయం పరిశీలించబడుతుంది.

శ్రీ ఎ. ఈశ్వర రెడ్డి:—ఈ సంచార వ్యానుల ద్వారా టారిఫ్‌ను కలెక్ట్ చేసే పద్ధతి చాలా బావున్నదని మేము కూడ చెబుతున్నాం. కాని, రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలలో - ఉదాహరణకు, పుత్తూరు పట్టణం వుందనుకోండి-పుత్తూరు వారు వెళ్లి కాళహస్తిలో - అంటే 62 మైళ్లు వెళ్లి - యీ బిల్లులు కట్టుకోవలసి వస్తున్నది. ఇది ఎంత కష్టంతో కూడుకున్న పనో మీకు తెలుసు. అందువలన, రైతులకున్న యీ ఇబ్బందిని తొలగించి, అక్కడిక్కడనే యీ టారిఫ్‌ను కలెక్ట్ చేసే పద్ధతిని ఆలోచిస్తారా?

శ్రీ జి. రాజారాం:—ఈ సంచార వాహనాల పద్ధతి పట్టణాల పరకు ఒక ఎక్స్‌పెరిమెంట్‌గా పెడుతున్నాం. పల్లెసీమలలో రైతుల కొరకు ప్రతి గ్రామానికి బిల్లు కలెక్టర్ వెడతాడు, ఒక డేట్ ఫైము యిచ్చి. అక్కడ వారికి కడితే సరిపోతుంది. ఆ బిల్లు కలెక్టరు వెళ్లినప్పుడు కట్టకపోతే వస్తుంది సమస్య. పట్టణాలలో ఆయా వీధులలో యిటువంటి కేంద్రాలు ఏర్పాటు చేశాముగాని, గ్రామీణ ప్రాంతాలలో బిల్లు కలెక్టర్స్ వసూలు చేస్తున్నారు.

శ్రీ పూల సుబ్బయ్య:—గ్రామాలలో రైతుల వద్ద నుండి బిల్లు కలెక్టర్సు తీసుకుంటారు. అంటున్నారు. వీరు పోయేటప్పటికి రైతులు పనులుండి పొలాలకు పోతున్నారు. అప్పుడు కట్టకపోతే, తరువాత వారు పెనాల్టీలు కట్టుకోవలసిన దుస్థితి వస్తున్నది. ఈ విషయం మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. వారు గ్రామంలో పోస్టు ఆఫీసు, పంచాయితీల ద్వారా వసూలు చేసే వసతి కల్పిస్తామని ఒక పిన్నిపుల్‌గా వారు ఎగ్రీ అయినట్లు చెప్పారు. దీనిని అమలు జరిపి రైతుల బాధలు పోగొడతారా?

శ్రీ జి. రాజారాం:—నేను ఇది వరకు ఎన్నోసార్లు మనవి జేశాము. పోస్టాఫీసు వారుగాని, పంచాయితీ వారుగాని యీ బాధ్యతను తీసుకోవడానికి సిద్ధంగా లేదు. పోస్టాఫీసు అంటే అది మన చేతిలో లేదు. గ్రామ పంచాయితీల విషయం మీకు తెలుసు. ఎవరూ కూడా ముందుకు రావడం లేదు. అందుకని యీ రెండు ఏజెన్సీస్ మా వద్ద లేవు. అయినప్పటికి, రాష్ట్ర విద్యుత్ సంస్థ ఏ గ్రామంలో నయినాసరే ఒక బాధ్యతగలిగిన వ్యక్తి కొంత డిపాజిట్ కట్టి, వసూలు చేసి కట్టడానికి సిద్ధంగా వుంటే, ఆయనకు కమిషన్ కూడా యిస్తామని చెప్పడం జరిగింది. అలా కూడా ఎవరూ రావడం లేదు.

(శ్రీ) ఫైచ్. కాశయ్య (కొత్తగూడెం): — దాదాపు రెండు సంవత్సరాల నుంచి కన్స్యూమర్స్ వద్ద నుంచి ఎలక్ట్రిసిటీ బోర్డు వారు డబ్బు వసూలు చేయడం లేదు. ఇప్పుడు ఒక్కసారి యీ మొత్తాన్ని వసూలు చేస్తామంటే వారికి కట్టడం సాధ్యం కాదు, ఇది పార్టిక్యులర్ డిఫికల్టీ. అందువలన, కన్వీనియెంట్‌గా వుండేవిధంగా, యీజీ ఇన్‌స్టాల్‌మెంట్స్ ఫిక్స్ చేసి వసూలు చేస్తారా? అది మీ వర్కర్స్ సమ్మెవలనగానివ్వండి, కంప్యూటర్స్ వలన గానివ్వండి, ఏ కారణం చేతనయినా కానివ్వండి, రెండు సంవత్సరాలు వసూలు చెయ్యలేదు. అందులో రైతుల తప్పు ఏమీ లేదు. అందుచేత, సులభ వాయిదాల పై యీ మొత్తాన్ని వసూలు చేసే పద్ధతి ఆలోచిస్తారా?

9-10 a.m.

(శ్రీ) జి. రాజారాం:— గౌ. సభ్యులకు బహుశా సమాచారం అందలేదేమో. ఇదివరకే పత్రికల ద్వారా, జి. ఓ. ల ద్వారా అందరికీ తెలుపడం జరిగింది. ఎవరి పద్ద కూడా ఒక్కసారి అడగకూడదు, వారు ఎన్ని ఇన్‌స్టాల్‌మెంట్స్ అడిగితే అని. ఇన్‌స్టాల్‌మెంట్సులో వసూలు చేయమని ఇదివరకే ఆదేశాలు ఇవ్వడం జరిగింది

(శ్రీ) బి. జ్ఞాన ప్రకాశం (దర్శి) :— ఈ మొబైల్ వాన్స్ ద్వారా కలెక్షన్సు మాత్రమే చేస్తారా? లేక యీ మొబైల్ వాన్స్‌లో వుండే స్టాఫ్‌కు అక్కడ ఎంతోకాలంగా కట్టక ఎరియర్సు ఎక్కువగా వుంటే వారిని పార్సిక్యూట్ చేసే అధికారాలు కూడా వుంటాయా?

(శ్రీ) జి. రాజారాం:— ఎలక్ట్రిసిటీ బిల్సులో ఎరియర్సు ఎక్కువగా వుండే అవకాశం వుండదు, ఎక్కడయినా కోర్టు స్టేయిచ్చి వుంటే తప్పది మన్త్లీ ఆడేట్ లోపల కట్టకపోతే డిస్‌కనెక్ట్ చేసేస్తారు. అందువలన ఎక్కువ ఎరియర్సు వుండవు. బిల్లు కట్టకపోతే డిస్‌కనెక్ట్ చేస్తారు, డబ్బు వసూలుకు కోర్టు ద్వారా పర్యత్నిస్తారు.

(శ్రీ) ఎస్. జైపాల్ రెడ్డి (కల్వకుర్తి) :— గ్రామాలలో వుండే రైతులు ప్రతి నెలా కట్టడం యిబ్బందిగా వుంది. బిల్లు కలెక్టర్సు వెళ్లడం లేదు. బిల్ కలెక్టర్సు వారి ఎసోసియేషన్ స్థాయిలో మేము ఇంతమంది రైతులకంటే ఎక్కువ మంది వసూలు చేయమని నిర్ణయించుకున్నారు. అందువలన, కొన్ని గ్రామాలకు వారువెళ్లడం లేదు. అందువలన, ప్రతి రైతూ, ప్రతి నెలా జిల్లా హెడ్ క్వార్టర్సుకు వెళ్లి కట్టవలసిన పరిస్థితి వస్తున్నది, ఈ బిల్ కలెక్టర్ సిస్టమ్‌ను ఎందుకని రెగ్యులేట్ చేయలేకపోతున్నారు?

(శ్రీ) జి. రాజారాం:—మా దృష్టిలోకి ఎవరయినా బిల్లు కలెక్టరు ఆ రోజున ఆ గ్రామానికి వెళ్లి లేదని రుజువైతే ముందుగా వారిని సస్పెన్షన్‌లో పెడతాము. ఎవరూ వెళ్లకుండా వుండరు. అయితే, బిల్ కలెక్ట్ చేసే వారు వేరు, బిల్లింగ్ చేసే వారు వేరు, రీడింగును బట్టి చేయక, గతంలో వున్న దానిని బట్టి వేయడంకూడా జరుగుతుంది. అంతేకాని, బిల్ కలెక్టరు ఆ ఊరికి పోయి తీరవలసిందే. అందులో ఇంకేమీ లేదు.

(శ్రీ) ఎన్. జైపాల్ రెడ్డి :— బిల్ కలెక్టర్లు తమ అసోసియేషన్ ద్వారా మేము 600 మంది రైతుల నుండి కంటే ఎక్కువ వసూలు చేయము అని ఒక నిర్ణయం తీసుకుని వారు ముందుకు వెడుతున్నారు.

(శ్రీ) జి. రాజారాం :— బిల్లింగు కలెక్టర్లు వేరు బిల్ కలెక్టర్లు వేరు. బిల్లింగు వారు 700 కంటే ఎక్కువ బిల్లు చెయ్యము వర్క్‌టు రూల్ అని చేశారు. దానిని పరిష్కరించాము. బిల్ కలెక్టర్లు అదనంగా వసూలు చేయడానికి ఒప్పుకోకపోవడం అంటూ వుండదు. ఎందుకంటే వారు ఎంత ఎక్కువ చేస్తే అంత అదనంగా లాభం వుంటుంది.

(శ్రీ) సి.విఠల్ రెడ్డి :— బిల్ కలెక్టర్లు ప్రస్తుతం ఎక్కువ మంది లేరు. తాలూకాకు ఒక రిద్దరున్నారు. 170 గ్రామాలకు వీరు పోయి వసూలు చేయడం సాధ్యం కాదు. అందువల్ల అన్ని గ్రామాలు కవర్ కావు. దానివల్ల రైతులు డిస్ట్రిక్టు హెడ్ క్వార్టర్సుకు పోవలసిన ఇబ్బంది ఏర్పడుతున్నది. ఇప్పుడయినా అయిదారు గ్రామాలకు ఒక బిల్ కలెక్టరును ఎప్పాయింట్ చెయ్యడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా?

(శ్రీ) జి. రాజారాం:— రాష్ట్ర విద్యుత్ సంస్థ సిబ్బంది ఎక్కువగా వున్నారని, తద్వారా ఎక్కువ నష్టం వస్తున్నదని భావిస్తున్నది. ఏ గ్రామానికయినా నిర్ణయించిన తేదీ నాడు బిల్ కలెక్టరు రాలేదని రుజువు చేస్తే మేము యాక్షన్ తీసుకుంటాము.

(శ్రీ) సి. విఠల్ రెడ్డి:— ఒక రిద్దరుంటే 170 గ్రామాలకు ఎట్లా వెడతారు? డేట్స్ ఫిక్స్ చెయ్యడం లేదు, వేకెన్సీస్ బోలెడున్నాయి. ఎపాయింట్ చేసి సకాలానికి బిల్ కలెక్టరు పోయి వసూలు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా?

(శ్రీ) జి. రాజారాం :— నేను మనవి చేశాను. ఏ గ్రామానికయినా బిల్ కలెక్టరు తాను యిచ్చిన డేట్, రైతు ప్రకారం రానట్లయితే, అది రుజువయితే తప్పకయాక్షన్ తీసుకుంటాము. కొత్త వారిని వెడతామో, వేరే ఏర్పాటు చేస్తామో ఏది ఏమైనా తప్పక యాక్షన్ తీసుకుంటాము.

SUPPLY OF MILK FROM THE STATE TO OTHER STATES.

21—

*4660 —Q.—Sarvasri K.B.Siddaiah (Puttur), A.Venkateshwarlu (Vinukonda) and Smt. M.Swarajam (Thungathurthy) :—Will the Minister for Animal Husbandary and Information & public Relations be pleased to state.

(a) Whather there is any proposal to supply milk from our state to the neighbouring states :

(b) if so, the quantity that is likely to be supplied to other states; and

(c) whether there is any proposal to start factories for manufacturing of by products of Milk?

పశు సంవర్ధన శాఖ మంత్రి (శ్రీ బి. రామ్‌దేవ్) :—(ఎ). (బి.) అవునండీ. బరోడాలోని భారతీయ పాడి పరిశ్రమ సంస్థ ప్రతిపాదించిన జాతీయ పథకం ఆపరేషను ఫ్లడ్—I క్రింద కలకత్తా - మద్రాసు నగరాలకు పాల-షేడ్‌గా గుంటూరును గుర్తించారు. ఈ పథకం క్రింద గుంటూరును జిల్లాలోని సంగంజాగర్ల ముడివద్ద ఫీడర్ బ్యాలన్సింగ్ డెయిరీని ఏర్పాటు చేశారు. ఈ డెయిరీ ప్రతిపాదక జాతీయ పాడి గ్రిడ్‌కు కలపబడింది. సంగంజాగర్ల ముడీలోని ఫీడర్ బ్యాలన్సింగ్ డెయిరీ బాధ్యత నివేదికలో సుమారు 80,000 లీటర్ల పాలు అంతర్ రాష్ట్ర సరఫరాలకు ప్రత్యేకించబడింది.

(సి.) అవునండీ రెండు పాల పొడి కర్మాగారాలు ఒకటి కడప జిల్లాలోని ప్రొద్దుటూరులోను మరొకటి చిత్తూరులోను నెలకొల్పబడుచున్నవి. ఇవికాక రాజమండ్రిలో ఇంకొక పాల ఉత్పత్తుల కర్మాగారం నెలకొల్పాలనే ప్రతిపాదన ఉన్నది.

శ్రీ కె. బి. సిద్దయ్య:—ఇతర రాష్ట్రాలకు పాలు పంపుతున్నట్లు మంత్రిగారు తెలియ చేశారు నిత్యావసర పద్ధతిపై పంపుతున్నారా? బై-ప్రొడక్ట్ కోసం పంపుతున్నారా? పాల ఉత్పత్తిదారులకు గిట్టుబాటు ధరలేదు. వారికి గిట్టుబాటు ధర రావడానికి బై—ప్రొడక్ట్స్ ఫాక్టరీ పెట్టి ఎక్కువ రేటు వారికి దొరికేట్లు చేస్తారా?

9-20 a. m.

శ్రీ బి. రామ్‌దేవ్:—క్రితం ఫ్లష్ సీజన్‌లో చిత్తూరులో పాలు ఎక్కువై తే తమిళనాడుకు పంపాము, ప్రొడక్ట్స్ ఎక్కువచేసే ఉద్దేశం ఉంది. ఎక్కువ ఆదాయం సంపాదించాలని డెయిరీ డెవలప్‌మెంటు, కార్పొరేషను ఆలోచిస్తున్నది.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు (వుయ్యూరు) :—అక్టోబరు 2 నుంచి ఆపరేషన్ ఫ్లడ్ మొదలైనది. ఇందులో ఆంధ్రప్రదేశ్ ఇంక్లుడ్ అయినదా? కాకపోతే కారణాలు ఏమిటి? ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఏమైనా నిర్ణయాలు తీసుకున్నారా?

శ్రీ బి. రామ్‌దేవ్:— ఆపరేషన్ ఫ్లడ్—2 క్రింద ప్రాథమికంగా కో-ఆపరేటివ్స్ ఉండాలని గ్రామలెవెలులో యూనియన్లు పైన ఫెడరేషన్ ఉండాలని అన్నారు. డెయిరీ డెవలప్‌మెంటు కార్పొరేషనును ఫెడరేషనుగా మార్చాలని అంటున్నారు. ప్రభుత్వం ఒప్పుకోవడం లేదు వివరాలు మాట్లాడుతున్నాం. చర్చలు జరుగుతున్నాయి. తరువాత తుదినిర్ణయం వస్తుంది.

శ్రీ ఎన్.సి. వెంకటేశ్వర చౌదరి (చిత్తూరు):— ఫ్లడ్ సీజన్‌లో తమిళనాడు వారు పాలు తీసుకోకుండా ఆపి వేయడం వల్ల పాల ఉత్పత్తిదారులకొను గోలు చేయకుండా నిలిపివేస్తున్నారు. రేటు సరిగా కుదరనందున పోరపాటు జరుగుతోంది అన్నారు. పాల ఉత్పత్తిదారులనుంచి రెగ్యులర్‌గా కొనుగోలుచేసి మద్రాసుకు కర్నాటకకు పంపడానికి అవకాశం ఉంది. ఆ విధంగా చేస్తారా?

శ్రీ బి. రామదేవ్: —ఒరిస్సా, కలకత్తా పంపాలంటే ఉండవు.

శ్రీ వి. జ్ఞానప్రకాశం:— ఏఏ పొరుగు రాష్ట్రాలకు పంపుతున్నారు అందువల్ల ప్రతి సంవత్సరం వచ్చే ఆదాయం ఎంత?

(శ్రీ బి. రామదేవ్:— వివరాలు లేవు. తమిళనాడుకు మాత్రమే పంపాము వేరే రాష్ట్రాలకు పంపలేదు.

(శ్రీ కె. వెంకట్రామయ్య:— పాలు సర్ప్లస్‌గా ఉన్నట్లు అర్థమవుతుంది. అనంతపురం జిల్లా రివ్యూ కమిటీలో ఈ విషయం వచ్చినప్పుడు అనంతపురంలో పాలు దొరక్కబాధ పడుతున్నట్లు చర్చలో వచ్చింది. మన రాష్ట్రంలోనే కొన్ని జిల్లాలో పాల సరఫరా సరిగా లేనప్పుడు అక్కడ కావలసింది సప్లయి చేసిన తరువాత మిగతా రాష్ట్రాలకు పంపితే బాగుంటుంది. ఆ విషయం ఆలోచిస్తారా?

(శ్రీ బి. రామదేవ్:— రాయలసీమలో పాలు బాగా దొరుకుతాయి. ప్రొద్దుటూరు, చిత్తూరు ఫాక్టరీలు రాయలసీమలో ఉన్నాయి. చిత్తూరు నుంచి తమిళనాడుకు పంపితే ట్రాన్స్‌పోర్టు చార్జీలు తక్కువ అవుతాయి.

(శ్రీ కె. వెంకట్రామయ్య:— అనంతపురం జిల్లాకు సప్లయి చేసి తరువాత మిగతా రాష్ట్రాలకు పంపితే బాగుంటుంది.

(శ్రీ బి. రామదేవ్:— తమరు చెప్పండి, ఆలోచిస్తాము.

(శ్రీ ఎం. జగన్నాథం:— ఈ స్కీము చాలా కాలం క్రితం శాంక్షన్ అనది. ఇంత ఆలస్యానికి సాంకేతిక పరమైన కారణాలున్నాయా?

(శ్రీ బి. రామదేవ్:— డెయిరీ డెవలప్ మెంటు కార్పరేషను స్టాఫ్‌ను తీసివేయాలి అంటారు. ఇంత మంది అక్కర లేదు అంటారు. వీరిని ఎక్కడకు పంపాలి? కార్పరేషనును ఫెడరేషనుగా మార్చాలి అంటారు. అవన్నీ చర్చిస్తున్నాము. చర్చలకు వారు ఇంకా రాలేదు.

(శ్రీ పి. సుబ్బయ్య:—డెయిరీడెవలప్ మెంటు కావాలంటే ప్రొడ్యూసర్‌ను ఇన్‌వాల్వ్ చేయాలి. అంటే తప్పకుండా కోఆపరేటివ్స్ ఉండాలి. అప్పుడే ప్రొడ్యూసర్‌కు ఇన్సెంటివ్ ఉంటుంది. ఇటీవల అనంతపురం వెళ్లినప్పుడు, వెంకట్రామయ్య గారు చెప్పినట్లుగా, ఏకగ్రీవంగా మాకు పాలు సక్రమంగా అందడం లేదని చెప్పారు. ఆ విషయం మంత్రిగారు దృష్టిలో పెట్టుకుని ప్రొద్దుటూరు నుంచి ఐనా సరఫరా చేస్తారా?

(శ్రీ బి. రామదేవ్:— ఆపరేషన్ ఫ్లడ్ -2 క్రింద కోఆపరేటివ్స్ పెట్టడానికి ప్రిన్సిపల్ ఒప్పుకున్నాం. గ్రామాలలో మొదట కోఆపరేటివ్స్ ఏర్పడాలి. అని మా అభిప్రాయం, వారు మీదనుంచి చేయాలి అంటారు. కార్పరేషనును ఫెడరేషను చేయాలి అంటారు. మాకు సమయం ఇవ్వండి, గ్రామాలలో కోఆపరేటివ్స్ పెట్టి చేస్తాం అంటున్నాం. ప్రొద్దుటూరు ఫాక్టరీ ఇంకా కమిషన్ కాలేదు. ఈ నెలాఖరుకు కమిషన్ అవుతుంది. ఒక ఆఫీసరును పెట్టాం. సర్వే చేస్తున్నారు ఎప్పటి నుండి పాలు సేకరణ చేయాలనేది.

(శ్రీ) కె.వి. పతి (పుంగనూరు):—చిత్తూరు జిల్లాలో పాల సేకరణ విషయంలో సామ్యురేషన్ పాయంట్ చేరుకున్నది. ఆ పాయింట్‌లోని కోటలో మరొక కేంద్రం పెట్టడానికి జాప్యం చేస్తున్నారు. పాలపొడి ఉత్పత్తి కేంద్రం విషయంలో కూడా జాప్యం అవుతోంది. డెయిరీ-అర్బన్ పరియాలలో పాలు సప్లయి చేసే ఏర్పాటు చేస్తారా ?

(శ్రీ) బి. రామదేవ్:—చిత్తూరు ఫాక్టరీ పనులు 1980 లోపల కమిషన్ చేస్తారు. అందుకు 290 లక్షలు ఖర్చు చేసి స్టార్ట్ చేస్తున్నాం. తొందరగా చేయడానికి ప్రయత్నం చేస్తాం.

SETTING UP OF T.V. RELAY STATION
Near Vijayawada

22—

* 4217-Q.—Sri V. Sobanadreeswara Rao:—Will the Minister for Animal Husbandry, Information and Public Relations be pleased to state:

(a) Whether the Government of Andhra Pradesh have proposed to the Government of India to set up a T.V.relay station near Vijayawade; and

(b) if so, when the proposal may materialise?

పశుసంవర్ధన, సమాచార, పౌర సంబంధాల శాఖమంత్రి (శ్రీ బి. రామదేవ్) :— (ఎ) అవునండి.

(బి) ఆరవ పంచవర్ష ప్రణాళికా కాలంలో విజయవాడ వద్ద టెలివిజన్ రిలే కేంద్రాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదనను కేంద్రప్రభుత్వం చేపడుతుంది.

(శ్రీ) వి. శోభనాద్రీశ్వరరావు:—రాష్ట్ర ప్రభుత్వ పరంగా ఇవ్వవలసిన సహకారం విషయంలో వారు అడగడం కాని మీరు ఇస్తామనడం కాని జరిగిందా? ప్రస్తుతం విజయవాడ వి.ఐ.ఆర్ కాంప్లెక్స్ ఉన్న చోట రెండెకరాల స్థలంలో బ్రిటీషు ప్రభుత్వ కాలంనుంచి ఒక క్లబ్ కిందఉంది ఇప్పుడు ఎవో బిల్డింగ్స్ కట్టే ప్రపోజల్ ఉంది అంటున్నారు. టి.వి. కేంద్రానికి సంబంధించిన అవసరాలకు ఆ స్థలాన్ని వి.ఐ.ఆర్ క్రిందనే ఉంచుతారా?

(శ్రీ) బి. రామదేవ్: — భారత ప్రభుత్వం లెటర్ వ్రాసారు. ఇందుకు కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడ్ చేయడానికి ముఖ్య మంత్రిగారు అంగీకరించారు. Vijayawada is a hot place and air-conditioning is necessary for the T.V.Transmiter to be located there. Hence uninterrupted water-supply at the top of the hill is a basic necessary. ఇవన్నీ చేస్తున్నాము మూడు సంవత్సరాల లైం పడుతుంది. రాబోతోందని చెబుతున్నాను.

(శ్రీ) వి. శోభనాద్రీశ్వరరావు:—రెండెకరాల స్థలం గురించి—

(శ్రీ) బి. రామదేవ్:—అదేమిటో చూస్తాను.

ఒక గౌరవ సభ్యులు:—టెలివిజన్ ప్రసక్తి వచ్చింది కనుక చెబుతున్నాను. హైదరాబాదు దూరదర్శిని కేంద్రంలో కార్యక్రమములు చాలా అధ్వాన్నంగా ఉంటున్నాయని మనవిచేస్తున్నాను. న్యూస్ ఐటమ్స్ రిలే చేయడం లేదు. వాటిని సరిచేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:—అది వేరే ప్రశ్న.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ(హిమాయత్‌నగర్):—మనము తొందరగా సప్లయి చేస్తే 3 సంవత్సరాలు పట్టదు. ఒక సంవత్సరములో చేయడానికి అవకాశం వుంటుంది కదా.

శ్రీ బి. రామదేవ్:—రేవ ప్రణాళికా కాలములో పూర్తి చేస్తామని వారు చెప్పారు.

శ్రీ టి. లక్ష్మీకాంతమ్మ:—మన వైపునుంచి చేయవలసినది తొందరగాచేస్తే త్వరగా పూర్తి అవుతుంది కదా.

శ్రీ బి. రామదేవ్:—ఆర్ అండ్ బి మంత్రిగారికి చెబుతాను. ఎలక్ట్రిసిటీ కూడ తొందరగా సరఫరా చేయిస్తాను.

మిస్టర్ స్పీకర్:—ప్రశ్నలు 23, 24, 168—డి పోస్టుపోన్ అయినవి.

WRITTEN ANSWERS TO QUESTIONS

Investigation work for Reservoir on Kandleru in Rapur Taluk.

31—

4393- Q.—Sarvasri C.V. Sesha Reddy and N. Venkataratnam Naidu :—Will the Chief Minister be pleased to state :

(a) Whether investigation work for reservoir on Kandleru in Rapur taluk, Nellore district has been taken up ;

(b) the time by which the said investigation work will be completed ; and

(c) the places to which water from the said reservoir will be supplied?

A.—

(a) Yes, Sir.

(b) The investigation for Kandaleru reservior is expected to be completed by the end of June, 1980, and the investigation for the ayacut expected to be completed by June, 1981.

(c) This will be known only after the investigations are completed.

Engineering Divisions in Andhra Pradesh Industrial Infrastructure Corporation.

32—

4432-Q.—Sri C. N. Reddy:—Will the Chief Minister be pleased to state :

(a) the number of Engineering Divisions in Andhra Pradesh Industrial Infrastructure Corporation; and

(b) the work load in the initial stages of the Corporation and the workload at present?

A.—

(a) 7 (Seven).

(b) The work load of the Engineering Divisions in the initial stages of Corporation *i.e.* on 26th September, 1973 was Rs. 4.07 lakhs.

The work load of the Engineering Divisions as budgeted for 1979-80 is about Rs. 646.00 lakhs.

Bridge on Gundlakamma River.

33—

2632 Q.—Sri Kasu Venkata Krishna Reddy:—Will the Minister for Panchayati Raj, Roads and Buildings be pleased to state :

(a) whether it is a fact that foundation stone was laid by the Ex-Chief Minister, Sri J. Vengala Rao about two years back for construction of a bridge on Gundlakamma river about 15 miles from Vinukonda, Guntur district;

(b) if so, the stage at which the matter stands at present;

(c) whether the Government are aware that the people of about 20 villages on either banks of Gundlakamma cannot cross the river for about 8-10 days when the river is in floods ; and

(d) whether the Government would expedite construction of the said bridge at least now?

A.—

(a), (b), (c) and (d) Sir, the river Gundlakamma will not cross any road either belonging to Roads and Buildings Department or any other Department at a distance of 15 miles away from Vinukonda village. It is however stated that an estimate costing Rs. 25.05 lakhs for the construction of a high level bridge across the Gundlakamma river was sanctioned by Government in July, 1976 which bridge is at a distance of 4 K.Ms. from Vinukonda. The Member may, perhaps, be referring to the construction of this bridge for which foundation-stone was laid by the then Chief Minister of Andhra Pradesh on 21st August, 1976. The work on this bridge has already been started and is in progress. An amount of Rs. 6.01 lakhs was also spent during 1978-79 on this work.

Construction of Causeway on Kothapalli Vagu.

34—

3948 - S Q.—Sri K. Veera Reddy:—Will the Minister for Panchayati Raj, Roads and Buildings be pleased to state:

(a) whether survey has been completed and estimates prepared for construction of a causeway on Kothapallivagu on the road from Atmakur to Wanaparthy in Mahaboobnagar district;

(b) whether sanction has been accorded for the said work;

(c) the stage at which the matter stands; and

(d) the time by which the work would be started?

A.—

(a) Sir, the survey has been completed for the causeway work across Kothapallivagu on Atmakur Kothapalli road and the estimate is under preparation.

(b), (c) and (d) The estimate for the work is still awaited from the Superintending Engineer (R. & B) Rural Circle. The work also has been included in the B.E. for 1979-80. It will be taken up after issue of administrative sanction and complying with other formalities required before starting the work.

Vehicular Traffic between Guntur and Vijayawada

35—

4482 - Q.—Sri G. Mallikarjuna Rao:—Will the Minister for Panchayati Raj, Roads and Buildings be pleased to state:

(a) whether it is a fact that vehicular traffic in between Guntur and Vijayawada is heavy;

(b) if so, whether there is any proposal to lay a second road to introduce one way traffic; and

(c) if so, the time by which it will be started?

A.—

(a) Yes, Sir. As per the traffiic census for June, 1977 the National Highways carries on average traffic intensity of 40,000 tons per day.

(b) The proposal to widen National Highways between Guntur and Vijayawada to four lanes in the VIth Plan was sent to Government of India at a cost of Rs. 160.00 lakhs and there approval is awaited.

(c) The work will be taken up as soon as the approval of the Government of the India is received.

Embezelzment of Government Funds by Ex-Sarpanch of Narsapur Taluk.

36—

4655- Q.– Sri Ch. Vittal Reddy :—Will the Minister for Panchayati Raj, Roads and Buildings be pleased to state :

(a) whether it is a fact that Ex-Sarpanch of Turkalakhanapur Panchayat. Narasapur taluk Medak district had embezzled Panchayat funds to the tune of Rs. 20,000 ; and

(b) if so, the steps taken to recover the amount embezzled ?

A.—

(a) No, Sir. The accounts of the Gram Panchayat have been audited for the period from 1970-71 to 19th October, 1976. As per the audit reports and the review of Divisional Panchayat Officer, the Ex-Sarpanch has not embezzled Panchayat funds.

(b) Does not arise.

Formation of Nayudupeta Duggarajapatnam Road.

37—

4876-Y. Q.— Sri Nallappareddi Sreenivasul Reddi:—Will the Minister for Panchayati Raj, Roads and Buildings be pleased to state:

(a) whether the Government of India has accorded permission under Central Road Fund to start the work of formation of road from Nayudupeta-Duggarajapuram road to the rocket launching station at Sriharikota with link road to Armagaon Light House at Vadapelem in Nellore district;

(b) the estimated cost of the work; and

(c) the time by whieh the work will be started and completed?

A.—

(a) Yes, Sir.

(b) The estimated cost of the work as approved by Government of India is Rs. 20.00 lakhs. The actual cost will be arrived, after detailed investigation, which is in progress.

(c) No definite date can be mentioned for starting of the work at this stage as investigation work is not yet completed. The work can be completed within two years from the date of commencement as it also involves some land acquistion.

Travellors Bungalow in Venkatagiri.

38—

4969 Q–Sri Nallapareddi Sreenivasul Reddi:—Will the Minister for Panchayat Raj, Roads and Buildings be pleased to state:

(a) whether the work of construction of a Travellors Bungalow (Two suites) at Venkatagiri in Nellore district has been sanctioned;

(b) the estimated cots of the same ; and

(c) the time by which the work will be started and completed?

A.—

(a) Yes, Sir. The work of Travellors Bungalow (two suites) of construction of Travellors Bungalow (Two suited) at Venkatagiri in Nellore District has been sanctioned in G. O. Ms. No. 236. dated 17th March, 1979.

(b) The estimated cost of constructi on of the Travellors, Bungalow is Rs. 2.20 lakhs.

(c) The work is most likely to be taken up by September 1979 and completed by the end of September, 1980.

Protected Water Supply Scheme in Gudur town.

39—

5121- Q.- Sri Nallapareddi Sreenivasul Reddi : —Will the Minister for Endowments and Municipal Administration be pleased to state :

(a) the estimated cost of the protected water Suply Scheme which is under execution in Gudur Town of Nellore District;

(b) the amount spent so far on the said scheme ;

(c) the amount received to complete the execution of the said scheme;

(d) the reasons for the abnormal delay in completing the work of the said scheme; and

(e) when will the work be completed?

A.— (a) Rs. 16.76 lakhs.

(*b*) Rs. 2.523 lakhs.

(c) Rs. 12.810 lakhs.

(d) The progress of the work was hampered considerably due to the cyclone in May, 1979.

(e) By the middle of 1980.

Recognition of Andhra Pradesh Village Private Medical Practitioners Association.

40—

3939-(D) Q.—Sri T. Amrutha Rao:—Will the Minister for Technical Education and Indian Medicine be pleased to state :

(a) Whether the Andhra Pradesh Village Private Medical Practitioners Association (Indian Medicine Systems) Guntur has given a representation to Chief Minister on 22nd January, 1979 at his Guntur camp for recognition of the Association; and

(b) if so, the action taken by the Government thereon ?

A.—

(a) No such representation has been received.

(b) Does not arise.

Providing Site for Parking Single Bull Carts in Vijayawada.

41—

డా. యం. చెన్నారెడ్డి:—అధ్యక్షా, నేను చెప్పిందే వారు బలపరిచారు. లీగల్ డిఫికల్టీ ఉంది అన్నమాట పాపము వారు ఆవేదనతో చెప్పారు. నేను ఆవేదనతో చెప్పలేదు. జుడీషియరీని ఇప్పటికీ మనం ఒక కాన్‌స్టిట్యూషను క్రింద ఒక స్థానం ఇచ్చుకొని మనం అంగీకరిస్తూ ఉన్నాము. మద్రాసుకి అధికారం ఉందా లేదా అనేది నాకు చాలా స్పష్టం. వారికి అధికారం ఉంది. మేము లీగల్ అడ్వయిజు కూడా తీసుకున్నాము, అసలు మా అడ్వకేట్ జనరల్, మా లాయర్సు వారికిచ్చిన జవాబు, కౌంటర్ ఎడఫివిట్ అవి అన్నీ ఉన్నాయి. ఒక్క లాలో, లీగల్ సిస్టమ్‌లో జుడిషియల్ సిస్టమ్‌లో ఈ విధంగా దీనికి అనుగుణంగా కావాలి అనే మాట నేను ఇక్కడ చెప్పలేదు గాని ఇదివరకు ఒక పర్యాయము చెప్పాను. బహిరంగంగా కూడా చెబుతూ వచ్చాను, కాని అదికానంత వరకు భూములు ఎట్లా అంటే అట్లా ఆక్యుపై చేసుకోవడం లా అండ్ అర్డరుకి విరుద్ధం. దానిని మార్చాలి అంటే కాన్‌స్టిట్యూషన్ లోనే జుడిషియల్ యొక్క స్వరూపము మారిస్తే, అక్కడ వారి ప్రభావము. మా ప్రభావము అందరి ప్రభావము ఉపయోగించి, వ్యక్తిగతంగా నేను సిద్ధముగా ఉన్నాను. హర్షిస్తాను, సంతోషిస్తాను. కాబట్టి ఇప్పుడు ఉండే పరిస్థితులలో దానికిస్తే అర్డరు ఇవ్వడానికి ఉంది. లేదు అంటే మన కౌంటరు వేస్తారు. నేను నివేదికలో మనవి చేసినట్లు దసరా తరువాత 8 అక్టోబరు 1979లో వస్తుందని చెప్పి మద్రాసు అడ్వకేటు జనరల్ మా పక్షాన అక్కడ చేస్తున్నాడు కాబట్టి ఆయన చెప్పినాడు. అది మేము అనుకుంటున్నాము. అటువంటి కేసెస్‌లో నిజమే ఆలస్యము అవుతుంది. తరువాత పరిష్కారం. ఒకవేళ పరిష్కారం అయి తేలిపోతే మేము తప్పకుండా సీలింగ్సు ప్రొసీడింగ్సు తీసుకొని భూములు తీసుకుంటాము. దాంట్లో మాకు ఏమీ రిజర్వేషన్స్ లేవు ఏక్టు, జుడీషియరీ, అవే మాకు అడ్డము వస్తున్నాయి. నేను గౌరవనీయులు రాజేశ్వర రావు గారికి చెప్పేది ఏమిటంటే మాకు మీకు తేడాలేదు. కాని భూమి ఎదీ అంటే అది ఆక్రమించుకునే పద్ధతి పెడితే అది అరాచకానికి దారితీస్తుంది. వారికి భూమి దొరకలేదు. కలెక్టరు వద్ద ఒక లిస్టు ఉండవచ్చు. మిగతావి చూడవచ్చు. నిజంగా ఇవి అన్నీ చూసి వారికి ఇప్పిస్తే మీద వారికి సహాయం చేసినట్లు అవుతుందిగాని లేకపోతే ఎవరికి వారుపోయి అక్యుపై చేసుకుంటే అరాచకం అవుతుంది తప్ప మరొకటి కాదు అని మనవి చేస్తున్నాను.

re:-(3) Non-Implementation of the G. O. by the Hotel Owners for Reduction of Prices of the Food Stuff.

(శ్రీ ఎం. వెంకయ్యనాయుడు (ఉదయగిరి):—అధ్యక్షా, గత శాసన సభలో రాష్ట్ర ప్రభుత్వము రాష్ట్రములో ఉండే వివిధ హోటల్లలో ఉండే తిను బండారాల యొక్క ధరలు నిర్ణయిస్తూ జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులను ఏ మాత్రం గౌరవం లేకుండా ఆనాడు ప్రభుత్వం ఉత్తర్వు ద్వారా ఆ ఉత్తర్వు యొక్క అమలును నిలుపుదలచేస్తూ ఉత్తర్వు చేసిందని మన శాసనసభలో తీవ్రంగా చర్చించడం జరిగింది. ఆనాడు ప్రభుత్వము ఆ ధరలు చాలా ఎక్కువగా ఉన్నాయని, ధరలు తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వమే ధరలు నిర్ణయించి వాటిని డిస్ట్రిక్టు కలెక్టర్సుకి డిస్ట్రిక్టు సప్లయి ఆఫీసర్సుకి ఇంటిమేటు చేస్తూ వాటికన్న ఎక్కువగా అమ్మితే వారిమీద మీరు పక్షను తీసుకోమని ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. దురదృష్టకరమైన విషయం ఏమిటంటే ఆ నాడు అంత తీవ్రమైన ఆరోపణ చేయబడినప్పటికి ఈ నాడు మంత్రిగా ఉన్న రోషయ్యగారు ఆ నాడు శాసన మండలిలో ప్రతిపక్ష నాయకుడుగా ఉంటూ రాష్ట్ర ప్రభుత్వము హోటలు ఓనర్సుతో లాలూచీ పడి జి.ఓ.ను విత్‌డ్రా చేయడం జరిగింది. అని ఆరోపణ చేయడం కూడ జరిగింది ఆనాడు ఉన్న ఆర్థిక మంత్రి గారు సవాలు చేస్తూ ఆ ఆరోపణ దస్కాప్తుకి పిటిషన్ ఇవ్వమంటే మేము పిటిషన్ ఇస్తే మరల వారు సవాలు ఉప సంహరించుకున్నారు. ఇంత జరిగిన తరువాత ఈ నాడు ఆ రోజున ఉన్న రేటు ఎక్కువని చెప్పి తగ్గించమని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరువు చేస్తే మరి ఈ నాడు ఏ కారణం వల్ల రాష్ట్రములో ఉన్న ముఖ్యమైన హోటల్సులో అన్నిటిలో 20 నుంచి 35 శాతము వరకు రేట్లు పెంచారు. ప్రభుత్వమే వారందరికి అనుమతి ఇచ్చిందా? లేకపోతే పోయిన సారి జరిగిన విధంగా మరల లాలూచీ వ్యవహారంతో ప్రభుత్వంతో ఏమైనా ఒప్పందం కుదిరిందా? లేకపోతే అసలు ఈ ప్రభుత్వంతో సంబంధం లేకుండా పాత ఉత్తరువును కూడా ఖాతరు చేయకుండా మా ఏజెంటు ప్రభుత్వంలో ఉన్నారని ధైర్యంతో పెంచారా, అసలు ఇది ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? ప్రభుత్వం దృష్టికి వచ్చి ఉంటే ప్రభుత్వం దీనిపైన ఇమీడియట్‌గా ఎందుకు పక్షు చేయలేదు? ఇప్పుడు రేట్లు చాల విపరీతంగా పెంచారు. ఏ వస్తువు ఎంత పెంచారనేది నేను చెప్పనవసరంలేదు. 20 నుంచి 35 శాతం వరకు పెంచారు. ప్రభుత్వం మేలుకొని ఈ సమస్యకు పరిష్కారం కనుకొనాలి. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వు దురుద్దేశముతో కూడినదని, రాజకీయంగా హోటలు ఓనర్సును తమ దగ్గరకు చర్చలకు రప్పించుకోవడం కోసం కుట్రతో కుతంత్రముతో జారీ చేసిన ఉత్తర్వు అని ప్రతిపక్షం ఆరోపించింది. ఈ నాటికి కూడా నేను హోటలు ఓనర్సుని మీతో టరమ్స్‌కి రావడం కోసం మీరు ఉన్న రేటును తగ్గిస్తూ ఇచ్చిన జి.ఓ.ను ఇష్యూ చేశారని నేను ఆరోపిస్తున్నాను. కాబట్టి మరి ప్రభుత్వం ఆ జి.ఓ.లో పేర్కొన్న ధరలను మరల పునరుద్ధరించి దానిని ఇంప్లిమెంటు చేయడానికి ఏవిధమైన చర్యలు

తీసుకుంటారో దానిని బట్టి ఇప్పుడు ఈ మంత్రిగారిని అర్థము చేసుకోవడమో అపార్థము చేసుకోవడమో జరుగుతుంది. ఈ మంత్రిగారు కొత్తగా వచ్చారు. వీరు లోగడ ఉన్న జి.ఓ.ని ఇంప్లిమెంటు చేయించడానికి చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాను. ఇది సామాన్యమైన విషయం కాదు. యావత్ ఆంధ్రదేశంలో ముఖ్యమైన అన్ని పట్టణాలలో కూడా సామాన్య ప్రజానీకం, విద్యార్థులు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారు. హోట్లల్సు ఉద్యమం తరువాత ఈనాడు హోటల్సులో పెరిగిన రేట్లకు వ్యతిరేకంగా ఉద్యమం నడపాలనే ఉద్దేశంతో వివిధ విద్యార్థి సంఘాలు ఆలోచిస్తున్నట్లు పత్రికలలో వార్తలు వస్తున్నాయి. ఆందోళన రాకముందే, ఆందోళన తీవ్ర రూపం దాల్చకముందే, అలాంటి పరిస్థితి రాకముందే ప్రభుత్వం మేల్కొని ఈ విషయంలో చర్య తీసుకుంటుందా? ఇంతకుముందే కౌన్సిల్ లోను, ఎసంబ్లీలోను కూడా ఎన్నో ఆరోపణలు చేయడం, వ్రాత పూర్వకంగా ఇవ్వడం జరిగింది. మరి ఆ ఆరోపణలు నిజమని నమ్మకొని ప్రభుత్వం గమ్మున వుంటుందా ఏమి చేస్తుంది తేల్చుకోవలసిన సమయం వచ్చిందని మీ ద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ప్రభుత్వం ధరలు తగ్గించకపోతే, సకాలంలో చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన ఆందోళన చెలరేగే ప్రమాదం ఉందని ప్రభుత్వానికి తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

10.10 a.m.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు:— అధ్యక్ష, ఒక వైపున నిత్యావసర వస్తువుల ధరలు పెరగిపోతున్నాయని ఆందోళన చెందుతూ ఇటీవల ప్రధానమంత్రి ముఖ్యమంత్రులను పిలచి వారితో సంప్రదించడం, ఈ రోజు అవసరమైతే ఒక తీవ్రమైన చర్య తీసుకోవాలని, అక్రమ లాభాలు అర్జించేవారిని, దొంగ వ్యాపారం చేసే వారిని అరికట్టేందుకు ప్రివెంటివ్ డెటెన్షన్ చర్య తీసుకోవాలనే ఆలోచన జరుగుతున్న సమయంలో ఇట్లా మన రాష్ట్రములో హద్దు అదుపు లేకుండా హోటల్సులో రేట్లు విపరీతంగా పెంచేస్తూ ఉంటే ఈ రోజు ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వం ఉందా లేదా అని సామాన్య మానవుడు ఆలోచనలో పడే పరిస్థితి వచ్చింది బెంగుళూరులో గాని మద్రాసులోగాని రు. 1.25 కు, రు. 1.50 కు మంచి జనతా భోజనం దొరకే అవకాశం ఉందిగాని బియ్యం పండిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్య పట్టణమయిన హైదరాబాదులో మాత్రం రు. 1.25 కు రు.1.50 కు సామాన్య సూనవుడికి భోజనం పొందటానికి లేదు. కాబట్టి ప్రభుత్వం ఇప్పటికైనా వెంటనే ఈ పెంచిన రేట్లనుతగ్గించి సరైన న్యాయమైన రేట్లను వాటి పరిమాణాలతో సహానిర్ణయించి, తగిన చర్యలు తీసుకోకపోతే రాబోయే కొద్ది నెలలలో కొన్ని లక్షల మంది విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ మొత్తం మీద తీవ్రమైన కార్యాచరణకుదిగేపరిస్థితి వుంది. అటువంటి పరిస్థితిని గమనించి ప్రభుత్వం మేల్కొని తగినచర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ వై. వెంకటరావు:— అధ్యక్ష, గౌరవ శాసనసభ్యులు ధరలు పెరిగాయి అనే విషయమే కాకుండా పాత సంగతులు కూడా అనేకం చెప్పారు. అవి అన్నీ కూడా నిజం కాదు. ధరలు పెరిగింది వాస్తవం. ఇటీవలనే హోటల్ ఓనర్సు

రిప్రజంటేషన్ ఇవ్వడం జరిగింది. గత సంవత్సరం ధరలు నిర్ణయించినప్పటికి ఇప్పటికి చూస్తే అప్పుడు వేరుసెనగ నూనె కిలో రు. 7 ఉంటే ఇప్పుడు రు. 11 ఉంది. ఈ విధంగా ధరలన్నీ పెరిగిపోయాయని వారు చెప్పడం జరిగింది. ఏమైనా ధరలు పెంచడానికి వీలులేదు, మేము ఒక నిర్ణయం తీసుకునేదాకా పెంచడానికి వీలులేదని చెప్పినప్పటికి 24-8-79 నుంచి కొన్ని హోటల్సులో ధరలు పెంచడం జరిగి ది. దానిమీద చర్యలు తీసుకుంటున్నాము. వారిని పిలిపించి ఇట్లా ధరలు పెంచడానికి వీలు లేదని చెప్పడం జరిగింది. అంతేకాదువాళ్లమీద 89 కేసులు బుక్ చేశాము. కోర్టులో కేసులు నడుస్తున్నాయి. ధరలు విపరీతంగా పెంచుతుంటే చూస్తూ ఊరుకోవాలని ఉద్దేశం కాదు. ధరలుసామాన్య జనానికి అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతోనే ఏ విధంగా చేస్తే ధరలు కంట్రోలు చేస్తాము అనే ఉద్దేశంతోనే ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని మనవి చేస్తున్నాను. గౌరవసభ్యులు ఎంత ఆవేదన వ్యక్తం చేశారో అంత ఆవేదనతోను పెరిగిన ధరలను అదపు చేయాలని ప్రయత్నం చేస్తున్నామని మనవిచేస్తున్నాను.

(శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు:—మంత్రిగారు నవ్వుతూ తియ్యగా సమాధానం చెబితే తీపి వస్తువులు కొనుక్కోవాలంటే ధరలు చాలా ఎక్కువగా ఉన్నాయి. మాటలు సులభంగా ఉన్నాయి. పీటికి చేటు లేదు. మీరు ఒక జి. ఒ. చేశారు కొన్ని నెలల క్రిందట ఆనాడు ఉన్న రేట్సు ఎక్కువగా ఉన్నాయని, ఈ రేట్సుకు అమ్మాలని ఆ జి. ఒ. ఫోర్సులో ఉందా? ఆనాడు ఉన్న రేట్ల పైన మళ్లీ ఈనాడు రేట్సు పెంచారు రేట్లు తగ్గించక పోగా హోటల్ వోనర్సుకు కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. వాళ్ల ఇబ్బందులు మీ దృష్టికి తీసుకువచ్చినప్పుడు మీరు, వారు కూర్చుని ఒక నిర్ణయానికి వచ్చి లేక కొన్ని చర్చలు జరిపి రేట్సు ఏమన్నా ఫిక్సు చేశారా? ఇది నిన్నా మొన్నటి సమస్య కాదు, ఈ రోజునే మంత్రి దృష్టికి వచ్చింది కాదు. వారు మంత్రి కొత్తగా అయివుండవచ్చు గాని This issue has been discussed in the Council and in the Assembly five months back. అప్పుడుఇంత సీరియస్‌గా డిస్కస్ చేసి, ముఖ్యమంత్రి కూడా ఆ చర్చలలో పాల్గొని ఈరోజు మంత్రి ధరలు తగ్గించడానికి చర్యలు తీసుకుంటాము అంటే ఈజ్ ఇట్ పాసిబుల్? అది ఏరకంగా న్యాయమైన సమాధానమని అడుగుతున్నాను. మీరు జారీ చేసిన ఆ ఉత్తర్వు ఇప్పుడు ఫోర్సులో ఉందా దానిని అమలుపరుస్తాము, ఆ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపైన చర్య తీసుకుంటాము అని స్పష్టమైన హామి ఇవ్వమని మంత్రిని కోరుతున్నాను. 89 మందిని బుక్ చేశాము అన్నారు. మంత్రి గారికి వారి పేర్లు తెలియవో ఏమో చిన్నచిన్న టీ కొట్ల వాళ్లను హోటళ్ల వాళ్లను బుక్ చేసి ఉంటారు తప్ప, కాకా హోటల్సును బుక్ చేసి ఉంటారు తప్ప పెద్ద పెద్ద హోటల్సు వారిని ఎవరైతే వాళ్లు ప్రభుత్వంతో లాలూచీ పడ్డారని అరోపణ పెట్టబడిందో ఎవరైతే వసూళ్ల కార్యక్రమాలకు నాయకత్వం వహించారో ఆ ప్రముఖమైన హోటల్సులో దేనిపైన అయినా చర్య తీసుకున్నారా? ఆ జి. ఒకు మీరు అబయిడ్ అయివున్నారా అనే విషయం స్పష్టమైన సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

re: Non Implementation of the G.O. by the Hotel Owners for education of Prices of the Food Stuff.

(శ్రీ వై. వెంకటరావు:—దానికోసమే హోటలీర్సును పిలిచి డిస్కషన్ పెట్టాము. అలాగే కన్స్యూమర్సును కూడా కలిపి, ముగ్గురూ కూర్చుని డిస్కస్ చేయాలని అనుకుంటున్నాము. చిన్న చిన్న కాకా హోటల్సు కాదు, అన్నపూర్ణ ద్వారక లాంటి హోటల్సు మీద కేసులు ఉన్నాయి.

(శ్రీ పూల సుబ్బయ్య:—జి.ఓ. ఇచ్చిన తరువాత అది అమలు జరిగిందా లేదా, జరగకపోతే జరిగే విధానం ప్రభుత్వం మీద ఉంది. ఆవిధంగా చేయమని కోరుతున్నాము. దానికి సమాధానం చెబితే సరిపోతుంది కదా?

(శ్రీ వై. వెంకటరావు:—హోటలీర్సు గురించి మాట్లాడాము, అలాగే కన్స్యూమర్సు గురించి మాట్లాడాము. ముగ్గురూ కూర్చుని మాట్లాడి ఆది అమలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము.

(ఇంటరప్షన్సు)

మిస్టర్ స్పీకర్:—జి. ఓ. అమలు పెట్టమని అడుగుతున్నారు.

(శ్రీ వై. వెంకటరావు:—ధరలు పెరిగాయి కాబట్టి అప్పుడు మంచినూనె 7 రూపాయలు ఉంది ఇప్పుడు 11 రూపాయలు అయింది కాబట్టి మా కష్టసుఖాలు కూడా ఆలోచన చేయమని వారు అడిగితే దాని గురించి అందరితో మాట్లాడుదామని ఉంది. జి. ఓ. ను అమలు జరుపుతాం.

(శ్రీ పూల సుబ్బయ్య:—జి. ఓ. ఇచ్చిన తరువాత వారు వప్పుకోక పోతే జి. ఓ.ను అమలుచేయాల్సిందే కదా?

మిస్టర్ స్పీకర్: – కలుసుకున్న తరువాత కదా ప్రభుత్వం పెరుగుతున్న ధరల దృష్ట్యా నిర్ణయించటం. అది చేసిన తరువాత వారు ఎగ్రీ అయితే సరి లేకపోతే జి.ఓ. అమలు పరుస్తారు.

(శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు:—జి.ఓ. ఆఫీసర్లంతా కూర్చుని తయారు చేసి లా డిపార్టుమెంట్ అబ్జార్వల్ తీసుకున్న తరువాత సివిల్ సప్లయిస్ కమిషనర్ నాలెడ్జితోనే జి.ఓ. పాస్ అయివుంటుంది. ముఖ్యమైన విషయం ఏమంటే The issue has been discussed in the Cabinet meeting and the proceedings were laid on the Table of the House. డిస్కస్ చేశాము అన్నారు. నేను కాదనడం లేదు. వాళ్లకు ఇబ్బందులు ఉన్నాయి. రేట్లు పెంచమని అడుగుతున్నారు. నేను అడిగేది ఏమంటే—జి.ఓ. ఇచ్చారు అప్పుడు. ఇప్పుడు వారు రిప్రజంటేషన్ పెట్టుకున్నారు. ఏ ప్రభుత్వమైనా వాళ్లు రిప్రజంటేషన్ పెట్టుకున్నప్పుడు ఈ చట్టానికి అబ్జెక్ట్ అయి, ఈ చట్టాన్ని అమలుపరుస్తూ, ఒక రిప్రజంటేషన్ పెట్టుకున్న తరువాత వారికి పెంచవచ్చు అని పర్మిషన్ ఇవ్వవచ్చు. But there is a case where they have completely violated the G.O. also, leave alone the modification.

శ్రీ కె. గోవింద రావు:—సభ్యుల ఆందోళన ఏమంటే, ఎన్నికలు దగ్గిరలో ఉన్నాయి. ఆర్డినెన్స్ గట్టిగా అమలు జరుగుతాయో లేదా అని చెప్పమంటున్నారు.

శ్రీ వై. వెంకటరావు:—జి.ఓ. గట్టిగా అమలు పెట్టాలని ఉంది. పరిస్థితులలో మార్పు ఉంది కాబట్టి వారి రిప్రజంటేషన్ విషయం కూడా పరిశీలించి ఏదైనా చేస్తే బాగుంటుంది అని ఉంది తప్ప, జి.ఓ. అమలు చేయాలనే నిశ్చయంలోనే ప్రభుత్వం ఉంది.

Sri M. Venkaiah Naidu :— Speaker Sir, are you satisfied?

మిస్టర్ స్పీకర్:—వారు చెప్పేది ఏమంటే జి.ఓ. అమలు పరుస్తాము, వారి రిప్రజంటేషన్ కూడా కన్సిడర్ చేస్తాము అని.... ....

10-20 a.m.

శ్రీ పూల సుబ్బయ్య:— మీరు చెప్పినట్లు అది అమలు పరచడానికి మీరు మధ్యవర్తిగా కూర్చుంటామనండి.

మిస్టర్ స్పీకర్:—జి. ఓ. అమలుపరచకపోతే ఏ ఏ కేసులు ఎట్లా బుక్ చేస్తారండి? It shows that they are implementing the G.O.

శ్రీ పూల సుబ్బయ్య:— జి. ఓ అమలు పరచాలంటే రేట్లు తగ్గాలి కదా? వర్షం పడింది అంటే నేల తడుస్తుంది.

మిస్టర్ స్పీకర్ :—ఆ జి ఓ. ను వాయిలేట్ చేసిన వారిమీద కేసులు పెట్టారు.

శ్రీ పూల సుబ్బయ్య:— అసలు రేట్లు తగ్గలేదు.

శ్రీ వై. వెంకటరావు:—రేట్లు పెంచారంటే దానిమీద చర్య తీసుకుంటున్నాము కదా?

శ్రీ పూల సుబ్బయ్య:— వాళ్ళు కూర్చుని చర్చిస్తామనేది వేరే సంగతి. ఇప్పుడు వున్న జి. ఓ. ను అమలుపరచండి. అది మా విషయం. అమలు పరచడం దాని ప్రకారం ధరలు తగ్గాలి. ధరలు తగ్గలేదు కాబట్టి మీరు జి. ఓ. అమలు జరపలేదు. మీ బాధ్యత మీరు నెరవేర్చండి. దానిలో రచ్చచేయకూడదు. కూర్చొని చర్చ జరపడం తరువాత.

మిస్టర్ స్పీకర్:—సుబ్బయ్యగారు! జి. ఓ అమలు పరచండి అన్నారు. రచ్చ చేయకూడదని మీరు చెబుతున్నారు. రచ్చ చేసి వాళ్లపైన కేసులు పెడితే రచ్చ చేయకుండా అమలు పరుస్తున్నారనే కదా దాని అర్థం!

శ్రీ పూల సుబ్బయ్య:—తగ్గాలి కదా! కాని తగ్గలేదు.

శ్రీ యం. వెంకయ్యనాయుడు:—మంత్రిగారిని శాసనసభా సమావేశాలు అయిపోయిన వెంటనే మాతో రమ్మనండి. ఒక రౌండ్ టూర్స్‌లోవున్న వారిని ముందుకు వెడదాము. జి. ఓ. ఇంప్లిమెంట్ చేస్తున్నారో లేదో చూసి వారు నిర్ణయం తీసుకోవచ్చు.

Mr. Speaker:—Yes.

re: (4) Lock out in Indo-Nippon Precession Bearings Ltd., Moulali.

(శ్రీ బి మచ్చీందర్ రావు (సికింద్రాబాద్ కంటోన్మెంట్) :— అధ్యక్షా, ఈ ఇండో నిప్పన్ ప్రెసిషన్ బేరింగ్స్ మౌలాలీలో ప్రభుత్వ అధ్వర్యంలో నడుస్తున్నది. దసరాపండుగ కాకముందు ఈ కార్మికులు తమ అవేదనను తెలిపి, ఇంట్రిమ్ రిలీఫ్ ఇవ్వమని అడిగితే ఇల్లీగల్‌గా లాకౌట్ చేసారని అన్నారు. అయితే ఇప్పుడు జరిగిందేమిటంటే లిడ్ క్యాప్ వారు సప్లయిచేసిన షూస్ సరిగాలేనందుకు, సేఫ్టీ షూస్ విరిగిపోయినందుకు కార్మికనాయకులు మేనేజిమెంటుతో అడిగితే కారణాలేవీ చెప్పకుండా ఇల్లీగల్‌గా లాకౌట్ చేయడం జరిగింది. వారికి ఇంట్రిమ్ రిలీఫ్ కోరకుగాని, ఇతర చార్టర్ ఆఫ్ డిమాండ్స్ గురించి గాని ప్రకటన పద్ధతిలో చేయలేదు. Hence I request the Minister for Industries to lift the lock out and sanction the interim relief as early as possible. The agreement entered into by the management with the union on 24th September, 1979 should be honoured by the management. Since the labourers are feeling it inconvenient, I only request the Minister to lift the lock out and also make an early settlement with the management and employees union.

(శ్రీ గౌతు లచ్చన్న :— అధ్యక్షా ఇండో నిప్పన్ బేరింగ్స్ ప్రభుత్వ పరిశ్రమ అని మీకు తెలుసు. ఈ సమస్య కార్మిక మంత్రిగారికి సంబంధించిందే అయినా ఇది పరిశ్రమలకు సంబంధించిన పరిశ్రమ కాబట్టి పరిశ్రమశాఖను నిర్వహిస్తున్న ముఖ్యమంత్రిగారు కూడా ఈ కష్టసుఖాల వినివుండాలి కాగుండేదని నా ఉద్దేశం. నిన్న వారి చేంబర్స్‌లో కలిసి మెమొరాండం యిచ్చాము లాకౌట్ జరగడానికి వచ్చిన సమస్య ఏమిటంటే పని చేస్తున్నటువంటి ఒక కార్మికునికి బూట్లు లేనందువల్ల గాయపడడం, దానిపై కార్మికులు ఆందోళన చెందడం జరిగింది. మేనేజిమెంట్, అధికారులుకూడా వచ్చి, వారందరూ తర్జనభర్జన చేసుకొని, ఈ టర్మ్‌కి మేము బూట్లు సప్లయి చేయలేదు కాబట్టి తప్పకుండా ఇన్ని రోజులలో డబ్బు ఇస్తామని ఒప్పుకున్నారు. తరువాత ప్రశాంత పరిస్థితి ఏర్పడింది. ఎలాంటి దౌర్జన్య సంఘటనా జరగలేదని స్పష్టంగా తెలియజేస్తున్నారు. మరి సాయంత్రం వరకు అందరూ ప్రశాంతంగా పనిచేసుకొని ఇళ్లకు వెళ్లిపోయిన తరువాత రాత్రి పూట లాకౌట్ చేసే సమస్యరావడం అనేది.... వారు రిప్రజెంటేషన్‌లో తెలియజేసిన పరిస్థితి అంతా వాస్తవం అయినప్పుడు, ఇది అకారణమా, కాదా? అన్న విషయాన్ని మంత్రిగారు ఆలోచించవలసి వుంటుంది. దీనిపైన నేను మనవిచేసేది ఒక్క విషయం. 21వ తేదీ నాడు లాకౌట్ చేసారు. విజయదశమి పండుగకు ముందు ఈ సెలతో మూడు వారాలపాటు కార్మికులు పనిచేసి తరువాత, పండుగముందు జీతాలు యిచ్చి వారు పండుగ చేసుకోవలసిన పరిస్థితి వున్నప్పుడు అకస్మాత్తుగా ఎలాంటి నోటీసూలేకుండా లాకౌట్ చేయడం అనేది జరిగింది. ఇదే ఒక పైవేటు సంస్థలో జరిగితే మేము చెప్పకుండానే కార్మికమంత్రి గారు హడావిడిగా వెళ్లి

లాకౌట్ ఇల్లీగల్ అని డిక్లేర్ చేయడమే కాకుండా పార్టిసిపేషన్ ఆర్డర్స్ కూడా ఇచ్చివుండేవారని నా నమ్మకం. ఇది గవర్నమెంట్ కంపెనీ అయింది. నిన్న ముఖ్యమంత్రి గారికి మనవి చేస్తే నేను తెలుసుకుంటాను, రిపోర్టు కాల్ ఫర్ చేస్తాను అంటారు. అంటే ఏమిటి? అంటే ఇంతవరకూ వారికి ఏమీ తెలియదు అని మేము అనుకోవాలనే ఉద్దేశం వారికి ఉందో, లేదో కాని మేము అలా అనుకోవడానికి ఎంత ప్రయత్నించినా ఆ భావం మాకు రాలేదు. దానికి సంబంధించిన మంత్రి గారు, ఇది గవర్నమెంట్ ఫ్యాక్టరీ గవర్నమెంట్ ఫ్యాక్టరీ కాలూకు లాకౌట్‌ను గవర్నమెంటుకు చెప్పకుండా చేయగలిగిన మేనేజింగ్ డైరెక్టర్ వుండడేమో అని నా నమ్మకం. ఒక వేళ ఇప్పుడు ఈ సంఘటన జరిగివుంటే ఈ గవర్నమెంట్ నన్నేమి చేస్తుంది, నేను చెప్పినట్లు నడుస్తుంది అనే దురహంకారమైనావుండాలి. గవర్నమెంట్ అనుమతి అయినా పొందివుండాలి, లేకపోతే దురహంకారమైనావుండాలి. ఇది ప్రభుత్వ పరిశ్రమ. పండుగ ముందు మీరు చేసినటువంటి అమానుషమైన చర్యను ఎవరుకూడా సహించరని నేను మనవిచేస్తున్నాను. ఇది చాలా తీవ్రమైనటువంటిది దయచేసి మీరు వెంటనే ఈ లాకౌట్‌ను ఇల్లీగల్‌గా ప్రకటించండి. లేకపోతే ఉపసంహరించండి. గవర్నమెంట్ పరిశ్రమ కాబట్టి ఉపసంహరింప జేస్తారో మందు వీడైనా రోగం నయం కావాలి. ఇంతవరకు వున్న సమస్య ఏమిటంటే వారికందరికీ కూడా ఒక సర్టెన్ జేట్స్‌మీద ఒక ఎగ్రిమెంట్ జరిగింది. ఎగ్రిమెంట్ టైం లిమిట్ అయిపోయింది. మళ్లీ ఎగ్రిమెంట్ చేయించండని వారు కోరుతున్నారు. అది చేయండి. ఎగ్రిమెంట్ జరిపించడమా లేదా తేల్చుకోవడం మంచిది. కాని ఎగ్రిమెంట్ జరిపించండి అన్న సమస్య పెండింగ్‌లో వుండగా బూట్లు సప్లయి సమస్యపై వాళ్లు గాయపడి ఆందోళన చెందితే, డబ్బు ఇస్తామని చెప్పి పరిష్కారం చేసుకొని లాకౌట్ చేయడంకంటే అన్యాయమైన చర్య మరొకటి వుండదని మనవిచేస్తూ, ప్రభుత్వం ఈ లాకౌట్‌ను ఉపసంహరింప జేయాలనీ, కార్మికులకు న్యాయం చేకూర్చాలనీ మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ నాయిని నరసింహా రెడ్డి (ముషీరాబాద్) :—అధ్యక్షా ఇండో-నిప్పన్ కంపెనీ 69 లో ప్రారంభించబడింది. 70 లో దీని ఉత్పత్తి ప్రారంభమైంది. 75 వరకు కూడా ఈ కంపెనీ లాభాలు సంపాదించింది. 76 నుంచి కూడా కృత్రిమంగా దానిని నష్టాలకు గురి చేయడానికి, కొంతమంది ఆఫీసర్సు కలిసి ఏదో విధంగా ఈ కంపెనీని బయటి వాళ్లకు ప్రైవేటు ఫాళ్లకు అమ్మడానికి కొన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయి. గత శాసన సభా సమావేశాల్లో మీ ముందే ఈ సమస్యగురించి ప్రతిపక్ష నాయకులంతా రైజ్ చేసారు. దీనికి లాభాలు రావడం లేదు, నష్టాలు వస్తున్నాయి, ఏ.పి.ఐ.డి.సి. ఇండస్ట్రీని ప్రారంభిస్తుందే కాని నడిపించదని ముఖ్యమంత్రిగారు అన్నారు. దీనిని ప్రైవేట్ వాళ్లకు అమ్మకుండా వారు కూడా వాగ్దానంచేసారు. కాని కార్మిక యూనియన్, కార్మికనాయకులంతా

కలిసి సెంట్రల్ గవర్నమెంట్‌కు రిఫర్ జంట్ చేసి, దీనిని హెచ్. ఎం. టి. వారు తీసుకొనడానికి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించడం జరిగింది. దీనిని హెచ్. ఎం. టి. కి, కేంద్ర ప్రభుత్వానికి పోకుండా చేయాలనే ఉద్దేశంతోనే అక్రమంగా లాకౌట్ చేయడం జరిగిందని నేను మనవి చేస్తున్నాను. లేకపోతే కేవలం షూ విషయంలో లాకౌట్ చేయడం అంటే ఆది చరిత్రలో ఎన్నడూ కనీ వినీ ఎరుగనటువంటి విషయం, 24వ తేదీనాడు మధ్యాహ్నం 2 గంటలకు ఒక సెక్షన్‌లో ఒక కార్మికునికి షూ లేనందువల్ల పక్కి డెంట్ అయితే, ఆ సెక్షన్‌లో వున్న కార్మికులంతా ఆందోళన చెందితే అప్పుడు ఆఫీసర్సు వచ్చి వాళ్లను కన్విన్స్‌చేసారు. 28వ తారీఖునాడు ఇస్తామని 24వ తేదీ నాడు మేము ఒప్పందం చేసుకున్నాం. ఈ సంవత్సరం షూస్ సప్లయి చేయలేక పోయాం, దాని బదులు డబ్బులు ఇస్తామని జి. ఎం. గారు ఒప్పందం చేసారు. డిప్యూటీ లేబర్ కమిషనర్ అక్కడికి వచ్చిన తరువాత మాతో ఒప్పందం జరిగిపోయిందని పోలీసు ఆఫీసర్లకు చెప్పి పంపించారు. మధ్యాహ్నం వరకు ఫ్యాక్టరీ నడిచింది. డిప్యూటి లేబర్ కమిషనర్ అక్కడకు వచ్చిన తరువాత మాకు ఒప్పందం 10-30 a. m
జరిగి పోయిందని పోలీసు ఆఫీసర్స్ అందరిని పంపించి ఫ్యాక్టరి సాయంత్రం దాకా నడిచింది. రాత్రి, తెల్లవారుఝామున నాలుగు గంటల వరకు పీస్ ఫుల్‌గా ఫ్యాక్టరి జరిగింది. తెల్లవారు ఝామున నాలుగు గంటలకు అయిదారు లారీల పోలీసులను తీసుకువచ్చి కార్మికుల నందరిని బైటికి నెట్టి వేసింది. పీస్ ఫుల్‌గా ఉత్పత్తి చేస్తున్న కార్మికులను ఈ విధంగా అక్రమంగా బైటకు నెట్టి వేయడం జరిగింది. ఇది లేబర్ మినిస్టర్‌గారి దగ్గరకు కార్మికులు పోయి కలిసి చెప్పడం జరిగింది. దాని మీద మేము అంతా కలిసి లాక్ అవుట్ చేసినాము మీరు అంటున్నారు లేబర్ మినిస్టర్ మాట్లాడడం జరిగింది. లచ్చన్న గారు చెప్పినట్లు ప్రభుత్వ ఇండస్ట్రీ కాబట్టి, ఇండస్ట్రీ మినిస్టర్ గారికి, ముఖ్యమంత్రిగారికి తెలియకుండా లాక్ అవుట్ జరిగిందా అనే ప్రశ్న వస్తుంది. ఒకవేళ జరిగినట్లయితే దాని మంచి చెడ్డలు ఆలోచించకుండా ముఖ్యమంత్రిగారు ఎట్లా లాక్ అవుట్స్‌కు అనుమతించారో తెలియడం లేదు. నిన్న వారు ఊరేగింపుగా వచ్చారు. ముఖ్యమంత్రిగారికి మెమొరాండం సమర్పించారు. ఈ సమస్యను తొందరగానే పరిష్కారం చేయమని లేబర్ మినిస్టర్ గారికి చెప్పుతామని వారు అన్నారు. లేబర్ మినిస్టర్ గారుకూడ కార్మిక నాయకుడిగా, కార్మికులకు చాల సానుభూతిపరుడుగా పేరు తెచ్చుకుందామని అని ప్రయత్నం చేస్తున్నారు. అదే నిజం అయితే వారు వెంటనే రోజే ఈ లాక్ అవుట్‌ను లిఫ్ట్ చేయించి కార్మికుల న్యాయమైన, చట్టబద్ధమైన కోరికలు ఏవి చూడలనివి ఉన్నాయో అవి ఇప్పించాలి. ఒప్పందం అయిపోయి 15 రోజులు అయిపోయింది. 15 రోజుల నుంచి వారి ఒప్పందం గురించి జీవాలు పెంచడం గాని

ఏమి చేయడం జరుగలేదు. ఇంటరిమ్ రిలీఫ్ యివ్వాలని ముఖ్యమంత్రిగారి దగ్గరకు లచ్చన్నగారు, మేము అంచరము పోయి మెమొరాండం యివ్వడం జరిగింది. ఆ ఇంటరిమ్ రిలీఫ్ యివ్వాలని అది కూడ వెంటనే ఎనౌన్స్ చేయాలని లేబర్ మినిష్టర్ గారితో కోరుతున్నాను. 800 మంది కార్మికులు, 200 మంది ఆఫీసర్స్ అక్కడ పని చేస్తున్నారు. పండుగ 26వ తేదీ తరువాత లాక్ అవుట్ అయి 1000 మంది జీతాలు లేకుండా యిప్పటివరకు యిబ్బందులు పడుతున్నారు. కాబట్టి వెంటనే లాక్ అవుట్ లిఫ్ట్ చేసి జీతాలు యిప్పించి, interim relief ఏదైనా announce చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. సత్యనారాయణ:— ఈ పరిశ్రమను లాక్ అవుట్ చేయడానికి ప్రధాన కారణం — మిత్రులు చెప్పినట్లు కార్మికులు ఘెరావ్ చేశారనో, ఆందోళన చేశారనో అని కాదు. మార్చి ఏప్రిల్ నెలలో ఉత్పత్తి చూస్తే ఎక్కువ అయినట్లు మనకు స్పష్టంగా కనబడుతున్నది. జూలై ఆగస్టు నెలలు వచ్చేటప్పటికి మేనేజిమెంట్ కావాలని తగ్గించారు. అవసరమైన రామెటీరియల్ కొనుగోలు ఆపేశారు. బైట నుంచి యితర పైర్టీలు వ్యాపారస్థుల నుంచి, పెద్ద కంపెనీల నుంచి పెర్పిషన్స్, తయారైన మెటీరియల్ కొంటున్నాగు అంటే ఫ్యాక్టరీ లో లాభం లేదని నష్టాలతో నడుస్తున్నది, యిది పని చేయదని, ఎవరికో కట్ట బెట్టడం కోసం మెనేజిమెంట్ ప్రత్యేకంగా పని కట్టుకొని చేస్తున్న పని. సెప్టెంబర్ 15 వ తేదీ లోపల ఘూస్ యిస్తాము అన్నారు. సెప్టెంబరు 15 వతేది అయిపోయింది. 24 వ తేది అడిగారు. 24వ తేది ఆందోళనతో అడిగిన మాట నిజం. పరిష్కారం అయిన తరువాత 26వ తేదీ డబ్బు యిస్తాము అని చెప్పారు. లాక్ అవుట్ చేయాల్సిన అవసరం ఏమి వున్నది? 1978 జూలై ఎగ్రిమెంట్ అయిపోయింది. ఇంతవరకు రాయబారాలు, ప్రదర్శనలు చేశారు. కనీసం 50 రూపాయలు యింటరిమ్ రిలీఫ్ అడిగారు. దానికి సమాధానం చెప్పడం లేదు. చివరకు ప్రభుత్వం ప్రభుత్వ రంగం లోని ఆ పరిశ్రమను ఎవరికో కట్టబెట్టడం కోసం నష్టం వచ్చే పరిశ్రమ అని, పనికి రాని పరిశ్రమ అని చెప్పి దానిని బదనామ్ చేయడం కోసం, అపహాస్యం చేయడానికి చేస్తున్న పని తప్ప లాక్ అవుట్ ఏరకంగాను న్యాయం కాదు. వెంటనే లాక్ అవుట్ లిఫ్ట్ చేసి లాక్ అవుట్ పీరియడ్‌కు వేజెస్ యిచ్చి వారి వారి యొక్క కోరికలను పరిష్కరించండి. హెచ్. ఎమ్. టి. ఈ పరిశ్రమను తీసుకో డానికి సిద్ధంగా ఉన్నారని చెపుతున్నారు. అది కూడ ప్రభుత్వ రంగమే. హెచ్. ఎమ్. టి. కి అప్పజెప్పండి. రాష్ట్రంలో ప్రధానమైన పరిశ్రమ, ఖ్యాతి కలిగిన ఆ పరిశ్రమను కాపాడండి అని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

re: Lock out in Indo Nippon Precession Bearings Ltd. Moulali.

Sri.G. Venkataswami: —According to the Tripartite Agreement between the Management of the Indo Nippon and precision Bearings, Limited and the Indo Nippon and precision Bearings Limited Karmika Sangham entered in May 1976, among others, the workers had to be supplied one pair of shoes annualy. According to the instructions of the Government, all Leather goods including shoes to be supplied to the employees as well as workers in the State Public Under takings should be purchased from LIDCAP. Only when LIDCAP issues a non-availability certificate, purchases can be made from other sources.

In the character of demands in July 1978, the workers demanded that the shoes should be of standard manufacture like Bata, Carona and Flex. When the orders for the purchase of requirments for 1979-80 were to be placed, the workers asked for Bata shoes. The Management pleaded their inability to accept to this request. The matter was taken up with the Commissioner of Labour and finally in August 1979 the workers agreed for orders being placed on LIDCAP. But the LIDCAP with whom orders were placed took some time in effecting supply of shoes on 24-9-1979. The workers gheroaed the General Manager of works. Assistant Personnel Manager and other officers. They demanded payment of cash immediately as the supply of shoes had been delayed. Despite the General Manager assuring them that he would personally take up with the LIDCAP and see to the supply of shoes, that gherao continued for 3 hours, during which the second shift workers also joined the first shift workers. The telephones to the factory were disconnected and all the officers from the administration section were forcibly brought down to the Shop Floor. According to the Management The General Manager was compelled to issue a certificate under duress agreeing to the payment of cash in lieu of shoes on 26-9-1979. Considering the circumstances and provision of discipline and Enforecment of the standing orders, a lock out was declared from 25-9-1979. Simultaneously the Managing Director rescind the circular issued by the General Manager. The General Manager and the officers of the Company have tendered their resignations saying that without respect for rules and authority, it would not be possible for them to function effectively, and under the present circumstances production in the factory is impossible. On 26-9-1979, Commissioner of Labour had fixed a meeting with the Managing Director. The Managing Director suggested that the Union Leader might meet the Board and it was in session on that day. The union leaders thereater went and discussed with the Chairman and the Managing Director and other Officers of the Company on 27-9-1979. As no agreement was reached the Deputy

Commissioner of Labour, on 5-10-1979, has called for a counciliation meeting to arrive at an amicable solution. I am also having discussions with the parties to promote understanding.

Sri B. Machinder Rao:–He was saying that the employees and the Management have discussed about the purchase of LIDCAP shoes but the difference in the rates has not been mentioned by him. These people have said that L.I.D.C.A.P. shoes are not upto the standard. That is why they rejected and they have asked for the relief amount and Management has agreed. There was no disconnection of the telephone nor the gherao by the employees. Only there was misunderstanding between the employees and the Management regarding the shoes only and there was an injury. They reported to the Managing Director. The Managing Director was unable to take action on that. But they were saying that this is a gherao.

10-40 a.m.

(శ్రీ జి. లచ్చన్న (సోంపేట):—అధ్యక్షా, ఒక చిన్న క్లారిఫికేషన్ కావాలి. ఈ ఘెరావో అనే సమస్య విషయంలో—మాకు తెలియజేసింది, మాకు రిప్రజెంట్ చేసింది చర్చించిన తరువాత చెప్పింది, ఆ గాయ పడిన సందర్భంలో ఆవేశనతో వాదోపవాదాలు జరిగాయేతప్ప వారు ఘెరావో చేయడం గాని, మరింకేదో చెయ్యడంగాని ఏమి జరగలేదని, డబ్బు యిస్తామని మేనేజిమెంటు చెప్పిన తరువాత అంతా ప్రశాంతంగా వున్నదని వారు స్పష్టపరుస్తున్నారు. ఈ ఘెరావో అన్నది ఎప్పుడు జరిగిందో, ఏ పరిస్థితులలోనో మంత్రిగారు చెప్పాలి.

(శ్రీ జి. వెంకటస్వామి:— నేను మనవిజేశాను. మేనేజిమెంటుతో నేగాక లేబర్ లీడర్సుతో కూడ నేను మాట్లాడాను. వారిచ్చిన రిపోర్టు మీకు నేను చదివి వినిపించాను. జనరల్ మేనేజర్, ఆఫీసర్సును చుట్టుముట్టి మూడున్నర గంటల సేపు పని చేయనివ్వకుండా చేసిన మాట నిజమే. వారు మొత్తం పని బంద్‌చేసిన మాట నిజమే. టెలిఫోన్ వైర్స్ కట్ చేసిన మాట నిజమే. మూడున్నర గంటల సేపు చుట్టుముట్టి కూర్చున్న మాటనిజమే. అందులో అనుమానం లేదు ఏదయిన ఒక సంఘటనం జరిగినప్పుడు–మనకు చట్టాలు వున్నాయి ఇండస్ట్రియల్ డిస్ప్యూట్స్ యాక్టు వుంది. ఏ డిమాండుసయినా మేనేజిమెంటు కన్సిడర్ చేయకపోతే చట్టపరిధికారం స్ట్రయిక్ చేసే అధికారం వారికి వుంది అది వుండగా, మేనేజ్‌మెంటును ఘెరావో చేసి కూర్చొనుంచుకుని డిక్లేర్ చేసుకుంటే యింక ఇండస్ట్రియల్ డిస్ప్యూట్ యాక్టు ఎందుకు? లేబర్ డిపార్టుమెంటు ఎందుకు? మనమంతా ఎందుకు? ఒక విషయం జరగడం వాస్తవం. దానికి ఎట్లా పెటిల్ చెయ్యాలన్నది మాకు వదలండి, మేము మాట్లాడుతున్నాం. కాని అక్కడ ఆ విధంగా జరగలేదనడం న్యాయం కాదు, నేనిది ఎందుకు చెబుతున్నానంటే–అక్కడ ఇవి అకస్మాత్తుగా జరిగింది దానిపై ఆ తరువాత జరిగినదంతా న్యాయం కాదు. ప్రతి ఇండస్ట్రీలోనూ యిదే ప్రకారంగా ఘెరావో చేసుకుని వార్నింగుకుని ఆర్డర్సు వేయించుకుంటే లీడర్సును కూడా రేపు వారు లెక్క పెట్టరు. యూనియన్స్ కూడా అనవసరం

లేదంటారు. మిరిట్లూ చేయడం న్యాయం కాదు, యీ పరిస్థితి జరుగకూడదు అని నేను కార్మికులకు నచ్చచెప్పి, ఆఫీసర్సుతో కూడా నేను మాట్లాడి, త్వరలోనే యీ కాంసిలియేషన్ ఎత్తివేసేందుకు ప్రయత్నిస్తానని నేను మీకు హామీ యిస్తున్నాను.

(శ్రీ పి. సుందరయ్య:— అధ్యక్షా, రెండేళ్లు చెప్పుల సమస్య పై గవర్నమెంటు జోక్యం చేసుకోకుండా, పరిష్కరించకుండా, ఒక ముఖ్యమైన పరిశ్రమను యీ పరిస్థితికి తీసుకురావడం కూడా చాలా విచారకరం. లిడ్ షేవ్ చెప్పులు వుండాలా? బాటా చెప్పులు వుండాలా? అన్నది చాలా చిన్న సమస్య. మహా అయితే కొన్ని వందలు వేలు తేడా రావచ్చు. రెండేళ్ళ వరకు దినిని పరిష్కరించ కుండా యీ స్థితికి యింతటి ముఖ్యమైన పరిశ్రమను తీసుకురావడమంటే, మన ప్రభుత్వం లేబర్ డిపార్టుమెంటు చాకచక్యం ఏవిధంగా వుందో అర్థమవుతున్నది. వారి యొక్క ముఖ్యమైన డిమాండు ఏమంటే— 78 జులై తరువాత, ఇంటరిమ్ పే అయినా రు 50 యివ్వండి, లేకపోతే మా జీతాలయినా రివైజ్ చెయ్యమని వారు కోరుతున్నారు. దానిని పరిష్కరించకుండా వున్నప్పుడు వర్కర్సులో అసంతృప్తి వస్తుంది, ఘెరావో విషయంలో మేము కూడా వ్యతిరేకమే. అయితే, ఇండస్ట్రియల్ డిస్ప్యూట్స్ యాక్టు ఎంత అర్థం లేని యాక్టో నేను అనేక పర్యాయములు చెప్పాను ఇది కార్మికులకు వచ్చే యాక్టు, సంవత్సరాలకొలది, నెలల కొలది ఆలస్యం జరిగిపోతూ వుంటుంది. వారిచ్చే తీర్పు కూడా మీరు అమలుపరిచే పరిస్థితి లేదు. ఇండస్ట్రియల్ డిస్ప్యూట్స్ యాక్టుపుంటికాబట్టి దాని పరిష్కారం పోతాము అని చెబితే, అది ఎంత నిరర్థకమైన యాక్టో మీకు తెలుసు, మాకు తెలుసు, దానిని అమలు జరపడానికి మీ చేతుల్లో బలం లేదు, అందువలన, ఇటువంటి సంఘటనలు జరుగవచ్చు. అది మంచిదని మేము అనకపోయినప్పటికి, ఇటువంటి సంఘటనలు జరిగే అవకాశ ముంది. లాకౌట్ ఎత్తివేయాలి, ఈ పిరియడ్‌లో వారికి వెంటనే పని యిచ్చి ఆ డిమాండ్సును పరిష్కరించడానికి నిజమైన చర్య ఏమైన తీసుకుంటారా?

(శ్రీ జి. వెంకటస్వామి:— నేను మనవిజేశాను, దయచేసి వండుగ ముందు జీతాలు ఎందుకు ఇవ్వలేదని నేను అడిగినాను మేనేజిమెంటును, వారు దానికి చెప్పిందేమంటే—28వ తేదీవ ఆఫీసర్సును యిచ్చి, ఫ్యాక్టరీలోకి పంపించి—పే స్లిప్పు తయారుచెయ్యమని పంపించాము, తొందరలో పట్టుకొని కొట్టారు అని చెప్పారు.

(శ్రీ బి. మచ్చీందరరావు:— అది కరెక్టు కాదు.

(శ్రీ జి. లచ్చన్న:— మంత్రిగారు వారు కొట్టారు అని చెప్పడం లేదు. కొట్టారని వారు చెప్పారని చెబుతున్నారు. అంతేనా?

(శ్రీ జి. వెంకటస్వామి:— జనరల్ మానేజర్ వాకు చెప్పిన విషయం మీకు చెబుతున్నాము, లాకౌట్ ఎత్తివేసే అధికారం లేబర్ డిపార్టుమెంటుకు వున్నదా అని గవర్నమెంటు పరిశీలన కావిట్టి, పరిష్కారం చేయడం కోసం నెగోషియేట్ చేస్తున్నాం. సుందరయ్యగారు ఈ డిమాండ్సు న్యాయంగా ఇది జరిగిందని

చెప్పారు. నాకు వున్న ఇన్‌ఫర్‌మేషన్ ప్రకారం డిమాండ్సు విషయంలో అక్కడ ఏమీ యాజిటేషన్ లేదు. షూప్ విషయంలో ప్రారంభమైంది. ఆ రోజున అల్లరి జరిగింది, ఘెరావో జరిగింది. లాకౌట్ అయిందని నేను మనవిచేస్తున్నాను. ఆ విషయం కూడా నేను చర్చలో తీసుకువస్తానని నేను హామీయిస్తున్నాను.

(శ్రీ బి. మశ్చీంద్రరావు:—ఘెరావో అంటే అర్థమేమిటో మంత్రిగారు చెప్పాలి. కార్మికులకు ఇంజరీ అయిన తరువాత, ఆఫీసర్సును అడిగారు. దానిని ఘెరావోఅంటున్నారు.

(శ్రీ ఎన్. నరసింహారెడ్డి:—ఘెరావో చేశారనడం సరికాదు. ఏ సెక్షన్‌లో నయితే యీ సంఘటన జరిగిందో అక్కడికి ఆఫీసర్సు వచ్చి వర్కర్సును కన్‌విన్స్ చేయడానికి ఉపన్యాసం ప్రారంభించారు. మిగతా సెక్షన్సువారు ఆ ఆఫీసర్సు ఉపన్యాసం వినడానికి వచ్చారు అక్కడ ఎవ్వరూ ఘెరావో చెయ్యలేదు. ఉపన్యాసం విన్న తరువాత డిస్‌ఫర్స్ అయిపోయారు. తెల్లవారుఝాము 4 గం.ల వరకూ ఇండస్ట్రీ ప్రొడక్షన్ పీస్‌ఫుల్‌గా జరిగింది. ఒకవేళ ఘెరావో జరిగితే వెంటనే లాకౌట్ డిక్లేర్ చెయ్యాలి. అప్పుడు లాకౌట్ డిక్లేర్ చెయ్యలేదు. తెల్లవారుఝామున 4 గం. లవరకూ ఇండస్ట్రీ నడిచింది. ఈలోపల మేనేజ్‌మెంటు కూర్చుని ఆ తరువాత లాకౌట్ డిక్లేర్ చేశారు.

re: (5) Minimum Wages for the Workers of Cinemas Hotels etc.

10-50 a. m. (శ్రీ పి. సుబ్బయ్య:—అధ్యక్షా, గత శాసనసభ కాలములో సినీమా కార్మికుల మినిమమ్ వేజెస్‌కి సంబంధించి పిటిషన్ యిచ్చాము. మంత్రిగారు దానికి సంబంధించి స్టేటుమెంటు చేయడానికి అవకాశము యివ్వాలని కోరుతున్నాము.

Sir G. Venkataswamy: Sir, according to the Policy of Government the Minimum Wages in the Scheduled Employment under the Minimum Wages Act are to be revised once in two years. Accodingly draft proposals in respect of the seven Scheduled Employments of Cinemas, Hotels, Restaurents and Eating Houses, Shops and Commercial establishments, Khandasari Factories, Automobile Engineering Workshops, Toddy tapping and Cotton Carpet, Weaving establishments have been considerd by the Minimum Wages Advisery Board and it has recommended revision of minimum Wages in those employments. Government accepted the recommondations of the Advisory Board.

According to the recommendations, the lowest,paid employees in Cinema will get Rs.190in Zone I, 185/ Zone inII, 180/ in Zone III and 170/ in Zone IV, as against the existing wage of Rs. 132/. in all the zones. In the case of Hotels, Restaurents and eating houses, the Minimum Wage is Rs 200/ in Zone I, 190/ in Zone II and 180/ in Zone III as against the the existing wage of Rs 136/-, 126/- and Rs. respectively in these Zones. For Shops and Establishments, the

minimum Wage will be Rs.200/ in Zone I and 180/- in Zone II as against Rs. 117.80 in these Zones. In Khandasari Factories the Minimum Wage will be Rs.200l- as against the existing wage of 150/-. In regard to Automoblie Engineering workshops the Minimum wage is Rs.154/-. In the case of Toddp Tapping, thc minimum wage is Rs.200/ .n Zone II and 180/- in Zone III instead of the existing 168- in Zone I, 148/- in Zone II and 126/- in Zone III. In the case of Cotton Carpet weaving Estiqlishments, the minimum wage will be Rs.180/- as against Rs 112/-.

(శ్రీ) పి. సుందరయ్య:—దాని కాపీలను మాకు సర్క్యులేట్ చేయాలని కోరుతున్నాము.

(శ్రీ) జి. వెంకటస్వామి:—మంచిది.

re :—(6) Accumulation of Handloom Cloth.

(శ్రీ) కొరటాల సత్యనారాయణ (రేపల్లె):—అధ్యక్షా, మన రాష్ట్రములో చేనేత పరిశ్రమ తీవ్రమైన సంభఙోమునకు గురయిన విషయం తెలుసు. పాక్షిక మిక చేనేత సహకార సంఘాలవద్ద 8 కోట్లు విలువ చేసే బట్ట నిలువ వుంది. ఆపెక్స్ దగ్గర 8, 10 కోట్ల విలువగల బట్ట నిలువ వుంది. మాస్టరు వీవర్స్ దగ్గర 20 కోట్ల విలువగల బట్ట నిలువ వుంది. దాని ఫలితముగా చేనేత కార్మికులకు పని చూపించ లేని పరిస్థితి ఏర్పడి వుంది. మాస్టర్స్ వీవర్స్ పనిచూపించే పరిస్థితి లేదు. సొసైటీ ఇదివరకు 100 మంది పని చూపించేది ఇపుడు 20 మంది కంటె ఎక్కువ చూపించ లేకుండా వుంది. చేనేత కార్మికులు 20 రోజులు పని చేసేది, యిపుడు 5 రోజులు మాత్రమే పని చేస్తున్నారు. చేనేత కార్మికులు తీవ్రమైన నిరుద్యోగాన్ని ఎదుర్కొంటున్నారు. చేనేత కార్మికులకు పునరావాస పథకము అని ఇంటెన్సివ్ హేండ్‌లూమ్ డెవలపింగ్ స్కీము అని తుఫాను పాంతాలలో పని చూపిస్తామని చెప్పిన పథకాలు కూడ ప్రభుత్వము 4 మాసాలుగా ఆపుచేసివది. ఇదివరకు రు. 5/ల మజూరి సంపాదించు కొనేది ఈవాడు రు. 8 లకు పడిపోయింది. ఆదిలాబాదు, కరీంనగర్, నల్గొండ జిల్లాల నుంచి మహారాష్ట్ర, గుజరాతు పాంతాలకు వలస పోయే పరిస్థితి కన్పిస్తున్నది. ఎందుకు ఈ పరిస్థితి వచ్చింది? దీనికి ప్రధాన కారణము ఏమిటి? నూలు ధరలు నూటికి 35 నుంచి 50 వంతులు పెరిగాయి. 40 కౌంట్ 78 అక్టోబరులో రు. 100/లు వుంటే ఈవాడు రు. 185/లు వుంది. 60 కౌంట్ ఇదివరకు రు. 148/లు వుంటే యిప్పుడు రు. 19 /లు వుంది. 80 వ నెంబరు ఆనాడు రు. 165/లు వుంటే ఈనాడు 265 రూపాయలు వుంది. 100వ నెంబరు ఆ వాడు రు. 260 వుంటే ఈవాడు రు. 425/లకు పెరిగినది. మిల్లు యజమానులు వివరీతమైన లాభాలను సంపాదించుకొంటూ చేనేత పరిశ్రమను దోపిడీ చేయడం జరుగుతున్నది. చేనేత పరిశ్రమకు అవసరమైన రంగులు, రసాయనాలు పెరిగాయి. కాస్టిక్ సోడా కిలో

రు. 1.50 వుండేది ఈనాడు రు. 8 లకు పెరిగింది. సిల్వర్ బ్లాక్ రు. 20 ల నుంచి రు. 80 లకు పెరిగింది. నూలు ధర పెరగడం. నేత బట్ట విడుదల కాని పరిస్థితి ఏర్పడింది చేనేత సహకార సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం రిబేటు క్రింద 1 కోటి 25 లక్షలు బకాయి పడివుంటే దానిలో 50 లక్షలు మాత్రమే కేంద్ర ప్రభుత్వం వాటాగా యిచ్చిన డబ్బును యిచ్చారు. 80 లక్షలు యింకా బకాయి వుంది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి. సహకార సంఘాలు బయట రు. 2 ల వడ్డికి తెచ్చుకొనవలసివస్తున్నది ఇది రాష్ట్రప్రభుత్వం కమిట్ అయిన ఎక్స్‌పెడిచర్. 80 లక్షలు చేనేత సంఘాలకు యివ్వవలసినది యివ్వడం లేదు. సహకార సంఘాల క్రెడిట్ లిమిట్స్ వున్నప్పటికి రిజర్వ్ బ్యాంక్ ఆమోదము లేదని క్రెడిట్ స్క్వీజ్ చేసే పరిస్థితి వచ్చింది. అప్పు లేదు. పెట్టుబడి లేదు. ఉత్పత్తిని పెంచుకునే పరిస్థితి లేదు. నిత్యావసర వస్తువుల, ధరలు విపరీతముగా పెరిగాయి. చేనేత కార్మికులలో నూటికి 95 మంది బిలో పావర్టీ లైన్ వున్న విషయం తెలుసు. ఈ పరిస్థితిని గమనించి ఇంతకుముందున్న పరిశ్రమల మంత్రి పెద్దాండెక్ గారు 1978 అక్టోబరు నాడున్న ధరలకు స్థిరీకరించి నూలును అందచేస్తామని అన్నారు, ఆ పథకము అమలులో లేదు. సెప్టెంబరు మొదట వున్న ధరల మీద 60 శాతం వరకు 5 శాతము తగ్గిస్తామని ఆ పైన వున్న నూలుకు నూటికి 10 వంతులు తగ్గిస్తామని ఈనాటి పరిశ్రమలమంత్రి బ్రహ్మానందరెడ్డిగారు అన్నారు. 35 నుంచి 50 శాతము వరకు పెరిగితే 5 నుంచి 10 శాతము వరకు నూలు ధరలనుతగ్గిస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పడము ఏ రకముగా సహాయపడుతుంది? రిబేటు ప్రకటించామని అన్నారు. రాష్ట్రప్రభుత్వం యివ్వవలసిన రిబేటు బకాయి పరిస్థితి ఎమిటి? 1975 చివరకు వున్న ధరకు స్థిరీకరించి నూలును చేనేత కార్మికులకు అందచేయాలి. చేనేత కార్మికులు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకు వచ్చారు. అవసరమైన సబ్సిడీ యిచ్చి. కరువు నిధులనుంచి డబ్బును విడుదల చేసి నిలువ వున్న బట్టను విడుదల చేయాలి. ప్రాధమిక చేనేత సంఘాల దగ్గర వున్న బట్టను ఆప్కో చేత ప్రొక్యూర్ చేయించాలి. సొసైటీలకు బ్యాంకులు అప్పు యిచ్చే పరిస్థితి కల్పించాలి.

11-00 a.m.

శ్రీ వి. సుబ్బయ్య:—అధ్యక్షా. చేనేత పరిశ్రమ సంక్షోభములో పడిందనే వివరాలు అన్నీ చెప్పబడినాయి. రు. 8 కోట్ల విలువగల బట్ట చేనేత సంఘాల దగ్గర వున్నది విడుదల కావాలి. కోఆపరేటివ్స్ దగ్గర 80 కోట్ల రూపాయల విలువగల బట్ట నిలువ వుంది. చేనేత కార్మికులకు మాస్టర్స్ వీవర్స్ దగ్గర పనిలే కుండా వుండి. బట్ట విడుదల కావడం లేదు. నూలు ధరలు విపరీతంగా పెరిగాయి. పేపరు ఉత్పత్తిలో 40 శాతము ప్రభుత్వం తీసుకొని డిస్ట్రిబ్యూట్ చేస్తున్నట్లుగా నూలును కూడ 10% పేపనల్ సెక్సరైల్ మిల్స్‌నుంచి కూడ ఒక శాతము వరకు తీసుకొని గవర్నమెంటు రేట్స్ ప్రకారం చేనేతవారికి సరఫరా చేస్తే నూలు ధర పెరగదు. బట్ట విడుదల కావడానికి వీలుంటుంది. రాష్ట్రప్రభుత్వం ముందుకు రావాలి. ఇది 80 లక్షల మంది వున్న పరిశ్రమ. గ్రామాలలో

కుటీర పరిశ్రమగా వుంది. 80 లక్షల మందికి జీవనోపాధిని కల్పించే ఈ పరిశ్రమను ప్రభుత్వం చిన్న చూపు చూడడం ఏమాత్రము వాంఛనీయం కాదు. కరువు నిధులనుంచి వారికి కేటాయించి ఈ చేనేతవారికి సంక్షోభము నుంచి బయటపడవేయాలి.

శ్రీ సి. దాస్:— చేనేత వస్త్రాలకు మార్కెట్ సీజనలుగా ఉంటుంది. ప్రతి సంవత్సరం జూలై నుంచి డిసెంబరు వరకు చేనేత పరిశ్రమకు అన్ సీజను కనుక సహకార రంగం, ప్రయివేటు రంగం రెంటిలోను నిల్వలు పేరుకుపోయిన మాట నిజమే. ప్రైవేటు రంగంలో పేరుకుపోయిన నిల్వలను గురించి నమ్మకమైన వివరాలు లభ్యంగా లేవు. కాని ఆప్కో వద్ద మిగిలిపోయిన నిల్వలను గమనిస్తే మొత్తంమీద పరిశ్రమలో వున్న పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. జూన్ ఆఖరున ఆప్కోవద్ద సుమారు 7.63 కోట్లు నిలువ చేసే నిల్వలుండిపోయాయి. 1979 సెప్టెంబరు ఆఖరుకు ఆ నిల్వలు రు. 10 కోట్లకు పెరిగాయి. ప్రాథమిక నేత కార్మికుల సహకార సంఘాలకు పరిశ్రమలోని ప్రయివేటు రంగానికి సంబంధించిన పరిస్థితి కూడా ఆలాగే వుంటుంది.

రాష్ట్రంలోని చేనేత కార్మికులకు సహాయం కల్పించే నిమిత్తం ఇదివరకే ఈ క్రింది చర్యలు తీసుకోబడ్డాయి:

1. చేనేత వస్త్రాల అమ్మకంపై 30 రోజులపాటు 20 శాతం రిబేటును యివ్వడానికి భారత ప్రభుత్వం అనుమతించింది. సంఘాలు దసరా సందర్భంగా అమ్మకాలపై 5 రోజులపాటు 20 శాతము రిబేటును యివ్వడానికి చేనేత పరిశ్రమ శాఖ డైరెక్టరు ఇదివరకే అనుమతించారు. మిగతా 25 రోజులకు 20 శాతము రిబేటును అనుమతించే విషయం ప్రభుత్వ పరిశీలనలో వున్నది.

2. చేనేత పనివారలకు ఉపాధి కల్పించే నిమిత్తం సెప్టెంబరు నుంచి జనతా రకం చేనేత వస్త్రాల ఉత్పత్తిని పెంచేందుకు చర్యలు తీసుకోబడ్డాయి. ఈ లక్ష్యాన్ని సాధించేందుకై చదరపు మీటరుకు ఒక్కింటికి అనుమతించదగిన నిర్దిష్ట పరిమాణం ఒక రూపాయి నుండి ఒక రూపాయి ఇరవై అయిదు పైసలకు పెంచబడింది.

3. సహకార రంగపు గిరాకీని తీర్చడానికి, ప్రయివేటు రంగానికి సరఫరా చేసేందుకు కూడ సహకార స్పిన్నింగు మిల్లుల నుండి నూలు చేనేత సహకార సంఘాలకు మార్కెటు ధరలకన్నా తక్కువ రేటు చొప్పున సరఫరా చేయుటకు ఏర్పాట్లు చేయబడ్డాయి. వివిధ రాష్ట్రాలకు తగ్గింపు రేట్లు చొప్పున నూలు కేటాయించేందుకు భారత ప్రభుత్వం ఒక పథకాన్ని రూపొందించినట్లు తెలుస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం నూలు అవసరాలను వెంటనే వారికి తెలియపరిచింది. ఏ క్షణంలోనైనా కేటాయింపులు అందవచ్చునని ఆశించబడుతున్నది.

4. రాష్ట్ర సంస్థల ద్వారా గాని, సబ్సిడైన ధరలకు పరిశ్రమకు అవసరమైన తదితర ముఖ్యమైన వస్తువుల సరఫరాకు కూడా ఏర్పాట్లు చేయబడ్డాయి.

5. ప్రాథమిక సహకార సంఘాలనుండి ఆప్‌కో ఒక ప్రత్యేక సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. 30-9-1979 తో అంతమైన త్రైమాసిక కాలంలో రూ. 5.5 కోట్ల విలువగల నిల్వలను సేకరించింది. 1979 డిసెంబరు లోగా మరో రూ. 8.5 కోట్ల విలువ చేసే నిల్వలను సేకరిస్తుంది.

6. రాష్ట్రంలో అనావృష్టి పరిస్థితి నెలకొని ఉన్న కారణంగా కేంద్ర ప్రభుత్వం నుండి రూ. 6 కోట్ల మేరకు సహాయాన్ని కోరుతూ ఒక ప్రతిపాదన పంపడం జరిగింది. అది ఆమోదించబడిన పిదప నేత పనివారల సహకార సంఘాలకు అదనపు నిర్వహణ మూలధనం ఏర్పాటు చేయబడుతుంది. దీనివల్ల సభ్యులకే కాకుండా సహకార రంగం వెలుపల నేత పనివారలకు కూడ ప్రయోజనం ఉంటుంది. గిరాకీలేని కాలమంతా చేనేత వస్త్రాల అమ్మకాలపై 10 శాతం రిబేటును అనుమతించడమే కాకుండా ప్రాథమిక నేత పనివారల సహకార సంఘాల వాటాలలో పెట్టుబడి పెట్టాలని కూడా ప్రతిపాదించబడింది.

11-10 a. m.

శ్రీ కొరటాల సత్యనారాయణ:— అధ్యక్షా, ప్రభుత్వం ఈ సంవత్సరం గత సంవత్సరం ఇవ్వవలసిన రిబేటు బకాయి 80 లక్షల రూపాయలు ఇవ్వవలసి వుంది. మూడున్నర కోట్ల రూపాయల విలువ గల గడ్డను కొంటామని ప్రభుత్వం చెప్పింది. అయిదు రోజులు రిబేటు ఇచ్చినా అది ఎక్కువగా విడుదల కాలేదు ఇంకా ఎక్కువ రిబేటు ఇస్తే కాని విడుదల కాని పరిస్థితులు వున్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన తరువాత పది రోజులైనా ఇంతవరకు ఆర్డరు రాలేదు. సెంట్రల్ బ్యాంక్ షెడ్యూల్డ్ బ్యాంకులు హామీపై అప్పులు ఇచ్చే ఏర్పాటు చేయాలి.

శ్రీ సి. చాన్:— కరువు నివారణ పథకం క్రింద చేనేత పని వారికి సహాయం చేయటానికి 6 కోట్ల రూపాయలు అందవచ్చని ఆశిస్తున్నాము. మేర్ కాపిటల్ వర్కింగ్ కాపిటల్‌గా వారికి ఇచ్చి బ్యాంకుల ద్వారా కొంత అప్పు తెచ్చుకోటానికి వుపయోగంగా వుండేటట్లు ఆలోచిస్తున్నాము. అది ఆఫ్ సీజన్ అయిదు నెలలు సహాయకారిగా వుంటుంది. రిబేటు విషయంలో కేంద్రప్రభుత్వం అంతా ఇచ్చారని చెప్పారు. అది నిజం కాదు. ఇంకా 80 లక్షలు కేంద్రం నుండి రావలసివుంది. దానితో రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇవ్వవలసింది చేర్చి త్వరలో ఇది పరిష్కారం చేయటానికి ప్రయత్నిస్తామని మనవిచేస్తున్నాను.

re: (7) Allotment of Toddy Shops to the Societies.

శ్రీ గొతు లచ్చన్న :— అధ్యక్షా, టాపర్స్ సమస్యపై ఇదివరలో శాసన సభలో తర్జనభర్జనలు జరిగిన సంగతి తమకు తెలిసినదే. 54-55 లో ఆంధ్ర దేశంలో, 56-58 లో తెలంగాణాలో టాపర్స్ సత్యాగ్రహం చేసిన సంగతి కూడా తమకు తెలుసు. అనాడు అధికారంలో వున్న కాంగ్రెసుపార్టీ అయితే నేమి, కేంద్రప్రభుత్వం అయితే నేమి టాపర్స్ యొక్క వృత్తిని పునరుద్ధరించ టానికి చర్యలు తీసుకొంటామని చెప్పడమే గాక, టాపర్స్ సాంఘిక ఆర్థికాభి వృద్ధిని గురించి మధ్య దళారీల ప్రతిబంధకం లేకుండా కల్లు వ్యాపారం సహకార సంఘాల ద్వారా టాపర్స్ కోఆపరేటివ్ సొసైటీలు ఏర్పాటు చేసి వారి సాంఘిక ఆర్థికాభివృద్ధిని సాధిస్తామని ఎన్నికల ప్రణాళికలో ప్రకటించడమే గాక ప్రతి పటా, ప్రతి సందర్భంలోనూ ప్రభుత్వం అది తన విధానంగా తెలుపుతూ వచ్చి ది. వెగళరావుగారి టైమ్‌లో కాసి, ఇప్పుడు కాని గీసుకొవే వాడికే చెట్టు అనే నినాదం ఇచ్చారు. అది మా పాలసి అని ప్రకటించారు. కాని ఆ పాలసిపై జరగుతున్న ప్రచారం చూస్తే టాపర్స్‌ను సరాసరి స్వర్గలోకంలోకి ఎంపేట్లుగా వుందని ప్రజలు భావిస్తున్నారు. ఎన్ని సొసైటీలను ఇంతవరకూ రిజిష్టరు చేశారని చూస్తే నాకు తెలిసినంతవరకూ రాష్ట్రంలో 18 వేల సొసైటీలను రిజిష్టరు చేశారు. రానురాను ఏదో ఒక నెపంతో, ఎవరో ఒకరు తప్పు చేశారనే కారణంతో సొసైటిని రద్దుచేయడం, దుకాణాన్ని వేలం వేయడం చేస్తున్నారు. మధ్య దళారీలను పోగొడతామని పదే పదే ప్రకటనలు చేస్తున్న ప్రభుత్వం చిన్న చిన్న దుకాణందార్లను గ్రూపులుగా చేసి చిన్న చిన్న దళారుల నుండి తప్పించటానికి బెంగుళూరు నుండి, బొంబాయి నుండి, మద్రాసు నుండి, కేరళ నుండి కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టగల మధ్య దళారులను దిగుమతి చేసి వేలం పెట్టారు. అందులో ప్రభుత్వానికి వాటాలు, కోటాలు వున్నాయని చెప్పటానికి నా దగ్గర ఆధారాలు లేవు. వున్నాయో లేవో మంత్రిగారే చెప్పాలి. నా దగ్గర ఆధారాలు లేవు. గత జులైలో 6 వ తేదీన ఎక్సైజ్ మంత్రిగారికి, 7 వ తేదీన ముఖ్యమంత్రిగారికి ఆంధ్రప్రదేశ్ గీత పారిశ్రామికుల సహకార సంఘం తరపున మెమొరాండం ఇచ్చాము. 9 వ తేదీ ప్రమాణం జరిపారు. రెవెన్యూ డిపార్టుమెంటు వారు, ఎక్సైజ్ కమీషనర్, మంత్రిగారు, టాపర్స్ కోఆపరేటివ్ సొసైటి ప్రదేశ్ సంఘం ప్రతినిధులను రమ్మన్నారు. ఎమ్.ఎల్.సీలను పిలిచారు. కొన్ని సూత్రాలను ఒప్పుకోవడం జరిగింది. ముసిసిపాలిటి, ఇండస్ట్రియల్ ఏరియా ప్రాంతాలు తప్ప ఎక్కడ సొసైటి అడిగినా ఇస్తామని, అక్కడ అమ్ముకోటానికి అవకాశం ఇస్తామని ఒప్పుకున్నారు. కాని అది ఇండస్ట్రియల్ ఏరియా, మునిసిపల్ ఏరియా, ప్రాజెక్టు ఏరియానే కాకుండా అర్బన్ ఏరియాకు కూడా ప్రయోగించారు. అక్కడక్కడ సొసైటీలు నడుపుతున్న దుకాణాలను తీసి వేసి వేలం పెట్టటానికి నోటీసు ఇచ్చారు. 28 సెప్టెంబరు సాయంత్రం 5 గంటలకు మేము మునిసిపల్, ఇండస్ట్రియల్ ఏరియాలో రిజిష్టరు అయిన దుకాణాలు ఎందుకు ఆక్షన్ అని అడిగినప్పుడు కాని వేలం పాటలు ఆగిపోవాలని ప్రకటన చేయడం, మెమొ జారీ చేయడం మాకు తెలుసు, ఇండస్ట్రియల్ ఏరియాలలో గత సంవత్సరం ఇస్తామన్నారు. ఈ సంవత్సరం

ఇవ్వము అని అంటున్నారు. మునిసిపాలిటీలకు 8 కిలోమీటర్ల దూరంలో వున్న గీత పారిశ్రామికులందరూ పాపాత్ములు అని లెక్క వేసి అక్కడ వేలం వేస్తాము కాని దుకాణాలకు ఇవ్వము అని అన్నారు. ఒప్పుకున్న దానిని ఈ విధంగా మాటిమాటికి ఉల్లంఘించి గత సంవత్సరం ఇస్యూ చేసిన జి.ఓ.ను ఈ సంవత్సరం రద్దు చేయడం వల్ల వారికి తప్పనిసరిగా సత్యాగ్రహం చేయవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది. ఇప్పుడు అయిదు సెంటర్సులో సత్యాగ్రహాలు జరుగుతున్నాయి. వేలం పాటలను ఆపించడానికి వారు శాంతియుతంగా సత్యాగ్రహం చేస్తుంటే అరెస్టులు చేయడం, దూరంగా ఎక్కడో విడిచిపెట్టటం, పోలీసు స్టేషన్‌లో పెట్టటం, మంచి నీరు కూడ ఇవ్వక పోవడం, చేస్తున్నారు. ఇప్పటికైనా వదుకొంటామని చెప్పడం లేదు. కేరళ వ్యాపారానికి కాకినాడ కంట్రాక్టు ఇచ్చారు. దీనిని అరికట్టించటానికి అందోళన చేయక తప్పటం లేదు. వారి మొండను చెప్పుకోటానికి ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వవలసి వున్నా ఆది వీలు లేక 329 క్రింద అవకాశం ఇచ్చారు. ఈనాడు ఆస్తి పాస్తి లేని గీత పారిశ్రామికుడు కట్టే పన్ను మరొకరు కట్టటడం లేదని మనవిచేస్తున్నాను చెట్టు పన్ను 8 రూపాయలు, లైసెన్స్ 8 రూపాయలు, 100 నుండి 150 రూపాయల వరకూ కొట్టు పన్ను సంవత్సరానికి కనీసం చెట్టుకు 180 రూపాయలు కడుతున్నారు 80 చెట్లు తీసుకుంటాడు. వారు పడుతున్న అవస్థను అర్థం చేసుకోవాలి, ఇది చాలా సీరియస్ మేటర్. ఇప్పటికైనా ఈ కల్లు వ్యాపారాన్ని కల్లు గీసుకొనేవాడికి అప్పగించటానికి ఇంత కడుపు మంట ఎందుకని అడుగుతున్నాను. మూడు తరాల నుండి ఈ వ్యాపారం చేసుకొంటున్న కుటుంబం నుంచిగారిది. వారి బాధలు, కష్టాలూ అందరి కంటె ఎక్కువగా వారికి తెలుసు. మీరు తెలిసినవారు. నాకు బాగా తెలుసును అని చెప్పి ఉన్న వారిని మిస్‌లీడ్ చేయడానికి ప్రయత్నం చేయడం మంచిది కాదు. శాసనసభలో మెజారిటి వున్నదని యిక్కడ తప్పించుకున్నా దేముడి దగ్గిర తప్పించుకోలేరని మనవి చేస్తూ నెలవు తీసుకుంటున్నాను.

11.20 a.m. శ్రీ పి.జనార్దన రెడ్డి :—అధ్యక్షా, మేము ఎడ్జర్న్‌మెంటు కోరి అసెంబ్లీ జరుగకుండా చూడాలని మేము అనుకున్నాము. సీరియస్ ప్రాబ్లం. సైకం లేకుండా అన్నెంపున్నెం తెలియని మా నాయకులు 329 క్రింద యాక్సెప్ట్ చేశారు. దున్నేవాడికే భూమి గీసే వాడికే చెట్టు అని పెద్ద స్లోగన్స్ పెట్టారు ఇందిరా గాంధీగారు. కాని యిక్కడ మాత్రం మా వూరికి డి సైదారాదాదుకు కల్లు పంపిస్తున్నారు. పెట్టలో కాంట్రాక్టర్సును బోపించడానికి 120 మైళ్ల నుండి లారీలలో కల్లు తీసుకొని వస్తున్నారు. గీతవని వారికి పని లేకుండా చేస్తున్నారు. ఇంత అన్యాయం చేస్తూ కాంట్రాక్టర్సుపరంగా యీ ప్రభుత్వం పడుస్తూ వుంటే యీ అసెంబ్లీలో వుండి కాళ్ళకుటకు మేము ఏమి చేయలేక పోతున్నామని చింతిస్తున్నాము. మళ్ళీ గాలి ఏమీ చేయలేదు. ముఖ్య మంత్రి గారికి మనవి చేస్తున్నాను. ఈ [illegible] వని చూసిన వెంటనే పెట్టండి మీ ఎలక్షను చంద్రా మండి ఇన్ని లక్షలు ఎవరు [illegible] ఎక్కడ నిలబడుతున్నారో మాకు తెలియదు. మేమంతా ఇక్కడ [illegible] అయితే చేస్తాము. వీళ్ళకోసం [illegible]

శ్రీ పి. గంగారెడ్డి:— అధ్యక్షా, తెలుగు స్టేటుమెంటు తీసుకురాలేదు. ఇంగ్లీషులో చదవడానికి దయచేసి పర్మిషను యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ పి. గంగారెడ్డి,తమస్టేటుమెంటును యింగ్లీషులో చదవడం ఆరంభించిరి

శ్రీ డి. చిన్నమల్లయ్య (ఇందుర్తి):— అధ్యక్షా, ఇంగ్లీషులో చదివితే ఏమిటి లాభం. తెలుగులో చెప్పించండి.

శ్రీ పి. గంగారెడ్డి:— నాకు వచ్చిన తెలుగులో చెప్పుమంటే చెబుతాను. అధ్యక్షా, పోయిన సంవత్సరం ప్రభుత్వం ఏదైతే పాలసీ నిర్ణయం చేసిందో దాని ప్రకారము మునిసిపల్ ఏరియా, ప్రాజక్టు ఏరియా, యిండస్ట్రియల్ ఏరియాతప్ప ఎక్కడైనా సొసైటీలు చెట్లు ఈ డిస్టెన్స్‌లో వుంటే యిచ్చేదానికి ఏమేధంవుందని ప్రకటించాము. తరువాత చాల రిప్రజంటేషన్సు వచ్చాయి దాని మీద కొన్ని రిలాక్సేషన్సు యిచ్చి కొన్ని కేసులు మునిసిపల్ గాని, యిండస్ట్రియల్ ప్రాజక్టు ఏరియాలో గాని యివ్వాలని పోయిన సంవత్సరం కొరకు యిచ్చాము. ఈ పాలసీ ఏదైతే నిర్ణయం చేశామో ఎక్సయిజ్ యియర్ కొరకు నిర్ణయం చేస్తాం. అయితే రాబోయే సంవత్సరం 79-80 కొరకు ఏదైతే పాలసీ నిర్ణయం చేశామో దానిలో మునిసిపల్ ఏరియా, యిండస్ట్రియల్ ఏరియా, యిరిగేషన్ ఏరియాతప్ప మిగతా అన్ని చోట్ల టి. ఎఫ్. టి. లు గాని టి. సి. ఎఫ్. లు గాని యిచ్చే అవకాశం వుందని నిర్ణయం చేశాము అర్బన్ ఏరియా అని పెద్దలు లచ్చన్న గారు చెప్పారు. అర్బన్ ఏరియా అనే దాని విషయములో క్లుప్తంగా యినస్ట్రక్షన్సు పంపి 1-4-79 రోజు మునిసిపల్ ఏరియా క్రింద వస్తాయని ఏవైతే ప్రకటన చేశారో అవి తప్ప మిగతా షాప్స్ అన్ని సొసైటీస్‌కు యివ్వవలసిందిగా ఆదేశం యిచ్చాము. లచ్చన్నగారు చెప్పినట్లువారి రిప్రజెంటేషను పైన ముఖ్యమంత్రిగారు ఆదేశం ఇచ్చి వారి సాదక బాధలు క్లుప్తంగా మాట్లాడమన్నారు. దాని విషయమై మీటింగ్ ఏర్పాటుచేసి వారి ప్రతినిధులతో దీర్ఘంగా మాట్లాడిన తరువాత ఎంత వరకు అయితే ప్రభుత్వానికి వీలుంటుందో అంతవరకు చేయగలుగుతామని అని అన్నీ ఒప్పుకున్నాము. వారికి ఏమేమి సౌకర్యాలు యిచ్చామో చెబుతాను. ఒకటి, ఏదైతే రెంటల్‌గా వుందో దానిని ఎక్కువ చేయకుండా అదే రెంటల్‌మీద రెన్యూ చేస్తామని చెప్పాము. పద్ధతి ప్రకారముగా ప్రతి సంవత్సరం 5 పర్సంట్ ఎన్‌హెన్స్ చేసేది వుంది. ఆ ఎన్‌హేన్స్‌మెంటు రాబోయే సంవత్సరము చేయమని నిర్ణయము తీసుకున్నాము. రెండవది, ఒక నెల రెంటల్ డిపాజిటుగా ఇచ్చే రూలు వుండేది, వారికి డబ్బు బాధ వుండె పెద్ద ఎత్తున ఇటరెస్టుకు డబ్బు తెచ్చి బాధ పడుతున్నారని లోన్సు యిచ్చి వారినుండి యింటరెస్టు తీసుకొనే అవసరమైతేటువంటి ప్రొసీజరు పెట్టేదాన్ని యీ డిపాజిటును సగము తగ్గించాము. మూడవది, లైసెన్స్ ప్రతి సంవత్సరము రెన్యూవల్ అంటే ఎన్నో బాధలు అవుతున్నాయి మూడు సంవత్సరముల కొరకు రెన్యూవల్ చేయాలని నిర్ణయంచేసి ఆదేశాలు యిచ్చాము. టి. సి. ఎఫ్. టి. ఎఫ్. టి ల చెట్లు యింత దూరం వుంటేనే యిస్తాం అన్నాము. యిప్పుడు చెట్లు తక్కువ అయి

పోతున్నాయి గాబట్టి ఆ డిస్టెన్స్‌లో దొరకడం లేదు వారికి న్యాయం జరగడం లేదు అంటే 16 కి. మీ. ల డిస్టెన్స్ వున్నచానిని 82 కి. మీ. చేశాము. 5 కి.మీటర్లు వున్న డిస్టెన్స్‌ను 12 కి.మీటర్లు పెంచి చెట్లు వుంటే యివ్వాలని నిర్ణయం తీసుకున్నాము. ఎక్కడైతే టి ఎస్‌లో మెజారిటి గ్రూప్‌గా వున్నవారు మైనారిటి గ్రూప్‌ను చేర్చుకోక ఎలిజిబుల్ వున్న టాపర్సును దూర వుంచితే వారికి సొసైటీలు కలుగ జేయాలని టి ఎఫ్. టి. లు యివ్వాలని నిర్ణయం చేశాము. లచ్చన్నగారు పెద్ద మహాసభ పెట్టి దానికి ముఖ్యమంత్రిగారిని ఆహ్వానించారు. అందులో నేనుకూడ వుంటిని. ముఖ్యమంత్రిగారు స్పాట్ మీద ఒక ప్రకటన చేశారు. టీ.సి.ఎఫ్.టి.ఎఫ్.టి లకు ఏవైతే చెట్టు పన్నువుందో అట్టి ప్రభుత్వ భూముల్లో వున్నప్పుడు ఆ చెట్లకు సగం పన్ను తీసేస్తామని చెప్పారు. దాని గురించి ఆర్డర్సు యిచ్చాము. టాపర్సుకు ప్రొఫెషనల్ పెజార్డ్సు వుంటాయిని చెప్పేరు ఫండు క్రియేట్ చేసి దాని విషయములో ఆదేశాలు యిచ్చి వర్క్‌వుట్ చేస్తున్నాము. మినిమం వేజెస్ యాక్టును లేబరు డిపార్టుమెంటు సరిగా అమలు జరుపుటలేదు అంటే అది కూడ ఎక్సయిజ్ డిపార్టుమెంటు అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నాము. అభ్యారీ క్రింద ఎన్నో కోట్లు తక్కువ అవుతున్నాయని వృత్తి దెబ్బతింటుందనే ఆదుర్దాతో ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్లాంటేషను చేయాలని స్కీమును మంజూరుచేసి అమలులో పెట్టాము పెద్ద పట్టణాలలో టాపర్సు సాధారణంగా వుండరు. వారి పేరు మీద మిడిల్‌మెన్ లాభపడుతున్నారు. ఎలిజబుల్ వారికి లాభాలు దొరకడం లేదు అన్న ఉద్దేశంతో వారికి పెద్ద పట్టణాలలో యివ్వలేక మిగతా అన్నిచోట్ల యివ్వమని చెప్పాము. మిడిల్ మెన్‌ను ఎలిమినేట్ చేయాలని ఆ వృత్తిలో వున్న వారికి లాభాలు చేకూర్చాలని పెద్దలు లచ్చన్నగారికి వున్న ఆదుర్దా మాకు కూడ వుంది వారిని స్వర్గానికి పంపుతామని, నరకానికి పంపుతామని, బ్రమింగి వేస్తామనే శబ్దాలను నేను వాడలేదు లచ్చన్నగారికి వారి పట్ల ఆదుర్దా, బాధ, సానుభూతికంటే మాకుకూడ ఏమి తక్కువ లేదు. Dr. Chenna Reddy has given facilities for tappers and no other man can give more than this without losing revenue. రెవిన్యూ లేకుండా వెనుకబడిన, హరిజన, గిరిజన జాతులకు సహాయం చేయడం ఎట్లా? మీకు తెలుసు, ఎక్సయిజ్ డిపార్టుమెంటు అంటే this is one of the revenue earning departments. As far as I know tappers are very happy and they are really getting benifits except in a few places which the Hon'ble Member may be knowing.

(శ్రీ గౌతు లచ్చన్న:—మంత్రిగారు చెలిచిచ్చిన కన్సెషన్సులో పదిపైసలతో ఒక పైసా వేదవాడి కడుపులోకి వెళ్లే కన్సెషను వుందని చెప్పగలరా? అనేది నా మొదటి ప్రశ్న. అందులో ఏమీ లేదు. క్రిందటి రెంటల్స్ యిప్పుడు ఒప్పుకుంటాం అంటే రెంటల్స్ పెంచుతూ వుంటే సొసైటీలు రద్దు అయిపోతున్నాయి సొసైటీలు నడిచేస్థితి గ్రామాలలో లేదు. బస్తీలలో టాపర్సులేరు గాబట్టి మధ్యదళారీలను పెట్టామంటున్నారు. ఎక్కడయితే కల్లు వ్యాపారంమీద నాలుగు డబ్బులు సంపాదించుకునే అవకాశం వుందో అక్కడ పెద్ద పెద్ద కంట్రాక్టర్లు

పెట్టారు. అందుకని వారిమీద ఎక్కువ దయ. లచ్చన్నలాంటివారు పనికిరారు. గంగారెడ్డిగారికి కల్లుగీతపని వారిమీద దయ వుంది గాబట్టి పగలు రాత్రి పడుకున్నప్పుడు వారి అత్మ వారిలో ప్రవేశిస్తూ వుంటుంది. గాళ్లను ఎలాగ బాగుచేయాలనే తాపత్రయం వాడికి వస్తూ ఉంటుంది. తవన్ని కన్సెషన్స్ అని మంత్రిగారు చెప్పారు. అందులో ఒక్క నయాపైస ఆర్థికభారం మాత్రం పెంచేది ఏమీ లేదు మంత్రిగారు మమ్ములనందరిని పిలిపించారు. 9-7-1979 వ తేదీన ఒక మునిసిపాలిటి, ఇండస్ట్రీయల్ ఏరియా తప్ప ఎక్కడ సొసైటీ అడిగితే అక్కడ ఇస్తాము, 15వ తేదీనుంచి నేను జిల్లాలుఅన్ని తిరిగి సొసైటీలను రిజిస్టరు చేయిస్తాను, నేను అలాట్‌మెంటు ఇస్తాను అని చెప్పారు. ఆ విషయం వారు ఇప్పుడు చదివి కూడా చెప్పారు కొత్త సొసైటీల సమస్య లేదు, కొత్త టి.ఎఫ్.టిల సమస్య లేదు, పాతవి రద్దు చేయిస్తామనే మాట చెప్పకుండా రద్దు చేయడం జరిగి పోతున్నది. మీరు ఎన్ని మాటలు చెప్పినా, ఈ కల్లు గీతవారు అందరూ సంతోషంగా ఉంటే లచ్చన్న జైలుకు వెళ్లమంటే వెళ్ళేవాడు ఒక్కడూ ఉండడు. అవసరమైతే మంత్రిగారు మమ్ములను జైలుకు పంపించినా అభ్యంతరం లేదు. ఈ సమస్య పరిష్కారం కావాలి. అత్యవసరంగా మాకు చేతనైన ప్రయత్నం మేము చేయకతప్పదని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ డి. చిన్నమల్లయ్య:—ఈ గీత పనివారి యెడల చాలా దయ ఉందని మంత్రి గారు చెప్పారు. వారికి ఎంత దయ ఉందో కనిపిస్తూనే ఉంది. టి.ఎస్.టి. ఇచ్చినచోట టి.ఎఫ్.టి. ఇస్తామన్నారు. ఆర్డరు వేసామని చెప్పారు. కరీంనగర్ జిల్లాలలో సిరిసిల్ల తాలూకాలోని గంజివల్లి, వెంకటాపురం గ్రామాలలో టి.ఎస్.టి ఉండగా వారికి అన్యాయం జరుగుతుందని టి.ఎఫ్.టి. అడిగితే వారిని కోర్టులకు పంపించారు. కాని దానిమీద ఎటువంటి ఆర్డరు వేయలేదు. గీతపనివారికి చాలా సహకారం చేసామని అంటున్నారు. కాబట్టి హ్రాజ్‌లు బంద్‌చేసి బ్రాందీ షాపులకు లైసెన్సు ఇస్తున్నట్లుగా లైసెన్సు ఇచ్చే పద్ధతిని ప్రవేశపెట్టినట్లయితే బాగుంటుందని మనవిచేస్తున్నాను. ఒక గ్రామంలో ఒక వైపు సారా దుకాణం ఇంకొక వైపు కల్లు, మరొక వైపు బ్రాందీ షాపులు పెట్టి వారి వృత్తిని కృంగదీస్తున్నారు. కాబట్టి మంత్రిగారు ఈ విషయంలో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి. గంగారెడ్డి:— వారి సలహా ప్రకారం నన్ను పోయి చర్య తీసుకోమని అన్నారు. ఈ చర్చ క్యాబినెట్‌లో వచ్చినప్పుడు సెక్రటరీగారు ఏమన్నారంటే ఎప్పెలేట్ అథారిటి గవర్నమెంటు, మనమే పోతే ఎక్కడయినా అన్యాయం జరిగితే అప్పీల్ చేసుకునే అధికారం ఉండదు కనుక కలెక్టర్సుకు అధికారం ఇవ్వాలని అన్నారు. అది వారికి లాభం అవుతుందని అలాగ చేసాము.

BUSINESS OF THE HOUSE

శ్రీ జి. లచ్చన్న :— అధ్యక్షా, తాలూరు తాలూకా గిరిజన ప్రాంతంలో 11-30 a. m.
సహకార రంగంలో జూట్ ఫ్యాక్టరీ పెట్టడానికి వెంగళరావుగారి ప్రభుత్వంలో నిర్ణయం జరిగింది. దానిప్రకారం 20-10-1978న ఒక సొసైటీ రిజిస్టరు

చేయడం జరిగింది. దీనికి, కేంద్ర ప్రభుత్వం వారు 15 లక్షల రూపాయలు షేర్ కాపిటల్ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం 25 లక్షలు ఇచ్చింది. దానికి ప్రాంతీయ అభివృద్ధి కమిటీవారు 10 లక్షలు ఇచ్చారు. సహకార శాఖామాత్యులు 90 లక్షలు కేటాయించారు. ఈ విధంగా దీనికి 2,55,48,37 రూపాయల షేర్ ధనం ఏర్పడింది. స్థల సేకరణ గురించి నిర్ణయం జరిగింది. దానిని గురించి నోటీసులు జారీ చేసారు. కాని ఇంతవరకు పని ప్రారంభం కాలేదు. ఈ ఆలోచన 1978 లో ప్రారంభం అయింది. ఇప్పుడు 1979 వ సంవత్సరం పూర్తి అవుతుంది. అందులో ఏదో మోసం జరుగుతున్నదని జిల్లా ప్రజలలో అనుమానం కలుగుతున్నది. అక్కడ ఎక్కువ శ్రద్ధ తీసుకొని పని చేసిన శ్రీ అప్పారావు రెడ్డిగారు నిరసన వ్రతం ప్రారంభిస్తామని నోటీసు ఇచ్చారు. దానితో అక్కడ ఒక ప్రమాదకరమైన పరిస్థితి వస్తుంది కనుక ప్రభుత్వం దానిని గురించి వారిని పిలిపించి కష్టసుఖాలు ఆలోచించి ఎప్పుడు పని ప్రారంభిస్తారో ప్రకటించాలని మనవిచేస్తున్నాను.

శ్రీమతి ఎమ్. స్వరాజ్యం :— అధ్యక్షా, పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం తాలూకాలోని చించినాడ గ్రామంలో జరుగుతున్న భీభత్సం గురించి నేను నోటీసు ఇచ్చాను. అది ఏమైనదో మాకు తెలియలేదు. అక్కడ చాలా ఘోరాలు జరుగుతున్నాయి. అక్కడ ఆడవారిని మంచినీళ్లకు పోసియడం లేదు. పొయ్యిల పిడకుండలు పెట్టనివ్వడం లేదు, వెంటబడి తరుముతున్నారు. గేదెలనుంచి, ఆవులనుంచి పాలు తీసుకోనివ్వడం లేదు. కనీసం పాల బూతుల దగ్గరకు వెళ్లి పాలు తీసుకొని తెచ్చుకోనీయడం లేదు అచ్చటి మునసబ్ గారి అమ్మాయిలు, వారి అనుయాయులు కత్తులు, బళ్లెములు తీసుకొని ప్రదర్శనలు చేస్తున్నారు. ఇది అంతా పోలీసువారి క్యాంపు సమక్షంలో జరుగుతున్నది. ఆడవారు దిక్కుతోచని పరిస్థితిలో తిరుగుతున్నారు. లంకలలో గడ్డి కోసుకోవడానికి పోతే వారి దగ్గర నున్న కొడవళ్లు లాక్కొని కొట్టి పంపిస్తున్నారు. అక్కడ పౌర జీవితం స్తంభించిపోయింది. నేను సెప్టెంబరు 30వ తేదీన అక్కడికి పోయి వచ్చాను. నేను ఈ విషయాలన్ని డిప్యూటీ కలెక్టరుగారి దృష్టికి తీసుకొని వచ్చాను. కాబట్టి వెంటనే అక్కడ భీభత్సాన్ని ఆపే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. అదే విధంగా నా నియోజక వర్గంలో దౌర్జన్యాలు జరుగుతున్నాయి. మాకార్యకర్తలమీద కుట్ర కేసులు పెడుతున్నారు. ఇప్పటికి 800 మంది మార్క్సిస్టు కార్యకర్తలమీద 107,807 క్రింద కేసులు పెట్టారు. నేను ఈ రెండు విషయాలమీద నోటీసు ఇచ్చాను. కాబట్టి హోంమినిస్టరుగారు వీటిని విచారించి మా ప్రాంతంలో మామీద జరుగుతున్నటువంటి దౌర్జన్యాలను ఆపించి, ఆ కేసులను ఎత్తేయాలని మనవి చేస్తున్నాను, అక్కడ మీరు కావాలనుకుంటే సి. బి. ఐ. ని అయినా పెట్టి విచారించండి. ఈ నాడు మేము ఏ కార్యక్రమాలు చేయడానికి వీలులేని పరిస్థితి ఉంది. రానున్న ఎన్నికల దృష్ట్యా మా కార్యకర్తలమీద 107, 807 క్రింద కేసులు పెడుతున్నారు. భూస్వాములు, సెత్తందార్లు దౌర్జన్యాలు చేస్తున్నారు. అయినా అక్కడ సర్కిల్ ఇనస్పెక్టర్లు, సబ్ ఇనస్పెక్టర్లు అంతా

కలసి లించాలు తిని మా కార్యకర్తలను జైళ్లలోకి నెడుతున్నారు. చించినాడలో ఆడవారిని నానాభీభత్సం చేస్తున్నారు. కాబట్టి ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో జోక్యం కలుగజేసుకోవాలని మనవిచేస్తున్నాను. ఆడవారిని ఏడిపించే సర్కారుగా ఈ సర్కారు ఉండకూడదని తమద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—అధ్యక్షా, శాసనసభ సమావేశం వ్యవధిని పొడిగించమని మేము అడిగి ఉన్నాము. సైము పొడిగించి మధ్యాహ్నం ఏర్పాటు చేసారు. అందులో ముఖ్యమైన విషయం ఒకటి ఉంది. అది ప్రీడం ఆఫ్ ప్రెస్‌కు సంబంధించి. ఈనాడు అవే దిన పత్రికకు ఇచ్చే అడ్వర్ సైజు మెంట్సు విషయంలో ప్రభుత్వం పాజిక వైఖరిని అవలంభిస్తున్నది. అఫిషియల్ లైనును, పార్టీలైనును సరిగా సమర్థించడం లేదనే దృష్టితో ఆ పత్రికకు అడ్వర్ సైజు మెంట్సు ఇవ్వడం లేదనేదానికి మా దగ్గర బలమైన కారణాలు ఉన్నాయి. ఈ పేపరు కున్నంత సర్కులేషను మరే పత్రికకు ఈనాడు లేదు. అది కూడా ఈ రాజధానినుంచి వెలువడుచున్నది. వానికి అడ్వర్ సైజు మెంట్సు ఇవ్వడం న్యాయం. ఆ విధంగా ఇవ్వకుండా పత్రికల నోరు నొక్కి ఈ పద్ధతిలో నడవ డానికి ప్రయత్నం చేస్తే బాగుండదు, అది ధర్మం కాదు. దానిని గురించి దయతో ఆలోచించమని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. లచ్చన్న :—దానిని గురించి నోటీసు ఇచ్చినతరువాత మీతో సంప్రదిస్తే పరిశీలనలో ఉందని అన్నారు. ఇది ఏమి అయిందో చెప్పలేదు. ప్రెస్ అనేది ప్రజాస్వామ్యంలో చాలా ప్రధానమైనది. దీనిని గురించి ప్రభుత్వం ఎందుకు ఇంత కఠినంగా ఉంది. ఇది చాలా సీరియస్ మాటర్. కాబట్టి దీనిని డిస్‌కస్ చేయడానికి కనీసం 10 నిముషములు అయినా ఇవ్వాలని కోరుతున్నాను.

మిస్టరు స్పీకరు :—సైము లేదండి. 11.40 a. m.

శ్రీ పి. సుందరయ్య :—అడ్వర్ సైజుమెంట్సు కాకుండా మంత్రిగారు ఎక్కడికైనా వెళ్లి కాంగ్రెస్ ఐ పార్టీ వ్యవహారాలు చూస్తూ ఉంటే దానికి అనుమతిగా కొంతమంది నల్లజెండాలు చూపిస్తే అది పత్రికలలో ప్రచురిస్తే ఆ మంత్రిగారిని బలపరచేవారు వెళ్లి ఆ పత్రికలమీద దాడి చేయడం, జాగ్రత్త అని బెదిరించటం జరుగుతున్నది. ఆ రకంగా వార్తలు ఎందుకు వేస్తున్నారని టెలిఫోన్సు చేసి పత్రికలవారిని బెదిరిస్తున్నారు. ముఖ్యమంత్రిగారు బహిరంగ సభలోమాట్లాడుతూ ఈనాడు పత్రికవారికి మూడు ఎడిషన్సు పెట్టుటకు డబ్బు ఎక్కడినుంచి వచ్చిందని బెదిరించారు. అంటేపత్రికా స్వాతంత్ర్యం, డెమోక్రసి ఏ రకంగా ఉంటుందని అడుగుతున్నాను. మీరు 1½ రోజులు డిస్కషనుకు ఇవ్వడంవల్ల వీటన్నింటిని చర్చించడానికి అవకాశం లేకుండా పోయింది. మా పత్రికాఆఫీసు మీదదాడి చేయడం సహజమైపోయింది. పత్రికల మీద దాడిచేసి తాము చెప్పినట్లుచేయాలని బహిరంగ సభలలో బెదిరింపులు చేస్తూ ఉంటే పత్రికా స్వాతంత్ర్యం ఎక్కడుంటుంది? కాబట్టి దీనిని గురించి తగిన చర్య తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

(శ్రీ ఎం. వెంకయ్య నాయుడు:— అధ్యక్షా, శ్రీ భాట్టం శ్రీరామమూర్తి గారు చెప్పారు. ఇది ఈనాడు పేపరుయొక్క నోరు నొక్కివేయడమేనని మనవి చేస్తున్నాను. మా హక్కులే కాకుండా రాష్ట్రంలో ఉన్న ప్రజాస్వామికుల హక్కులను కూడా రక్షించ లసిన బాధ్యత శాసనసభకు ఉంది. 'ఈనాడు' పేపరుమీదకు వచ్చింది. రేపు ఏ పత్రికమీదకైనా వస్తుంది. గవర్నమెంటుతో సంబంధమున్నటువంటి కంపెనీలు ఇచ్చే అడ్వర్ టైజుమెంట్సు అన్ని కూడా ఇన్ఫర్మేషను పబ్లిసిటీ డిపార్టుమెంటు ద్వారా పోవాలని, డబ్బులు మాత్రం ఆ కంపెనీలు చెల్లించాలని ఒక జి. ఒ. ఇన్యూ చేసారు. అది జి. ఒ. ఎమ్. ఎస్. నెం. 572 జనరల్ అడ్మినిస్ట్రేషన్, డేటెడ్ 10-8-1978లో ఇస్యూ చేశారు. అది బ్లాక్ జి. ఒ. ప్రభుత్వం ఈ జి. ఒ.ను విత్ డ్రా చేసుకోవాలి. రేపు రాబోయే ఎలక్షన్సులో ఫండ్సును స్క్వీజ్ చేయడం కోసం, ఆ విధంగా పేపర్సును బ్లాక్ మెయిల్ చేయడం కోసం, రాజకీయ ప్రయోజనాల కోసం అధికారంలో ఉన్న కాంగ్రెస్-ఐ పార్టీ ఈ జి. ఒ.ను తీసుకొని వచ్చింది. కాబట్టి ఈ జి. ఒను విత్ డ్రా చేయాలని మేము మీ ద్వారా డిమాండు చేస్తున్నాము.

శ్రీ పి. సుబ్బయ్య:—ఏ పత్రిక అయినా స్వేచ్ఛగా వేసుకొనడానికి హక్కు ఉంది. మనం పత్రికలకు స్వేచ్ఛ ఉన్నదని అంటాము కదా. కాని కక్ష సాధించే విధంగా జి. ఒ.ను ఇస్యూ చేసారు. అడ్వర్ టైజుమెంట్సు లేకపోతే ఏ పేపరు అయినా నడుస్తుందా నడవదు. కాబట్టి ప్రభుత్వం దానిని గురించి ఒక విధానం రూపొందించాలి. ఒక పేపరుకు అడ్వర్ టైజుమెంట్సు ఇచ్చేప్పుడు దాని సర్క్యులేషన్ పరిశీలన కాని మరొక విధానం ద్వారా కాని ఇవ్వాలి. అలాగ చేయకుండా ఉండి జి. ఒలను ఇచ్చి బ్లాక్ లిస్టులో ఎవరినైనా చేర్చవచ్చు కదా. కాబట్టి అన్ని పత్రికలకు సమదృష్టితో స్వేచ్ఛ ఇవ్వాలి. ప్రభుత్వం ఆ విధంగా ముందుకు రావాలని డిమాండు చేస్తున్నాను.

మిస్టర్ స్పీకరు:— ఈ విషయం ఎజెండాలో లేదు.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :— మేము 829 క్రింద మోషను ఇచ్చాము. అది ఎందుకు ఎడ్మిట్ కాలేదు చెప్పండి.

మిస్టర్ స్పీకరు:— ఎక్కువ ఎజెండా ఉండంవల్ల నేను అడ్మిట్ చేయలేదు.

శ్రీ యస్. జైపాల్ రెడ్డి:— ఇది ఎలా చేయకుండా మిగిలినవి ఎలా చేయడం బాగుండదు.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి:—మేము చెప్పవలసింది చెప్పాము దానిని నోటు చేసుకొని సాయంత్రం చీఫ్ మినిస్టరుగారు సమాధానం ఇచ్చేప్పుడు చెప్పమనండి.

(చాలా మంది గౌరవ సభ్యులు లేచి ఒకేసారి మాట్లాడిరి.)

శ్రీ సిహెచ్. పరశురామ నాయుడు:— అధ్యక్షా, నేను నిన్న ఒక ముఖ్యమైన విషయం రైజు చేసినాను. అది ఆలస్యము కావలసిన ప్రాబ్లెమ్ కాదు. దాని మీద తమరు ఎనౌన్సమెంటు చేస్తామన్నారు?—

శ్రీ సిహెచ్. శ్యామలరావు:— అపలు ప్రతిపక్షనాయకులు ఎవరు? ఉన్నారా? లేరా? అది ఇంపార్టెంటు విషయము కదా?

మిష్టర్ స్పీకర్:— నేను ఎనౌన్సమెంటు చెస్తానని చెప్పాను. ఈ వేళ మధ్యాహ్నం చేస్తాను.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :— మీరు ఈ విషయంలో ఈ వేళ ఎనౌన్సు చేస్తామన్నారు. అటువంటి ఎనౌన్సమెంట్సు ఉంటే అవి ఎజెండా ప్రారంభించే ముందు చేయాలి.

మిష్టర్ స్పీకర్:—కాదు. బిజినెస్ అయిపోయిన తరువాత.

శ్రీ ఎస్. జైపాలరెడ్డి:— మనకు అదే కన్వీన్షన్ —

మిష్టర్ స్పీకర్:— ఈ వేళ మధ్యాహ్నం అయ్యే లోపల ఎనౌన్సు చేస్తానని చెప్పాను. మీరు ఎందుకు తొందర పడతారు?

శ్రీ వి.రంగారావు (బందరు):—దాని ఉపయోగము ఏమిటి?

Sri S. Jaipal Reddy:— Sir, we want to know to what party we belong. We want to know as Members of this House as to who belong to which party.

Mr. Speaker:—I am going to announce it before the end of the Session.

PAPERS LAID ON THE TABLE.

Report of A.P.P.S.-Commission, 1976-77

Sri P. Ganga Reddy (Minister for Excise) : —Sir, with your kind permission and on behalf of the Chief Minister,I beg to lay on the Table of the House, a copy of the Report of the Andhra Pradesh Public Service Commission for the period from 1st April 1976 to 31st March 1977 together with a copy of memorandum thereon.

Amendments to A.P.P.S.Commission Regulations, 1968

Sri P. Ganga Reddy : —Sir on behalf of the Chief Minister and with your kind permission, I beg to lay on the Table of the House a copy of the Amendments issued to the Andhra Prebesh Public Service Commission Regulations 1963 under the Proviso to Clause (3) of article 320 of the Constitution of India and published in the notification issued in G.O.Ms. No. 363 ,A (Ser A) Department dated 7-5-1979 in compliance with the requirments of clause (5) of article 320 of the Constitution of India.

Amendments to A. P. P. S. Commission regulations 1963.

Sri P. Ganga Reddy: —Sir on behalf the Chief Minister and with your kind permission I beg to lay on the Table of the House a copy of the amendments issued to the A.P.P. Service Commission regulations 1962 under the proviso to Clause 3 of article 320 of the Constitution of India and published in the notification issued in G.O. Ms. No, 363, G-A.,(Ser-A)Department, dated 7-5-1976, in compliance with the requirments of clause (5) of article 320 of the Constitution of India.

Amendments to A.P.P.S.Commission regulations 1963 in G.O Ms. No: 400.date 22-5-79.

Sri P.Ganga Reddy:— Sir, with your kind permission, and on behalf of the Chief Minister, I beg to lay on the Table of the House, a copy of the ammendments issued to the A.P.P. Service Commission regulatiocs 1963, under the proviso to clause (3) of article 320 of the Constitution of India and published in the notification issued in G.O Ms. No. 400, G.A.(ser-A) Department, dated 22-5-1979, in compliance with the requirments of clause 5 of article 320 of the Constitution of India.

Mr. Speaker: —Papers laid.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:—అధ్యక్షా, ఇప్పుడు రెండు విషయాలు ఉన్నాయి. ఒకటి ఆ రూలింగు ఎనౌన్స్‌మెంటు తమరు ముందుగా ఇవ్వాలని. రెండు నేను, మా పార్టీ సభ్యులు ఏడు మంది కలిసి ఒక చాల ముఖ్యమైన విషయం గురించి 329 ఇచ్చాము అది శాంతిభద్రతలకు సంబంధించినది. ఒక యిద్దరు వ్యక్తులు నెల్లూరు జిల్లా చీటిపాలెం గ్రామంలో కరిఆవుల మోహన్, కరి ఆవుల శ్రీనివాసులు అనే ఇద్దరు వ్యక్తులను పగటిపూట బరిసెలు, కత్తులు గొడ్డళ్లు పట్టుకొనివెళ్లి దారుణంగా హాలాహలో పొడిచి చంపేశారు, ఉదయం 10 గంటల ప్రాంతాలలో; ఆ మర్డర్లు జరిగితే ఆ ఇన్సిడెంటు గురించి కిందఉన్న పోలీసు అధికారులు వెంటనే తీసుకోవలసిన చర్యలు తీసుకోకుండా, అసలు ఎవరైతే ఈ మర్డర్లకు వెనుక ఉన్నారో వారిమీద చర్య తీసుకోకుండా ఉన్నారు. అధికార పక్షముచే పోత్సహించబడిన కొంతమంది వ్యక్తులు దీని వెనుక ఉన్నారు. మరి ఇది చాల ముఖ్యమైన విషయం. మీరు ఎన్నో విషయాలకు అవకాశం ఇచ్చారు మరి దీనికి అవకాశం ఇవ్వలేదు. ఇందిరా కాంగ్రెస్ నాయకులు కటారి వెంకృష్ణయ్య అనే వ్యక్తి ఈ మర్డర్లకు మూలకారణమైన వ్యక్తి కు రిదారుడు అయి ఉంటే ఈ ఇష్యూని పొలిటికలైజ్ చేసి తమ పార్టీవ్యక్తి కాబట్టి ఆయనను వదిలి పెట్టి మిగతా విషయాలలో పోలీసు బ్రూటాలిటీ అవుతోంది.

మిస్టర్ స్పీకర్:—నేను మీకు పర్మిషను ఇవ్వలేదు.

శ్రీ యం. వెంకయ్య నాయుడు:— తమ దృష్టికి తెస్తున్నాను. ఐదు మంది అరెస్టు అయితే కూడా ఎసంబ్లీలో చర్చ జరిగింది. కాని ఇప్పుడు ఇద్దరు వ్యక్తులను దారుణంగా పొడచి వేస్తే దీనిని ఎలా చేయరు? తమరు తప్పని సరిగా దీనిని ఎలా చేయాలి.

(Interruptions)

ముఖ్యమైన విషయాలు కూడా శాసనసభలో మమ్మల్ని చెప్పుకోనివ్వకపోతే ఎట్లా?

Mr. Speaker:— It is not as if it is not important. But the time is short.

Sri M. Venkayya Naidu— : What else is more important ?...

(Interruptions)

Mr. Speaker :— Whatever you may say will not go on record because you are speaking without my permission.

Sri Ch. Shyamala Rao (Cheepurupalli) :— Sir, he is dictating terms to the Chair.

Sri S. Jaipal Reddy :— This is the last day and unattended questions must be attended to. In regard to the murders that Mr. Venkayya Naidu referred to, I put a short notice question 10 days back; it was disallowed. Then I had tabled a notice under Rule 329. It appears you made it a policy not to allow any questions whatsoever on individual murders or rapes. What are the criteria governing the formulation of this policy. The Speaker must enlighten. The House has a right to know as to what exactly are considerations for your giving a blanket direction to the office in this regard. It only shows....

(Interruptions)

Mr. Speaker :— We have gone to the next item. 11.50 a.m.

Sri S. Jaipal Reddy:—Mr. Ganga Reddy is laying the papers after a delay of 3 years - we are not bothered about it. The point is this ...

(Interruptions)

Mr. Speaker:—The Minister concerned will lay the papers on the Table.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు:—లా అండ్ ఆర్డర్ గురించి వేరేవారు నోటీసు ఇస్తే కన్సిడర్ చేస్తున్నారు. Unless you are governed by certain rules, the same procedure will be followed. We want also the Chair to follow rules.

Sri S. Jaipal Reddy:— The Chair has given a blanket direction not to allow questions relating to individual murders. under what rules?

Mr. Speaker:— Because they are not of public importance.

Sri S. Jaipal Reddy:— Why? what is the consideration? The Speake has to explain to us.

(శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు:— ఒక శాసనసభ్యుడిగా నేను ఇచ్చిన నోటీసు తమరు రూల్సుకు విరుద్ధంగా డిజెలవ్ చేశారు కాబట్టి, రాష్ట్రప్రభుత్వం వత్తిడి చేసి ఇలాంటి ప్రశ్న శాసనసభలో రాకుండా చేసింది కాబట్టి నా అసమ్మతి తెలియచేస్తూ నేను ఈ సభ నుంచి వాక్ అవుట్ చేస్తున్నాను.

(శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు వాక్ అవుట్ చేసిరి.)

Mr. Speaker :— The Minister concerned will lay the papers on Table.

Sri P. Ganga Reddy.- On behalf of Minister for Cooperation. I lay on the Table a copy in each of the following notifications with which certain amendments to the Andhra Pradesh Cooperative Societies Rules have been made, as required under sub-section (2) of section 130 of the Andhra Pradesh Cooperative Societies Act, 1964.

Sl. No.	Reference to the G.O- and date with which the Notification has been published in the Andhra pradesh Gazette.	Reference to the Gazette and date
1.	G.O.Ms. No.57, Food and Agriculture (Coop-IV) Department. dated 6-2-1979.	Published in Rules Supplement. to Part-II of the Andhra Pradesh Gazette issue No.7, dated 15-2-1979.
2.	G.O.Ms.No.382, Food and Agriculture (Coop-IV) Department, dated 15-6-1979.	Published in Rules Supplement to Part -II of the Andhra Pradesh Gazette issue No.25,dated 5-7-1979.
3.	G.O.Ms.No.383, Food and Agriculture (Coop-IV) Department, dated 15-6-1979.	Published in Rules Supplement to Part-II of the Andhra Pradesh Gazette issue No. 27, dated 26-7-1979.

On behalf of Minister for Panchayati Raj, I lay on the Table copy in each of the following notifications with which certain rules were repealed and certain amendments to the rules were published in the Andhra Pradesh Gazette as required under sub-section (2) of section 69 of the Andhra Pradesh Panchayat Samithis and Zill Parishads Act, 1959.

Sl. No	Reference to the G. O and date with which the notification has been published in the Andhra Pradesh Gazette	Reference to the Gazette and date.
	(1)	(2)
1.	G.O.Ms.No.196, Panchayati Raj (Sam-I) dated, 6-3-1979.	Published at page 195 of Part-I of Andhra Pradesh Gazette, issue No. 14, dated 5-4-1979.

(1)	(2)
G.O.Ms.No.611, Panchayati Raj(Sam-I) Dated, 18-6-1979.	Published at pages 596-597 of Andhra Pradesh Gazette Part-I issue No. 32, dated 9-8-1979.

On behalf of Minister for Panchayati Raj, I lay on the Table a copy of the notification issued in G.O.Ms.No.620, Panchayati Raj (Sam.I) Department, dated 21-6-1979, and published at pages 310-322 of the Rules supplement to Part -II of the Andhra Pradesh Gazette issue No.26 dated, 19-7-1979, as required under sub- section (5) of section 217 of the Andhra Pradesh Gram panchayats Act, 1964.

On behalf of Minister for Municipal Administration and Endowments, I lay on the Table a copy of the amendments to the Andhra Pradesh Municipalities (Conduct of Elections) Rules, 1965 issued in G. O.Ms. No, 628, .MA., dated the 31st May, 1979 and published in the Rules supplement to Part-I Extraordinary issue No. 4 of the Andhra Pradesh Gazette, dated the 4th June, 1979, as required under sub-section (2) of section 327 of Andhra Pradesh Municipalities Act 1965.

I beg to lay on the Table a copy of the notification containing amedment to the Andhra Pradesh State Legislature (Provision of Accommodation)rules 1974 issued in G.O. Ms.No.80, Legislature (Hostels) Department, dated29-8-1979 as required under sub-section 3 of section 13 of the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications Act,1953

On behalf of, Minister for Tourism, Women and Child Welfare I lay on the Table a copy of the State Administration Report on the Department of Public Libraries for the year 1977-78 as required under section 8 (e) of the Andhra Pradesh Public Libraries Act,1960.

On behalf of Minister for Tourism, Women and Child Welfare I lay on the Table a copy of G.O.Ms. No. 1161 Education, dated 6-12-1978, as required under section 25 (3) of the Andhra Pradesh Public Libraries Act, 1960.

On behalf of Minister for Education I re-lay on the Table a copy in each of the follwing notifications issued under section3(1)of the Andhra Pradesh Official Language Act,1966 and as laid down in section 8 (2) of the said Act.

1. G.O.Ms.No..466, G.A. (OL.I) Department. dated 1-7-1977.
2. G.O.Ms.No.482, G.A. (OL.I) Department, dated 11-7 1977.

On behalf of Minister for Education I lay on the Table a copy of G.O.Ms. No.514, G.A. (OL.I) Department dated 26-7-1977 issued under section 3 (1) of the Andhra Pradesh Official Language Act, 1966 and as laid down in section 8 (2) of the said Act.

On behalf Minister for Labour I lay on the Table a copy of the notification adding HMT Limited Complex at Hyderabad to the first schedule to the Act and issued with G.O.Ms No.444, L.E.&.E.T Department dated 2-7-1979 as required under clause (3) of section 40 of the Industrial Disputes Act, 1947.

Mr. Speaker :—Papers laid on the Table.

GOVERNENT BILLS.

The Andhra Pradesh Open Places (Prevention of Disfigurement) Bill 1979.

Sri M.M. Hashim: Sir, I move for leave to introduce the Andhra Pradesh Open Places (Prevention of Disfigurement) Bill 1979.

Mr. Speaker;—Motion moved.

(Pause)

Mr. Speaker:—The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Open Places (Prevention of Disfigurement) Bill, 1979."

The motion was adopted and the Bill introduced.

The Andhra Pradesh Exercise (Amendment) Bill, 1978

(L.A. Bill No 28 of 1978)

Sri P. Ganga Reddy:—Sir, I beg to move for the continuance of the Andhra Pradesh Exercise (Amendment) Bill, 1979 (L.A. Bill No. 28 of 1978).

Mr. Speaker:—Motion moved.

(Pause)

Mr. Speaker:—The question is:

"That leave be granted for the continuance of the Andhra Pradesh Exercise (Amendment) Bill, 1978 (L.A Bill No 28 of 1978.)"

The motion was adopted

MOTION

re: EXTENSION IN THE TERMS OF THE FINANCIAL COMMITTEES.

Sri S. Jaipal Reddy:—I beg to move:

"That the terms of the three Financial Committees, viz., Public Acounts Committee, Public Undertakings Committee and Estimates Committee be continued till the the end of March, 1980."

Mr. Speaker:—Motion moved.

(Pause)

Mr. Speaker:—The question is:

"That the terms of the three Financial Committees, viz., Public Accounts Committee, Public Undertakings Committee and Estimates Committee be continued till the end of March 1980."

The Motion was adopted.

POINT OF INFORMATION
re: Position of the Parties in the House.

Sri S. Jaipal Reddy:—I don't want to be misunderstood, but the point is this- we have submitted our list. Yesterday some names were given from the Congress (I) and you were good enough to make a prompt announcement during the so called zero hour and we also submitted the list. I would like to know as to who belongs to which party and as to what party has what strength. Why does the office or the Chair require time until evening. Normally these announcements are made during this time (12 Noon) only.

Mr. Speaker:— I said I would announce before evening. If you do not have patience what am I to do?

Sri S. Jaipal Reddy:— I waited enough. Your office did not have the courtesy to reply to the communication of our President, Sri Babul Reddy.

Mr. Speaker:—You have not written to me anything. I will take cognisance of what you write. I will not take cognisance if somebody else writes.

Sri S. Jaipal Reddy:—He is the President of our party.

Mr. Speaker:—He is an honourable gentleman. But I am not bound to write to him. You did not write to me; if you had written I would have given a reply.

Sri S. Jaipal Reddy:—Then you could have replied that so and so should write to you. But you deliberately chose not to reply.

Mr. Speaker:—You are casting aspersions on the Speaker.

Sri S. Jaipal Reddy:—I am compelled.

Mr. Speaker:—If you take that attitude I will also be compelled to take some other attitude.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి:—ఇప్పుడు పి. ఎన్. సి. రిపోర్టు రెండున్నర సంవత్సరాల తరువాత పెట్టారు. ఇది ఏప్రిల్ 76 నుంచి 31 మార్చి 77 వరకు సంబంధించిన రిపోర్టు. రెండు సంవత్సరాల ఎనిమిది మాసాలు అయిన తరువాత ఇప్పుడు పెడుతున్నారు. ఇంత కాలం తరువాత పెడితే ఎట్లా ? ఇంత కాలం ప్రభుత్వం నిద్రపోతే దానిని మస్కుల్ని భరించమంటే ఎట్లా? ఎందుకు డిలే అయింది, మంత్రి ఇక్కడ ఉన్నారు, ఆయనను జవాబు చెప్పమనండి. జవాబు చెప్పడంలో కూడా నిద్రపోతాం అంటే మేము ఏమీ అనలేము. దీర్ఘనిద్ర పోవచ్చు

(శ్రీ సిహెచ్. శ్యామలరావు:—అధ్యక్షా, తమరు అపోజిషన్ నాయకులు ఎవరో అనౌన్స్ చేస్తామన్నారు, సంతోషమే. దానితో బాటు నాకు ఇంకో డౌటు, అయోమయంగా ఉంది. రాజ్ వర్గం ఎవరు? చరణ్ వర్గం ఎవరు? స్వరణ్ వర్గం ఏవరు? కరణ్ వర్గం ఎవరు? ఈ వర్గాలు కూడా కొంచెం మాకు తెలియజేస్తే మాకు ఈ కన్ఫ్యూషన్ పోతుంది కాబట్టి ఆ వర్గాలు కూడా తెలియ జేయవలసిందిగా కోరుతున్నాను. ఈ వర్గాలు మాకు ఏమీ అర్థం కావడం లేదు.

మిస్టర్ స్పీకర్:—అన్ని వర్గాలు మీకు తెలుస్తాయిలెండి.

(శ్రీ యం. వెంకయ్యనాయుడు :— కాంగ్రెసువాళ్లకు ఇంకొకళ్లను
12-00 noon విమర్శించే అధికారంలేదు. ఎన్నో కాంగ్రెసులువున్నాయి. ఇందిరా కాంగ్రెస్, పాత కాంగ్రెస్, ఉత్కళ కాంగ్రెస్, కేరళలో కాంగ్రెస్.....

(ఇంటరప్షన్స్)

(శ్రీ పి. గంగారెడ్డి:— అధ్యక్షా, నాదొక సబ్మిషన్. ఎజెండా ప్రకారం మళ్లీ 4 గంటలకు సమావేశమవుంది. మొదటి ఐటమ్ అరగంటకంటే ఎక్కువ పట్టదు. రెండవది నాన్—కాంట్రవర్షియల్. అది బిజినెస్ కాగానే తీసుకుంటే ఇళ్లకి వెళ్లే సభ్యులు వున్నారు.

(శ్రీ యం వెంకయ్యనాయుడు:—నో బిల్స్.

(శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి:—నో బిల్స్.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:—శ్రీరామమూర్తిగారూ, తమరు ఈవినింగ్ మూవ్ చేయండి, ఇప్పుడు డిబేట్ కంటిన్యూ కానివ్వండి.

(శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తి:— అలాగే.

మిస్టర్ స్పీకర్:—డిబేట్ కంప్లీట్ చేసిన తరువాత సాయంత్రం మినిస్టర్ గారు రిప్లయి యిస్తారు.

DICUSSION ON THE DROUGHT SITUATION

(శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :— అధ్యక్షా, ఇటీవల దాదాపు దశాబ్దం పై కాలంలో ఏనాడూ మనం ఎదుర్కొనటువంటి దుర్భిక్ష పరిస్థితిని ఈనాడు ఎదుర్కొంటున్నాము. అటువంటిది ఈవేళ అక్టోబరు నెలలో సమావేశమైనామంటే ఈ సమావేశం ఎందుకు పిలిచారో కూడా మాకు అర్థం కావడం లేదు. కనీసం ఒక నెలరోజుల ముందైనా ఈ సమావేశం జరిపివుంటే ప్రభుత్వాధికారులు సూచించిన సహాయక చర్యలతోపాటు ప్రజా ప్రతినిధుల అభిప్రాయాలు, నిర్మాణాత్మకమైన సూచనలుకూడ తీసుకొని చివరిగా దానికి ఒక రూపం ఇస్తే బాగుండేది. అందులోకూడా ఒకరోజు సంతాపం క్రిందపోయింది. ఈ రెండురోజుల చర్చ అనేది కేవలం మొక్కుబడి తీర్చుకొనడానికి జరుగుతుందే తప్ప నిజంగా ఈ ప్రభుత్వానికి దుర్భిక్ష పరిస్థితిపై శాసనసభ్యుల అభిప్రాయాలను తీసుకోవాలనే ఉద్దేశంతో జరుగుతున్నట్లు కనపడడంలేదు ఇక రెండవ విషయం ప్రభుత్వంవారు మాకు ఒకవివరణ ఇచ్చారు. ఇందులో కృష్ణాజిల్లాలో మాగాణిప్రాంతంలో ఈ దుర్భిక్షం మూలాన

ఎటువంటి నష్టమూ జరగలేదని ఇందులో సూచించడం చాలా శోచనీయమైన విషయం. ఇందులో కొన్ని పొరపాట్లగురించి నిన్న గౌరవసభ్యులు పాలడుగు వెంకటరావుగారు చెప్పారు. మా కృష్ణాజిల్లాకు సంబంధించినంతవరకు దీనివల్ల చాలా అపకారం జరిగిందని మనవి చేస్తున్నాను. ఎందుకంటే సెప్టెంబరు 20వ తారీఖువరకుకూడా దాదాపుగా కొన్ని వేలఎకరాలలో, కైకలూరులో కానివ్వండి, ఇందరులో కానివ్వండి, దివితాలూకాలో కానివ్వండి. అసలు నాట్లు పెట్టనటువంటి పరిస్థితి వుండింది. ఆ సెప్టెంబరు నెలాఖరులో అది ఊడ్చి.... రేపు పండడం అనేది ఎంతవరకు రైతులకు గిట్టుబాటు అవుతుందనేది మీకు తెలియని విషయం కాదు. ఎప్పుడో 120 ఏళ్లనాడు కాలువలు త్రవ్వితే, 8 అడుగులనుంచి 5 అడుగుల లోతు కాలువలు పూడిపోతే దానిలోనంచి చారెడు మట్టితీసి ఒడ్డున వేసినటువంటి ప్రభుత్వంలేదు. గత 10 సంవత్సరాలలో నీటి తీరువగాని, భూమిశిస్తుగాని నాలుగురెట్లు పెంచారు. కాని ఈ కాలువల మరమ్మత్తుగురించి మాత్రం ఏ విధమైన చర్యలు తీసుకోలేదు. నేను మనవి చేసేది ఏమంటే కనీసం రేపు వచ్చే వేసవికాలంలో అయినా పనికి ఆహారం పథకం క్రిందఈ పూడికలు తీయించకపోతే, మళ్లీ ఇటువంటి సమస్యలు వస్తే రైతాంగం అష్టకష్టాలకు గురయ్యే పరిస్థితి వుంది. దానికితోడు ఈ సంవత్సరం లేట్ ప్లాంటేషన్ మూలాన కృష్ణా జిల్లాలో వరి పైరు విపరీతంగా దోమకాటుకు గురయ్యే ప్రమాదం వుంది దోమ విపరీతంగా వుంది. పైరు దెబ్బతినే పరిస్థితివుంది. మూడుసంవత్సరాలక్రితం ఇదే పరిస్థితివచ్చి ఎకరానికి నాలుగు బస్తాలు, మూడు బస్తాలు మాత్రమే పంట పండేటటువంటి పరిస్థితిని ఈ సందర్భంలో ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. కాబట్టి ప్రభుత్వం వెంటనే ఈ దోమకాటును నివారించడానికి రైతాంగానికి సబ్సిడిపై తక్కువ రేట్లపై దానికి కావలసిన క్రిమి సంహారక మందులు అందజేయాలని మీకు మనవి చేస్తున్నాను. రెండవ విషయం ఏమిటంటే రాయలసీమ కరువుప్రాంతం. అక్కడ వర్షాభావం ఎప్పుడూ వుండివుంటుంది అని మనం వింటూ వచ్చాం. కాని మాగాణి జిల్లాలలో మాత్రం ఇటువంటిపరిస్థితిని మాకు ఊహా వచ్చిన తరువాత మేము ఎప్పుడూ కూడా చూడలేదు. దాదాపు రైతాంగం, ప్రత్యేకించి కృష్ణా జిల్లాలో గత సంవత్సరాల నుంచి వరుసగా తుఫానులు వచ్చాయి. నిరుడు అధిక వర్షాలు వచ్చాయి. తరువాత మళ్లీ ఒక తుఫాను వచ్చింది. ఈ విధంగా నష్టపడుతూ వుండగా ఈ సంవత్సరం ఎన్నడూ కనీ వినీ ఎరుగని దుర్భిక్షం రావడం జరిగింది. రైతాంగం పశువులను ఎంతతక్కువ రేట్లకు అమ్ముకొంటున్నారో చెప్పడానికి వీలు లేదు. ఎ త విపరీతంగ అమ్మేస్తున్నారో చెప్పడానికి వీలులేదు. మళ్ళీ ఒక సంవత్సరం పోయేప్పటికి ఈ దుర్భిక్ష పరిస్థితి పోయినా, ఈ కరువుపోయినా పశువులకుకూడా కరువు వచ్చే పరిస్థితి ఈనాడు వుంది. త్రాగడానికి మంచినీళ్లు లేవు. సెప్టెంబరు 20వ తారీఖువరకు ప్రభుత్వం ఇచ్చిన ఈ వివరణలో సహాయక చర్యలు చేసాం, పశుగ్రాసానికి అన్ని లక్షల రూపాయలు కేటాయించాం అన్నారు. ఒక్క వరిగడ్డి మోపుకూడా కృష్ణాజిల్లాలో సెప్టెంబరు 20వ తారీఖునాటికి రైతాంగానికి పంచిపెట్టిన పరిస్థితి లేదని నేను మనవి చేస్తున్నాను. మా జిల్లాలో ఈ విధంగా దారుణమైన పరిస్థితులు వుంటే మా జిల్లాలో బాధ్యత కలిగినటువంటి మంత్రిగారు ఊరేగింపులు పెట్టుకొని, సన్మానాలు చేయించు

కోవడం వలిటో ప్రజలు చాలా బాధపడడం జరిగిందని నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. పార్లమెంట్ టికెట్ కోసం దాఖలుచేసినవారో, ప్రత్యేకంగా మంత్రిగారికి కాంట్రాక్టర్లతో వున్నటువంటి అవినాభావ సంబంధాలో, వాళ్ళు లారీలమీద జనాన్ని తీసుకువచ్చి చేస్తే, ఇది ప్రజల అభిమానం అని అనుకొంటే పొరపాటని మనవిచేస్తున్నాను. ఈవేళ వున్నటువంటి విపత్కర పరిస్థితి ఏమిటి? ఈ వేళ ఎరువు పాయింటాలకు వెళ్లి ఆ పాయింటాలలో ఏ రైతులు ఏ ఇబ్బందులు పడుతున్నారు, రైతాంగం ఏ ఇబ్బందులు పడుతున్నారు, కూలీలు ఏ ఇబ్బందులు పడుతున్నారు, ఈ విషయాలను తెలుసుకొని దానిపై కావలసిన చర్యలు తీసుకొనడానికి బదులు, రోమ్ నగరం తగలడిపోతోంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించుకుంటూ వున్నట్లుగా మా జిల్లా మంత్రిగారు ఇటువంటి కార్యక్రమానికి పూనుకోవడంవల్ల మా జిల్లాలో అనేకమంది బాధ పడ్డారు.

Sri H. Sathyanarayana (Adoni):—I would like to bring focus on two or three points. There has been a good lot of spade-work done by the officers and also a number of Ministers, top officials including the Commissioner for Drought and also Mr. Seethapathi have visited our area. We have given our ideas and identified certain works to be taken. These works, are of a permanent nature. My fear is that since the rains have set in, people might think that there is no drought now. But the fact is that though the rains have set in, there have been no sowings at all for the first crop in our area, i.e., red soils and even if there were some sowings of groundnut and other crops, they have withered away. These rains may not help but they may help us for drinking water purposes. The transplantation was late and the yield is less. There is great need for the officers and the engineers to go ahead with
12-10 p. m. the works which have been identified.

In my area, two lift irrigation schemes have been estimated and they are ready for grounding. If these two schemes are taken up, about 40000 to 50000 acres will come under irrigation. A part from these schemes, certain small check dams and percolation tanks may also be taken up. Instead of the rain water unnecessarily flowing into nallas, it can be stored in these tanks. When the Revenue Minister came to our area I have mentioned about the balancing reservoirs. During these one or two months there have been a number of branches in Karnataka area and if only we had these reservoirs, we would have had water for irrigation and we would have tided over the present difficulty. I am very much interested in these balancing reservoirs and the Hon'ble Chief Minister and the Revenue Minister are also aware of the importance of these schemes. I very respectfully urge that the schemes that have been already identified may be taken up immediately and not be dropped because the rains have set in.

శ్రీ కె.గోవిందరావు:—అధ్యక్షా, ప్రభుత్వం చేస్తున్నటువంటి ఈ నివారణ చర్యలకు ఒక శాస్త్రీయమైన ఆలోచనగాని, విధానం గాని చేపట్టినట్లుగా కన బడడం లేదు. ఉదాహరణకు విశాఖపట్టణం జిల్లా తీసుకోండి. ఆ జిల్లాకు అత్యవసర సహాయక చర్యల కోసం 50 లక్షల రూపాయలు యివ్వడం జరిగింది. అయితే విశాఖపట్టణం జిల్లాలో ఏమి జరిగింది అనేటటువంటి యిందులో చెప్పిన మాటకొంతవరకు వాస్తవ మే. మొట్టమొదట వచ్చిన వర్షాలవల్ల నాట్లు పడిన మాట నిజమే. అది మెట్ట భూములలో గాని మొత్తం టార్నిప్స్లాంటేషన్ జరిగింది. అది కూడ కాస్ట్ అంతా దెబ్బతినిపోయింది. కొంత భాగం నాట్లు వేయకుండానే ఉండి పోయింది. ప్రభుత్వం యిచ్చిన దానిలో పర్సంటేజ్ ఆఫ్ క్రాప్ ఏరియా లాస్ట్—డ్రై—91.32 పర్సంట్, వెట్ 88.35 పర్సంట్ అని లెక్కలు యివ్వడం జరిగింది. ఇంత నష్టం ఉండగా —ప్రభుత్వం మిగతా జిల్లాలలో పోల్చి చూసినప్పుడు చాల తక్కువ యిచ్చి, అంతకన్న తక్కువ పర్సంటేజీ ఆఫ్ క్రాప్ ఏరియా లాస్ట్ ఉన్నటువంటి జిల్లాల కన్న తక్కువగా ఎమౌంటు ఎందుకు యిచ్చినది అనేది నాకేమి అర్థం కావడం లేదు.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ:—బైట వెయ్యిమంది లేడీస్ ధర్నా చేస్తున్నారు, వారి డిమాండ్ గురించి ఏమైనా చెపుతారా?

మిష్టర్ స్పీకర్:—ఇక్కడ ఉండే డిమాండ్ సంగతి కానియండి. అది తరువాత చూద్దాము.

శ్రీ కె. గోవిందరావు:—ఈ విధంగా తక్కువ కేటాయింపు ఏ కారణం వల్ల జరిగింది. దీనికి ఏమైనా సైంటిఫిక్ బేసిస్ వున్నదా లేదా అనేది ఆలోచించాలి. మనకు యిచ్చిన లేబుల్‌లో 422 లక్షల రూపాయలు పంపకం చేశాము అని చెప్పాను. ఎలా పంపకం చేశారు? జిల్లాలవారీగా మొత్తం ఎంత ఎమౌంట్ కేటాయింపు చేసినది అనేది స్పష్టమైన పద్ధతిలో యివ్వకుండా కన్‌ఫీనియంట్‌గా వదలివేశారు, నా దగ్గర ఆ ఫిగర్స్ ఉన్నాయి. శ్రీకాకుళం—రు 25 లక్షలు, విశాఖపట్టణం రు.50 లక్షలు, విజయనగరం రు.47 లక్షలు, తూర్పు గోదావరిజిల్లా రు.75 లక్షలు, పశ్చిమ గోదావరి జిల్లా రు.75 లక్షలు, కృష్ణా రు.75 లక్షలు, గుంటూరు రు. 75 లక్షలు, దీనికి బేసిస్ ఏమి లేదా? ఏకారణం చేత ఈ రకంగా ఆర్బిట్రరిగా ఏది తోస్తే అది చేస్తున్నారో దానికి బేసిస్ ఏదైనా ఉన్నదో లేదో ప్రభుత్వం యింతవరకు స్పష్టంగా కారణం చెప్పడం లేదు. గవర్నమెంట్ యిచ్చిన లెక్కలలో వ్యవసాయం పరికారం లెక్క వేసుకొని డెఫినిట్ వున్నదని వర్క్ అవుట్ చేసి మిగతా ప్రాక్టికల్ సమస్యలు ఏవి కూడ తీసుకోకుండా ఒక విధంగాకళ్ళు మూసుకొని ఈ రకమైన లెక్కలు వేశారేమో వాకు తెలియదు. ఎనెక్సర్—పేజ్ 21 లో తాలూకా లిస్ట్ యిచ్చారు. నేను చాల ఆశ్చర్య పోయాను, ఈ లెక్కలు చూచిన తరువాత 0 నుంచి 10 పర్సంట్ డెఫిసిట్ విశాఖపట్టణం జిల్లా. వర్స్ట్ ఎఫెక్టెడ్ ఏరియాస్‌లో విశాఖపట్టణం ఒకటి. భీమునిపట్టణం టు 10 పర్సంట్. ఎలమంచిలి—యిది కూడ చాల

బాడ్‌గా ఎఫెక్ట్ అయింది. 26 టు 50 పర్సంట్ అని వార్సారు. కానిఅదేపేజీలో తూర్పుగోదావరి జిల్లాలో ఉన్న రామచంద్రాపురం తాలూకా, తాడేపల్లి గూడెం, తణుకు, భీమవరం డెల్టాప్రాంతాలు, కంపారిటివ్‌గా బాగా ఉన్నటువంటి ప్రాంతాలు అన్నిటిని ఎబౌ 50 పర్సంట్ డెఫిసిట్‌గా చూపించి ఈ రకమైన కేటాయింపులు చేశారేమోనని అరుకోవలసి వస్తున్నది. ఇది ఆర్బిట్రరీ మెథడ్. ఇది సరైనదికాదు. కామన్ సెన్సెతో ఆలోచించినప్పుడు వెనుకబడిన ప్రాంతాలకు తక్కువ యిచ్చి అడ్వాన్స్ అయిన ప్రాంతాలకు తక్కువ యివ్వడం ఏ మాత్రం సబబుగా లేదనే, సైంటిఫిక్ అప్రోచ్‌లుక్ లేకుండా చేశారని మనవి చేస్తున్నాను. ఇప్పటికైనా ఈ స్టాటిస్టిక్స్ చాల పొరపాటుగా ఉన్నాయని గుర్తించి విశాఖపట్టణం జిల్లా వెనుకబడిన జిల్లా కాబట్టి ఎక్కువ కేటాయింపులు చేయవలసిన అవసరం వున్నదని మనవి చేస్తున్నాను. ఇన్‌వాల్వ్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ ఎంతవరకు అనేది చూడాలి. ఇటువంటి సమస్యలు వచ్చినప్పుడు ప్రజల యొక్క పాత్ర లేకుండా పోతున్నదని మనకు అనిపిస్తున్నది. స్కీమ్స్, డార్ట్ మనకు చాల తరచుగా వస్తున్నప్పటికి వాటికి సరైన పద్ధతిలో ప్రజల యొక్క కోఆపరేషన్ తీసుకోవడం లేదని మనవి చేస్తున్నాను, డిస్ట్రిక్ట్ రిలీఫ్ కమిటీస్ ఎవో వేశారు. అ డిస్ట్రిక్ట్, తాలూక్ రిలీఫ్ కమిటీస్‌కు యిచ్చిన పని ఏమిటి? వారుఏమి చేస్తున్నారు? వారికి ఉన్నటువంటి ఫంక్షన్స్ ఏమిటి అనేది చూచినట్లయితే కేవలం కలెక్టరు దగ్గరకు శాంక్షన్ అయిన వర్క్స్ ఏమిటో తెలుసుకోడానికి పరిమితి వస్తుంది తప్ప అంతకు మించి దీని ఫంక్షన్ ఏమి కనబడడం లేదు. ప్రజల యొక్క సహకారం తీసుకొనే పద్ధతి కనపడడం లేదు. ప్రభుత్వంరిలీఫ్ వర్క్స్ చేసేటప్పుడు వాటిపైన సరైన చెక్ గాని, సూపర్ విజన్ గాని, శాంక్షన్ చేయడం గాని డిస్ట్రిక్ట్ అండ్ తాలూకా రిలీఫ్ కమిటీస్ యివ్వకపోతే ప్రజల యొక్క సహకారం వస్తుందనుకుంటే ఎట్లా వస్తుందని అడుగుతున్నాను. కేటాయింపు మొత్తం ఏమి అవుతోంది నేటటువంటిది చూస్తే ప్రజలందరిలో ఉన్న అనుమానం ఏమంటే— కరువు వచ్చినా, స్కీమ్స్ వచ్చినా, డబ్బు అంతా ఊరికే పోతున్నది. ఎక్కువ భాగం అనవసరంగా కాంట్రాక్టర్స్ వశం అయిపోతున్నదనేది ప్రజలలో ఉన్న అభిప్రాయం. దానిని రెక్టిఫై చేయడానికి మార్గాలు ఆలోచించాలి. మనం ఒక వర్క్ తీసుకుంటే దానిని కొన్ని కోట్ల రూపాయలు శాంక్షన్ చేస్తున్నాము. శాంక్షన్ చేసినది ప్రజలకు దక్కాలి అనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉన్నదా లేదా? ఉన్నప్పుడు ప్రజలలో కావలసినటువంటి డ్రైవ్ రావాలంటే ప్రజలందరిలో ఉత్సాహంగా ఎవ్వరు ముందుకు రావడానికి సిద్ధంగా ఉన్నారో వారికి ఈ పనులన్ని అప్పజెప్పి, మీ గ్రామంలో ఉన్న పనులు మీరు చేసుకోండి అనే పద్ధతిలో డ్రైవ్ యివ్వకపోయినట్లయితే మనం ఎంత డబ్బు తీసుకువచ్చినా, ఖర్చుపెట్టిన డబ్బు అంతా కాంట్రాక్టర్స్ వశం అయిపోతున్నది. 50 పర్సంట్ వరకు కాంట్రాక్టర్స్ గాని, ఆఫీసర్స్‌గాని పంచుకోవడం అనేది మనం నిత్యం చూస్తున్న విషయం. డిస్ట్రిక్ట్ లెవెల్‌లో, తాలూకా లెవెల్‌లో కమిటీలు స్కీమ్‌ను శాంక్షన్ చేయడమే కాకుండా ఆ పనులను ప్రజలకు అప్పజెప్పి వారు చేస్తున్న పనులకు బిజమాయిషీ వారే బిజమాయిషీ చేసే విధంగా చేసినట్లయితే లిమిటెడ్ సహాయం అయినా ప్రజలకుమట్టడానికి అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్

సిస్టమ్ అంతా చాదాపు ఫెయిల్ అయిపోయింది. ఎక్కడా జరగడంలేదు గ్రామాలలో డిపోలు పెడతామని, పట్టణాలలో కార్డ్స్ పంచుతారని అంటున్నారు. కంట్రోల్డ్ కమొడిటీస్ లేనప్పుడు ఈ ఆ కార్డ్సు యిచ్చి ఉపయోగం ఏమిటి? పంచదార గాని, ఆయిల్స్‌గాని క్లాత్‌గాని యిటువంటివన్నీ కూడా కావలసిన పద్ధతులలో తీసుకువచ్చి ప్రజలకు కావలసిన జీవితావసర వస్తువులు సప్లయి చేయకపోతే ధరలు పెరిగిపోతున్నాయి, చాల తీవ్రమైన నష్టం వస్తున్నది – కాబట్టి పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌ను పకడబ్బందీగా చేయవలెనని కోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి రామారావు (జగ్గయ్యపేట) :— అధ్యక్షా, కరువు గురించి చాల మంది పెద్దలుచెప్పారు, కొంతమంది అంకెల గారడి అన్నారు. అయినా మనకు కావలసింది కరువు నివారణ. పెద్దలు శాశ్వతంగా కరువు నివారణ అనేదానిని రూపొందిస్తే బాగా ఉంటుందని చెప్పారు. కలియుగంలో యిది అసాధ్యం అని అందరికి తెలిసిన విషయమే. కొంతమంది – 67 కోట్ల రూపాయలు నిలవ చేసి పోతే ఈ బొక్కసాన్ని అంతా దుర్వినియోగం చేశారని అభియోగం చేశారు. 25 పర్సంట్ ఎక్సైజ్ కాంట్రాక్టర్సుకు యిచ్చారు. అది జి.ఒ. 80-6-78 వరకు ఉంటే దానినే పెంచడం జరిగింది. 67 కోట్ల రూపాయలు ఈ ప్రభుత్వానికి యిచ్చి పోయాము అని గొప్పలు మెప్పులుగా చెప్పుకోవడం మంచిది కాదని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

(Sri K. Govinda Rao in the Chair.)

అయితే, కేంద్రప్రభుత్వ కమిటీలు జిల్లాలో పర్యటించినప్పుడు, మా జిల్లాలో పర్యటించినప్పుడు కలెక్టరుగారి అధ్యక్షతన మేమందరం కూడా తిరిగి చెప్పాము. ఈ 12-20 p. m.
కరువు గురించి నేను ముఖ్యమంత్రిగారికి 9.8.79 వ తేదీన ఒక మెమొరాండం యిచ్చాను. ఈ నాగార్జునసాగర్ కెనాల్స్ ఏవైతే వున్నాయో, టెయిలెండ్స్‌కు వాటర్ రావడం లేదు, అన్యాయం జరుగుతున్నది, అక్కడ రైతాంగం నష్టపడుతున్నారని మనవిజేశాను. అక్కడ రైతాంగమంతా కరువు పరిస్థితిలో వున్నది. వారి లోన్సు అన్నీ కూడా వాయిదా వెయ్యమని నేను మెమొరాండం యిచ్చాను. ముఖ్యమంత్రిగారు దానికి సమాధానం యిస్తూ—I am in receipt of your letter. dt. 9.8.1979 regarding drought in Jaggaiahpet and Nandigama taluqs and stoppage of collection of Loans from the poor. I have forwarded the same to the Secretary to Govt. Revenue Department for taking necessary action. అన్నారు, ఇది ఇంతవరకూ అమల్లోకిరాలేదు, ఒక ప్రక్కన కరువు లయతాండవం చేస్తున్న విషయంమీకు తెలుసు. ఇలాంటి పరిస్థితుల్లో ఇంటి పేరు కస్తూరి వారు, ఇంట్లో గబ్బిలాల కంపు అన్నట్లుగా తయారైంది కృష్ణాజిల్లా పరిస్థితి. కృష్ణామండంలో బాగా పండుతుందని అనుకుంటారు. 50 పర్సెంట్ కంటే పండలేదని ప్రభుత్వం వారిచ్చిన లెక్కలలోనేవుంది. పేజీ– 19 చూడండి: జగ్గయ్యపేట, నందిగామ తాలూకాలలో నూటికి నూరుపాళ్లు నాట్లుపెట్టని పరిస్థితి వుంది, ప్రభుత్వానికి విన్నవించాము, మనవి జేశాము, విజ్ఞప్తి చేశాము. నాగార్జునసాగర్ జలాలను, మునేరు ఫీడర్ కెనాల్ లోకి తీసుకొచ్చి, మార్గంలో వున్నది

కాబట్టి సాధ్యమైన త త్వరగా ప్రయత్నం చేస్తే అక్కడ 25 వేల ఎకరాలు సాగు అవుతుందని మనవి జేశాను. దాని గురించి పరిశీలన చేస్తా మన్నారు. ప్లాన్సు తయారుజేస్తామన్నారు. ఇంతవరకూ అది జరగలేదు. ఒక ప్రక్కన నీళ్లులేక వాట్లు వెయ్యని పరిస్థితిలో రైతులు యిబ్బందులకు గురి అయివున్న యీ పరిస్థితులలో, చివరకు మెట్టపైర్లు వేసుకుంటామనే స్థితికి వచ్చి, ఇవాళ మాగాణిలో వచ్చుకొన్న వేసుకునే పరిస్థితి వచ్చింది మా ఏరియాలో, అయితే అతి వృష్టివలన మాగాణి జిల్లాలలో వున్న జొన్న పంట కూడా సర్వనాశనమైంది, ఈ రైతాంగానికి కావలసిన వనరులు సత్వరమే చేకూర్చడానికి ప్రయత్నం చెయ్యమని ప్రభుత్వాన్ని ఆర్థిస్తున్నాను.

అధ్యక్షా, ఎన్. ఎఫ్. డి. లోన్స్ మార్జిన్ మనీరిలీజ్ అయి సుమారు ఆరు మాసాలైంది. ఆ బాంక్సుచుట్టూ రైతాంగం తిరుగుతున్నారు. ఇవాల్టివరకూ ఏ బ్యాంక్సు ముందుకు వచ్చి రైతాంగాన్ని ఆదుకునే పరిస్థితి లేదు. ఈ సహకార బ్యాంక్సు ఏమీ సహకరించడం లేదు. వీటిపై ప్రభుత్వం ఏవయినా కొన్ని ఆంక్షలు విధిస్తే బాగుంటుందని నా సూచన.

'కృషితో నాస్తి దుర్భిక్షమ్' అన్నారు. వారు ఎంత కష్టపడి పని చేస్తున్న ప్పటికి, యీ దుర్భిక్షం వలన, ప్రయోజనమేమీ కనిపించడం లేదు. ఇటువంటి పరిస్థితులలో ప్రభుత్వం యుద్ధప్రాతిపదికపై పనులు చెయ్యాలని, కాగితాలపై వుండి పోవడం కాకుండా, ఆయా స్కీమ్సుకు సంబంధించి ఫండ్సు త్వరగా రిలీజ్ చేసి, పనులు మొదలు పెట్టాలని మనవిజేస్తున్నాను. మా జగ్గయ్యపేట, నందిగామ తాలూకాలలో ఇంతవరకూ పెండర్సు పిలవ లేదు. నిన్న మిత్రులు చెప్పారు- డ్రింకింగు వాటర్‌కు సంబంధించి, పైపు వేసినా, పైన ప్లేట్సు బిగించే వారు వేరొకరు కావడంవలన, అవి ప్లేట్సులేకుండా వుండి, చిన్న పిల్లలు రాళ్లు వేస్తూ వున్నారని. పైపు పాడైపోతున్నాయి, నీళ్లు మాత్రం రావడం లేదు. అందువలన, యీ బోర్ వెల్స్ పూర్తి అయ్యేవరకూ మొత్తం అంతా ఒరికే యిచ్చి చేయిస్తే బాగుంటుందని నా సూచన.

అధ్యక్షా, మేము 18వ తేదీన సమావేశమయ్యేప్పటికి వర్షాలు కురవ లేదు. కనీసం త్రాగడానికి కూడా నీళ్లు లేవు. నాగార్జునసాగర్ జలాల నుంచి అక్కడ వున్న చెరువుల్లో, బావుల్లో నీరు నింపమని మేము అడిగాము, అక్కడనుండి కలెక్టరు గారు కూడా వ్రాశారు, కాని, నాగార్జునసాగర్ అధికారులకు మా నందిగామ జగ్గయ్యపేట తాలూకాలపై దయలేదనుకుంటాను. ఈ విషయాలన్నీ ముఖ్యమంత్రిగారికిచ్చిన విజ్ఞాపన పత్రంలో మనవిజేశాను. వీటివలన ప్రాంతీయ తత్వాలు రాకుండా చూడాలి, అధికారులు యీవిధంగా చేస్తున్నారు. వారిపై చర్యలు తీసుకోవాలని మనవిజేశాను. ప్రకృతివలన, భారి వర్షాలవలన, అక్కడ చెరువులు నిండి, ఇప్పుడు త్రాగడానికి లభించినవి. ఇలాంటి అవకతవకలు జరగకుండా సత్వరమే యీ పనులు చేపట్టి, రైతాంగం లోన్సు వాయిదా వేసి, అన్ని లోన్సుకు సంబంధించి వారు కట్టవలసింది వాయిదా వేసి, వారికి ఉపాధి కొరకు, భుక్తి కొరకు మెట్ట పైర్లు వేసుకోడానికి వీలుగా, ప్రభుత్వం ముందుకువచ్చి, రైతులకు అప్పుల రూపేణా సౌకర్యం కల్పించాలని తమద్వారా ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. జనార్దన రెడ్డి:—అధ్యక్షమహాశయా, ఆంధ్ర దేశానికి కరువు కొత్త కాదు; సెక్లోన్స్ కొత్త కాదు. ఐనప్పటికి, యీ ప్రభుత్వం ఎప్పుడూ కరువుకు సంబంధించి కొత్తగానే ప్లాన్స్ ప్రిపేర్ చేయడం జరుగుతుంది. దీనికొక శాశ్వత ప్రణాళిక మనం రూపకల్పన చేయలేకపోవడం చాలా చింతించవలసిన విషయం. తెలంగాణా ప్రాంతంలో రెండు సంవత్సరాలకో, మూడు సంవత్సరాలకో ఒకసారి మేము కరువు చూస్తూ వుంటాము. పోయిన డ్రాట్‌లో కొన్ని పనులు ప్రారంభించడం జరిగింది. కాని, ఆ పనులు, ఆ వెర్క్స్ ఎక్కడికి పోయినవో తెలియదు, అగమ్య గోచరంగా వుంది ఏ జిల్లా పరిషత్తులోను, ఏ డిపార్టుమెంటులోను దొరకవు. ఆ పనులు పూర్తి చేయడానికి సంకల్పించకపోవడం చాలా శోచనీయం. రిపోర్టు ప్రిపేర్ చేశారు; దీనిని అమలులో ఎట్లా చేస్తారో ఏమీ బోధపడడం లేదు. 57 లక్షలమంది నిరుపేద కార్మికులకు, వ్యవసాయ కార్మికులకు పనులు కల్పించాము అన్నారు. ఈ ప్రణాళిక మొత్తం మూడుసార్లు తిరగేశాను. ఈ 57 లక్షల కార్మికులకు పనులు కల్పించింది ఇందులో లేదు. ఎట్లా కల్పిస్తున్నారు? అని అడిగితే—దె ఆర్ సైలెంట్, పనులు కల్పించడానికి ఇందులో డబ్బు లేదు, సోర్సు ఏమిటో చెప్పడం లేదు. అట్లాగే మా తెలంగాణాలో కరువు బావులు అంటారు. అంటే, ఎంత కరువు వచ్చినప్పటికి, ఎన్ని బావులు ఎండి పోయినప్పటికి, ఆ బావిలో మాతం నీరు ఉంటుంది. ఇక్కడ అన్ని బావులూకలిపి 8 లక్షలు, సంఖ్య చూపించారు. మొత్తం బావులు 8 లక్షల వరకు ఉంటే 90244 బావులకు రిపేర్సు చేస్తామని ఇందులో 12-30 p. m.
వ్రాసారు. 8 లక్షలెక్కడ, 90 వేలు ఎక్కడ? డబ్బు అంతా ఎక్కడకు పోతున్నదో తెలియకుండా ఉంది. బావులకు పని చేయడం వల్ల గ్రామాలలో చిన్న కార్మికులకు పని కల్పించవచ్చును. వారి ప్రణాళికలో మెడికల్, హెల్త్ వల్ల పని కల్పించడం సాధ్యం కాదు. గ్రామాలలో పెద్ద పెద్ద బావులున్నాయి. ప్రతి గ్రామంలోను ఉండే చెరువులో పెద్ద బావి త్రవ్వే అలవాటు ఉంది. అందు వల్ల ఎంత కరువు వచ్చినప్పటికి ఆ బావి పనికి వస్తుంది. ప్రజలకు మంచి నీరు కూడా అందించకుండా దుబారా చేస్తున్నామంటే శోచనీయమైన విషయం. రిపోర్టు 64వ పేజీలో కులాల వారీగా వ్రాసారు. పట్టణ ప్రాంతాలలో మంచి నీటి సరఫరా చేస్తాం, నేద్యపు బావులను లోతు చేస్తాం. నేత పని వారికి సహాయంచేస్తాం జాలర్లు, చర్మకారులు, చేనేత పని వారు, హరిజనులు—ఈరకంగా చెప్పుకుంటూ పోవడం ఓట్ కాచింగ్ పద్ధతి. చాకలి, మంగలి, కుమ్మరి వీరు అన్ని వృత్తుల వారి కంటే కూడా వేదలు, ఇన్ని రకాల వారు గ్రామాలలో నివశిస్తుంటే ఏవో కొన్ని కులాల పేర్లు చెప్పి పని చేస్తామనడం విచారకరం. సహాయం చేయకపోతే మానె కాని అన్ని వృత్తుల పని వార్లను ఇక్కడ వ్రాయించాలి, గ్రామాలలో 57 లక్షల మందికి పని కల్పించాలని ప్రణాళిక వేసుకుంటున్నారు. ఆఫీసర్లు చేయగలుగుతారా అనేది నాకు అనుమానం. మా ఇన్‌వాల్వ్‌మెంటు లేదు ప్రజా స్వామ్యంలో విశ్వాసం పోయింది. పంచాయతీలకు పంచాయతిసమితులకు, జిల్లా పరిషత్తులకు పది సంవత్సరాలుగా లేకుండా చేసారు. ఉన్న శాసన సభ్యులమంటే నా సహకారం తీసుకోడంలేదు. నామకహా మీటింగు పిలవడం తప్ప గ్రామాలలో ఏ

వర్క్స్ పేదలకు పనికి వస్తాయే వాటిలో ఇన్వాల్వ్‌మెంటు లేదు. కలెక్టర్ల మీద ఆధారపడి చేస్తున్నాము. వెంగళరావు గారి ఉపన్యాసం తరువాత ఎన్నో అనుమానాలు వస్తున్నాయి. ప్రజల ఇన్వాల్వ్‌మెంటు లేకుండా కరువు పనులు ఎట్లా చేస్తారు? పెద్ద ప్రాజెక్టులు విషయం వేరు. కరువు పనులకు సంబంధించి అన్ని అధికారములు కలెక్టర్లకు ఇచ్చినట్లు పేజి 68లో ప్రాసారు. రెండవ పేజిలో పది శాతం వర్షం ఉన్న జిల్లాలు, 26నుంచి 50 శాతం ఉన్న జిల్లాలు ఈ విధంగా కొన్ని కాటగిరీస్ చేసారు. కాని కేటాయించేటప్పుడు అంతటా ఒకే విధంగా కేటాయిస్తున్నారు. 57 లక్షల మందికి పని కల్పించడానికి ఏమీ ప్రణాళిక లేదు. వర్షపాతం బొత్తిగా లేక చస్తున్నాం అన్న చోట కూడా ప్రణాళిక లేదు. స్పీకరు గారితో మాట్లాడాను. చాలా మంది సోదరులు మాట్లాడే వారున్నారు. డ్రాట్ కొరకు ఈ సమావేశం పెట్టుకున్నాం. మంత్రిగారు కూడా ఇక్కడ లేరు. శాసన సభ్యులు కూడా తక్కువై పోయారు. ఎంత శ్రద్ధ ఉందో తెలుస్తుంది. ప్రణాళిక బద్ధంగా తయారు చేయించండి. గ్రామాలలో ఎక్కడ వర్షపాతం తక్కువగా ఉందో అక్కడ కొంత ఎక్కువ కేటాయించండి. ఎన్నికలకై ఉపయోగించుకోవాలంటే ఆఫీసర్లకు అందుకు తాఖీదులు పంపితే 184 కోట్లు కాంగ్రెసు-ఐ కాఫర్స్‌కు వెళ్ళే పరిస్థితి వస్తే ప్రతిపక్షం ఊరుకోదని చెబుతున్నాను. అటువంటి అనుమానం ఉందని చెబుతున్నాను. కరువు విషయంలోనైనా ఎన్నికల రాజకీయాలు తీసుకు రాకుండా నిజాయతీతో శాశ్వతంగా ఉపయోగపడేట్లు కరువు పనులు చేయాలని కోరుతు సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. బాపిరాజు(కైకలూరు):—అధ్యక్షా, డ్రాట్ గురించి అందరూ వర్షం లేం బాధ గురించి చెప్పుకుంటూ వచ్చారు. నాకు రెండు బాధలున్నాయి వర్షం కురిసినా బాధే.కురువకపోయిన బాధే అటువంటి ఏరియా నుంచి నేను వచ్చాను. రాష్ట్రంమొత్తం మీద మాట్లాడేటంత బుర్ర నాకు లేదు నాకైకలూరు నియోజక వర్గం గురించి తుణ్ణంగా అర్థం చేసుకున్న వాణ్ని కనుక కొద్ది విషయాలుజాగ్రత్తగా చెప్పి ముగిస్తాను. మా పరిస్థితి కెయిల్ ఎండ్ వాటర్. మునకకు ముందుంటుంది. అటువంటి పరిస్థితిలో ఏమైన కష్టసుఖాలు చెప్పుకోవలన్నా, డ్రాట్ క్రింద. నాలుగు రూపాయిలు తెచ్చుకోవాలన్నా. మీరు డెల్టా ఏరియాలో ఉన్నారంటారు పావుకారు బిడ్డగా హాయిగా ఉన్నట్లు రికార్డులో ఉంటుంది. అందుచేత నోరు మూసుకుని నేను ఊరుకున్నాను. ప్రజలు ఎటువంటి ఎలిగేషన్ లేకుండా ఊరుకున్నారు. సెప్టెంబరు నెలాఖరు వరకు ఊడ్పులు కాని ఏరియాగురించి పేపరులో కాని రేడియోలో కాని రాజకీయ నాయకులు కాని ఏ సంఘం ద్వారా కాని నోరు మెదపకుండా ఎటువంటి గొడవ చేయకుండా ఊరుకున్నారు. అటువంటి మనుష్యులకు న్యాయం ఎట్లా చేయాలో మీరే చెప్పాలి. గ్రామ గ్రామాన పరిస్థితి ఇట్లా ఉన్నప్పటికి అల్లరి చేస్తే వచ్చేది ఏమిటి, మన ప్రయత్నం మనం చేద్దాం అనుకోడం జరిగింది. మంత్రివర్యులు ఇటువంటి భావాన్ని ఎట్లా గౌరవిస్తారో అర్థం కావడం లేదు. మొన్న పెద్దలు వెంకయ్య నాయుడు గారు సానుభూతి సభలు అన్నారు. ఒక క్లారిఫికేషను చేయదలచుకున్నాను. మహానుభావులు చాలా మంది స్వర్గస్థులైనప్పుడు వారిని గురించి సానుభూతి సభలు పెట్టడం గొప్ప

విషయమే. ఐనప్పటికి నా కోరిక ఏమిటంటే మేము చనిపోయిన తరువాత సానుభూతి సభ ఎట్లా ఉపయోగపడుతుందో తెలియదు కనుక మేము బ్రతికి ఉండగానే సానుభూతి చూపించి దారి చూపించాలని కోరుతున్నాను. మాకు సానుభూతిసభలు అక్కరలేదని చెబుతున్నాను. శాసన సభ్యుడిగా ఉన్నప్పుడే సానుభూతి చూపిస్తే న్యాయం జరగుతుంది. మమ్మల్ని ఎన్నుకున్న ప్రజలకు న్యాయం కలుగుతుంది. వాటర్ సిస్టం క్రింద నాగార్జునసాగరులో 18 వేల క్యూసెక్కులు రిలీజ్ చేస్తుంటే టెయిల్ ఎండ్‌లో ఉన్న మాకు డ్రింకింగ్ వాటల్ లేదు.

కృష్ణా బరాజ్ క్రింద ఒక లక్ష క్యూసెక్కుల నీరు వృధాగా పోతున్నా 12-40 p. m.
మంచినీటికి ఉపయోగపడ్డం లేదు. నీరు వృధా కాకుండా సిమెంట్ లైనింగ్ కాలువలు చేస్తే మంచిది. దానికి 1, 2 కోట్లు ఖర్చు పెట్టి అయినా నీటినంతనూ ఉపయోగించుకొనవలసివుంటుంది. రెమ్యూనరేషన్ కూడా వుంటుంది. డ్రాట్ వచ్చింది. కేంద్రం నుంచి ఆహారధాన్యాలను తీసుకొనే పరిస్థితిలో వున్నాము. కృష్ణా, పశ్చిమ, తూర్పు గోదావరి జిల్లాలో కాలువలు లైనింగ్ చేయడానికి 110 కోట్ల ఎస్టిమేటు వేసి కేంద్రానికి పంపించారు. వరల్డ్ బ్యాంక్ నుంచి రుణము తీసుకొనవచ్చు. 80 శాతము సాగు వర్షాధారము పైన, మిగతా 70 శాతము కాలువల ద్వారా వచ్చే నీటిపైన ఆధారపడివుంది. యఫ్.యస్.యల్. కంటె కాలువ గట్లు తక్కువ లెవల్‌లో వున్నవి. గట్లు ఎక్కువ లెవల్‌లో లేకపోతే ఎట్లా? నీరు పై భాగమునకు పోవాలంటే లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సప్లయి చేయవలసివుంది. దానికి కరెంటు కావాలి. ఒక్కొక్క శాసనసభ్యుని రెండు గ్రామాలకు కరెంటు యిస్తున్నారు. ఇది చాల దురదృష్టము. 2 గ్రామాలు అంటే ఇది ఏమైనా ధర్మమా? మేము అడుక్కునేవారమా? ఈ పద్ధతిని మార్చివేయాలి. అవసరం వుంటే 100 గ్రామాలకయినా ఎక్స్‌ట్రాసిటీ యివ్వాలి లేకపోతే లేదు. శాసనసభ్యులు రెండు గ్రామాలకు యివ్వాలని అడక్కోడానికి రాలేదు, పవరు లేకపోతే వ్యవసాయం చేయడం సాధ్యము కాదు. అగ్రికల్చర్ డిపార్టుమెంటు, ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు మధ్య కోఆర్డినేషన్ లేకపోతే ఏమీ చేయలేము. మొత్తము కాలువలు సిమెంటు లైనింగ్‌కి ప్రాధ్యానము యివ్వవలసినదిగా మనవిచేస్తున్నాను.

శ్రీ యస్. పి. వెంకటేశ్వరచౌదరి:— అధ్యక్షా, రాయలసీమ కరువు ప్రాంతమని అందరకు తెలుసు. అందులో చిత్తూరు జిల్లాలో పెద్ద ప్రాజెక్టులు కాని, కాలువలు కాని ఏమీ లేవు చిత్తూరు జిల్లా చాలవరకు మెట్ట ప్రాంతము కృష్ణా జలాలు వస్తాయనే ఆశలేదు. వర్షాభావము వల్ల బావులు, చెరువులు ఎండిపోయాయి. బ్రతకడానికి నీరు లేని పరిస్థితి ఏర్పడింది. బ్రతకడానికి నీరు లేని మునిసిపాలిటీల లిస్టును ప్రభుత్వం యిచ్చినది. దానిలో చిత్తూరు మున్సిపాలిటీ వేరు చిత్తూరు మున్సిపాలిటీలో నీరు ఉదయం అర్ధగంట కూడా రావడము లేదు బ్రతకే నీరు కూడా సరిగా ఎంతో బాధ పడవలసివస్తున్నది. చిత్తూరు పట్టణములో నీటి ఎద్దడిని తొలగించడానికి డబ్బు శాంక్షన్ చేయకపోవడం చాల విచారకరము. చిత్తూరు, బంగారు పాలెం తాలూకాలలో మెట్ట ప్రాంతము ఎక్కువగా వుంది. విత్తనాలు ఆగష్టు నెలలో వేసుకొంటూ వుంటాము. ఆగష్టులో

ఎక్కడెక్కడ వర్షము పడినది. లెక్కలు యిచ్చారు. గింజలు వేసుకొనడానికి తరువాత పడిన వర్షము వల్ల ఏమీ లాభము వుండదు. గింజలు వేసుకొన్న ఒకటిన్నర నెలలవరకు వర్షము లేదు. ఒకటిన్నర నెలలపాటు వర్షము లేకపోతే పైరు పరిస్థితి ఎట్లా వుంటుందనేది ఆలోచించాలి. ఏదో పచ్చగా వుందనుకొంటే తప్పు అభిప్రాయం. రైతులకు సొసైటీలు లోన్సు యివ్వడం లేదు. వయబుల్ యూనిట్స్ చేసినతరువాత కొంతమంది రైతులు డబ్బు కట్టలేదనే కారణముతో రైతులకు లోన్సు యివ్వడం లేదు. ప్రభుత్వం ఏవిధంగా సహాయం చేస్తారో అర్థము కావడం లేదు. సమితులకు ఫ్రంట్ రిలీఫ్ ఫండ్స్ యిచ్చారు, దానిలో ఎక్కువ భాగము స్పిల్ ఓవర్ వర్క్స్ తీసుకొంటున్నారు. ఆర్ అండ్ బి కి ఎక్కువ మొత్తము యిచ్చారు. దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడినపుడు సన్నకారు రైతులకు, రైతు కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. రెండు పంచాయతీలకు ఒక పని అయినా యిస్తే లాభము వుంటుంది. స్పిల్ ఓవర్ వర్క్స్ వల్ల ఏవిధమైన ఉపయోగం లేదు. కరువు పరిస్థితులవల్ల పని దొరకక, తిండి లేక రైతు కూలీలు అవస్థ పడుతున్నారు. ఫుడ్ ఫర్ వర్క్ క్రింద పంచాయతీ రాజ్ డిపార్టుమెంటు ఎక్కువ పనులు తీసుకొన్నది మా సమితి ఏరియాలో చేసిన పనికి పేమెంటు చేయకపోవడం వల్ల అవస్థ పడుతున్నారు. ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాము. కొత్త వర్క్స్ మానివేసి చేసిన పనికి బాకీలు అయినా యిస్తే తిండి తింటారు. చిత్తూరు తాలూకాలో సాగు అంతా బావుల క్రిందనే జరుగుతున్నది అని ఇంతక ముందు మనవిచేశాను. బావులలో నీరు తగ్గిపోయింది. ఇరిగేషన్ బావులను లోతుచేయడానికి, వున్న పంటలను కాపాడుకొని తిండి సంపాదించుకొనడానికి వీలుగా సహాయం చేస్తారని ఆశిస్తున్నాను.

12-50 p. m.

శ్రీ కె. వెంకటేశ్వరరావు (కొల్లాపూర్):— అధ్యక్షా, ఈ సంవత్సరం తుఫాను భీభత్సానికి గురి అయినా ప్రాంతాలలో మెహబూబ్‌నగర్ జిల్లా అగ్రస్థానం వహించిందని అందరికీ తెలుసు. తుఫాను తరువాత తెగిపోయిన చెరువుల మరమ్మత్తు, ఇతర పునరావాస కార్యక్రమాలు పనులు చేపట్టి తిరిగి కోలుకోక ముందే తిరిగి కరువు వచ్చింది. ఆ రోజుల్లో ప్రభుత్వం సహాయ పడింది. తుఫాను వచ్చినప్పుడు కూడా తెగిపోకుండావున్న చెరువులలో, కుంటలలో నీరు పుష్కలంగా వుండడం వల్ల వాటి ద్వారా నీటిపారుదలకు అవకాశం వున్న చోట ఆ ప్రాంతాలలోని ప్రజలు సాగుచేసుకోవడం నారుమళ్లు వేసుకోవడం జరిగింది. పునాస, జొన్న మొదలైన పైర్లు వేసుకున్నారు. కాని తరువాత వరుసగా రెండు మాసాలు వర్షాలు లేక ప్రచండమైన ఎండకు నాటిన మొక్కలు ఎండిపోయి, చెరువులలో నీరు ఎండిపోయి కరీఫ్ పంటలు పూర్తిగా ఎండిపోయినాయి. ప్రజలలో నిరాశ నిస్పృహలు ఏయలు దేరి కరువు రాకాసి కోరలకు గురి అయి హాహాకారాలు బయలు దేరాయి. మా ప్రాంత ప్రజాప్రతినిధులు దీనిపై తీవ్రాందోళన వెలిబుచ్చారు. రెవిన్యూ శాఖాధికారులు రిపోర్టులు తెప్పించి ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లారు. పరిస్థితి తీవ్ర రూపము ధరించి చేయి దాటిపోతున్నదని తెలిపారు. జిల్లా మొత్తంలో వర్షపాతం చూస్తే గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం సెప్టెంబరునాటికి 30 పర్సంటు తక్కువ పడింది. దానిని దృష్టిలో పెట్టుకోకుండా

అది గుర్తించకుండా జిల్లా మొత్తం అనావృష్టి ప్రాంతం అని గుర్తించకుండా మెహబూబ్‌నగర్ జిల్లా పాక్షికంగా కాటకానికి గురి అయినదని చెప్పడం మిక్కిలి విచారకరం. 80 సెంటిమీటర్ల వర్షం పడిన చోట 50 సెంటిమీటర్లు పడిందని ప్రాయడం జరిగింది. తుఫాను వచ్చినప్పుడు మెహబూబ్‌నగర్ జిల్లాకు 500 లక్షల రూపాయలతో మరమ్మత్తు పనులు చేయటానికి శాంక్షన్ చేశారు కాని అందులో సగము డబ్బు కూడా చెల్లించకపోవడం వల్ల చేపట్టిన పనులు సగంలోనే ఆగిపోయాయి. మిగిలిన పనులు చేపట్టి పూర్తిచేయటానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నట్లు కన్పించడంలేదు. మైనర్ ఇరిగేషన్ వారు చేసిన పనులలో 50 లక్షల రూపాయల వరకు బిల్లులు పేమెంట్ కానివి వున్నాయి. ఫుడ్ ఫర్ వర్క్ పథకం క్రింద చేపట్టిన పనుల క్రింద కొల్లాపూర్ పంచాయతి సమితిలో ఇంకా పది లక్షల రూపాయల బిల్లులు పేమెంట్ కాలేదు 50 లక్షల రూపాయల పనులు షేకప్ చేస్తే పదిలక్షలు పేమెంటే కాదు. ఇప్పుడు ఇంకా అదనంగా సహాయం చేస్తామని చెబితే ప్రజలను మోసం చేస్తున్నారేమోనని అనిపిస్తున్నది. జి.ఓ.ఎమ్. ఎన్. 1086 క్రింద ప్రభుత్వం కొన్ని జిల్లా, కొన్ని ప్రాంతాల పేర్లను ప్రకటించారు. ఆయా జిల్లాల కలెక్టర్లలకు పది లక్షల మేరకు పనులు శాంక్షన్ చేసే అధికారాలు ఇచ్చారు. తుఫాను వచ్చిన సందర్భంలో గుర్తించబడిన నెల్లూరు ప్రకాశం, మెహబూబ్‌నగర్ జిల్లాలు అందులో ఇంక్లూడ్ కాలేదు. ఆ జిల్లా అధికారులకు పనులు చేపట్టే అధికారం ఎందుకు ఇవ్వలేదో నాకు అర్థం కావడం లేదు. అనావృష్టికి గురి అయినా ప్రాంతాలలో ఉదారంగా పనులు చేపడతాము డబ్బు కొరత లేదని ముఖ్యమంత్రిగారు స్పష్టంగా ప్రకటించారు. కాని జరుగుతున్నది చూస్తే అలా లేదు, సెప్టెంబరు 28 వరకు పడిన వర్షాన్ని ఆధారం చేసుకుని మా జిల్లాలో కరువు పరిస్థితులు లేవని ప్రభుత్వం భావిస్తే అది పొరబాటని మనవి చేస్తున్నాను. ఫుడ్ ఫర్ వర్క్ క్రింద చేపట్టిన పనులలో ఫుడ్ కార్పొరేషన్ ద్వారా సరఫరా చేస్తున్న బియ్యం ఎంత హీనాతిహీనంగా వుంటున్నాయో వాటిని చూస్తే అర్థం అవుతుంది. వాము సప్లయి చేస్తున్న బియ్యం ఎలాంటివో నేను శాంపిల్‌గా తెచ్చాను. వాటిని అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారికి పంపుతున్నాను. వాటి నాణ్యతను వారే పరిశీలించి మంచి బియ్యం సప్లయి చేయించటానికి చర్యలు తీసుకోవాలని కోరుతు నెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. రంగారావు:— అధ్యక్షా, దురదృష్టం ఏమిటంటే ఉప్పెన వచ్చినా కరువు కాటకాలు వచ్చినా మా ప్రాంతం మీదుగానే పోతూవుంటాయి. నా ఏరియా తీర ప్రాంతం కావడం వల్ల, కాలువ చివరి ప్రాంతం కావడం వల్ల సాగు కాలేదు. నా ప్రాంతంలో ఈ రోజు వరకూ 15 గ్రామాలలో మంచినీటి సౌకర్యం లేదు, నేను ఉపన్యాసం కోసం చెప్పడం లేదు, ఎంతో బాధతో చెబుతున్నాను. 77లో తుఫాను వచ్చినప్పుడు రోడ్లు వేయిస్తానుని, వంతెనలు కడతామని, కాలువలు త్రవ్విస్తామని, మంచినీరు సప్లయి చేయిస్తామని చెప్పారు కాని ఏ పని ప్రారంభం కాలేదు.

ఈ స్థితిలో ముఖ్యంగా మనవి చేసేదేమంటే తీర ప్రాంతానికి పది మైళ్ల దూర ప్రాంతాన్ని వెనుకబడిన ప్రాంతాముగా మీరు ప్రకటిస్తే ఏ కరవు వచ్చినా కొంత వుపయోగం కలుగుతుంది. అంతవరకు ఏ విధమైన వుపయోగం జరుగదని భావిస్తున్నాను. నాముందు వున్నవారు కూడ ప్రభుత్వాన్ని కోరారు. రెవిన్యూ మినిస్టరుగారిని మరీ మరీ కోరేది తీర ప్రాంతానికి పది మైళ్లు దూరమున వున్న ప్రాంతాన్ని వెను బడిన ప్రాంతముగా ప్రకటించాలని, ప్రభుత్వం యీ అభిప్రాయం తీసుకోవాలని దానిని చర్చించి త్వరలో న్యాయం కలగజేయాలని కోరుతున్నాను. లేలా కాని పక్షములో ఆ ప్రాంతానికి ఎప్పుడు న్యాయం జరుగడానికి వీలు లేదు. ఈ మధ్యన తుఫాను వచ్చినప్పుడు మా భూములలో వుప్పు నీరు పారింది. రెండు ఎకరాలు వున్న వాడికి సబ్సిడి యిస్తామన్నారు. కోఆపరేటివ్ బ్యాంకుల ద్వారా 50 రూపాయల సబ్సిడి యిస్తామని చెప్పారు, అనేక తిరుగులు వంకలు పెట్టి వారు వే చేయడం లేదు. వారు యిబ్బందులకు గురి అవుతున్నారు. ఆ తీర ప్రాంతానికి న్యాయం చేకూరుస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

1-00 p. m.

శ్రీ జయరాములు [వనపర్తి] :— అధ్యక్షా, మహబూబ్‌నగరు జిల్లా అంధ్రా పరిదేశ్‌లో కరువు ప్రాంతంగా మొదటి నుండి వచ్చింది. అక్కడ వర్షం తక్కువ వుండడం వల్ల అక్కడి ప్రజలు ఎక్కడ ప్రాజక్టులు వుంటే అక్కడికి వెళ్లి కష్టం చేసి బ్రతుకుతున్నారు. వనపర్తి తాలూకాలో 0 నుండి 10 పర్సంటు ఈన్నారు. నాగారుకర్నూలు తాలూకాలో 11 నుండి 20 పర్సంట్ అవ్వారు. తక్కిన తాలూకాలలో 26 కంటే ఎక్కువ వుండదన్నారు. మూడవ అనుబంధంలో చూస్తే మహబూబ్‌నగరు జిల్లాలో ఏ పంట ఎండిపోలేదని చెప్పారు. అది చాలా శోచనీయమైన విషయం. వనపర్తి కొల్లాపూర్ తాలూకాలలో, కృష్ణా తీర ప్రాంత గ్రామాలలో ఎక్కువగా వేరుసెనగ వేస్తారు, గుత్తి కాదు పరుగు వేరుసెనగ వేస్తారు, 40 వేల ఎకరాలలో వర్షాలు లేక ఎండిపోయినవి. మే లోపడిన వర్షాలు గాక సెప్టెంబరులో మళ్లీ వర్షాలు వచ్చినవి. ఎండిపోకుండా ఎట్లా వుంటాయో ఈ పుస్తకములో ఏమీ ఎండిపోలేదని వ్రాశారు, అది విచారకరమైన విషయం. మహబూబ్‌నగర్ జిల్లాలో కొల్లాపూర్, నాగర్ కర్నూలు, వనపర్తి తాలూకాలో మే 12, 13, తేదీలలో తుఫాను వచ్చి ఎక్కువ చెరువులు తెగిపోయినవి, నా తాలూకాలలో 130 తెగిపొయినవి. 808 ఫీడర్ ఛానల్స్ తెగిపోయినవి. దాదాపు 12280 ఎకరాలతో యిసుక మెట్ట చేసి సేద్యానికి లేకుండా పోయినవి. 500 చెరువులు కుంటలు వున్నవి. మేనెలలో నీరు వచ్చింది. వాటి క్రింద సాగు చేస్తూవుంటే సెప్టెంబరు వరకు నీరు రాకపోతే సంపూర్ణంగా ఎండిపోయినవి. మాగాణి భూములు 20 వేల ఎకరాలు ఎండి పోయినవి. ఈ పుస్తకములో ఏమీ ఎండిపోలేదని చూపిస్తేవిచారకరము. గుడివెందుల చెరువు క్రింద రెండు వేల ఎకరాలు పారుతుంది. 180 చెరువులు తెగిపోతే, ఆ చిన్నవాటి అన్నింటిని మరమ్మత్తు చేశారు. కాని పెద్ద చెరువులను మరమ్మత్తు చేయలేదు. వాటి క్రింద నీరు రాక పంట సాగు కాలేదు. నా తాలూకాలో 70 వేలఎకరాల మాగాణి అయ్యేది ఎండిపోయింది. మహబూబ్‌నగరు జిల్లాను,

వనపర్తిని కరువు ప్రాంతముగా ప్రకటించి కరువు పనులు చేపట్టాలని కోరుతున్నాను. తుఫాను, సైక్లోను సందర్భములో మా వద్ద చెరువులు, కుంటలు, స్కూల్ బిల్డింగ్సు పోయినవి. మహబూబ్‌నగరు ప్రాపర్‌లో స్కూల్ బిల్డింగ్సు పోయినవి. ఒక కోటి 50 లక్షల కరువు పనులు అక్కడ చేపడితే, ఆ పనులు ఆపాలని పంచాయతి రాజ్ నుండి కలక్టరుకు ఒక సర్కులర్ వచ్చింది. తుఫానుకు గురియై ప్రజలు చచ్చిపోతూ వుంటే ఆ పనులు ఆపమంటే ధర్మం కాదు, 12580 గొర్రెలు పోయినవి. గొర్రెలు పోతూ వుంటే గొల్లవారు చెట్లపైన ఎక్కి ఏడుస్తూ వూరుకున్నారు. సబ్సిడి ఇస్తామన్నారని వూరూర తిరిగి ప్రచారం చేస్తే యిప్పుడు సబ్సిడి లేదని చెబుతున్నారు. ఇది ధర్మం కాదు ఇస్తానన్న డబ్బు యివ్వకపోవడం న్యాయం కాదు. గొర్రెలు, పశువులు పోయిన వారికి సబ్సిడి యివ్వాలి, అని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. ఆర్. టి. పి. ఎస్. వీరపరాజు (సాలూరు) :— అధ్యక్షా, మా సాలూరు నియోజకవర్గం వర్షాభావం చేత పంటలు లేక దుస్థితి పాలైన విషయం ప్రభుత్వానికి తెలుసు. మాకు సరైన నీటి వనరులు లేక చాల బాధపడుతున్నాము. వెంగళరావు గారి ప్రభుత్వములో వేదావతి ప్రాజక్టు గురించి నిర్ణయం చేశారు, అది యింతవరకు ఏమైందో తెలియదు. అనేకసార్లు అసెంబ్లీలో ప్రస్తావన చేశాను. దాని గురించి ముఖ్యమంత్రి గారికి చెప్పుకున్నాను. దానికి సరైన సమాధానం రావడం లేదు. అందువల్ల వేదావతి ఆనకట్టను వేగంగా నిర్మాణం చేయించి తద్వారా మా గిరిజన ప్రాంతములో గిరిజనులకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేసున్నాను. సాలూరు నియోజక వర్గములో పంటలు పండించడానికి సరైన నీటి వనరులు లేవు, కూలి చేసుకునే బ్రతుకుదామన్నా 8 సంవత్సరాలనాడు ప్రభుత్వం నిర్ణయించిన జ్యూట్ ఫ్యాక్టరీ యింతవరకు నిర్మాణం కాలేదు. ఎన్నిసార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా ప్రభుత్వం వెనుకంజ వేస్తున్నది. ప్రజల బాధలను దృష్టిలో వుంచుకొని జ్యూట్ ఫ్యాక్టరీని సత్వరమే సాలూరులో నిర్మాణం చేయవలసిందిగా కోరుతున్నాను. జూట్ ఫ్యాక్టరీ కొరకు కార్యచరణ సమితి ఎర్పడింది. దాని క్రింద అందోళన ప్రారంభించారు. ఆ విషయం ముఖ్య మంత్రిగారికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేసుకున్నాను. వెంటనే దాని నిర్మాణం చేసి ఆ ప్రాంతాన్ని అభివృద్ధిపరచవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటాన్నాను.

శ్రీ పోతిన చిన్న [(విజయవాడ (పశ్చిమం)] :— అధ్యక్షా, డ్రాట్ మీద సభ్యులు చెప్పారు. కృష్ణా గోదావరి నదుల ద్వారా మంచి నీటి సమపాయం వుండి ప్రజలు మంచినీటికి నోచుకోలేని దుస్థితి ఏర్పడిందని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాము. 80 లక్షల గ్యాలన్లు విజయవాడలో వస్తూ వుంటే యింకొక 80 లక్షల గ్యాలన్లు 40 లక్షలు ఖర్చు పెడితే వస్తుందనుకుంటే గత ఆరు ఏండ్లుగా కాయస్నం చేసినా అది రావడం లేదు. విజయవాడ పట్టణమే గాకుండా కృష్ణా నది క్రింద వున్న ఏరియాలో నీరు వుండి పంటలు ఎండిపోయినవి అంటే మనుష్యులు మంచినీరు త్రాగడానికి ఆరు ఏండ్ల నుండి పథకం తయారు గాకుండా వుండిపోయింది అంటే యిది డబ్బు తోక నిలిచిపోయిందా ? అధికారుల

అజాగ్రత్తవల్ల పనులు కుంటువడుతున్నవా ? కాంట్రాక్టర్ల లోపమా ? లేక ప్రజల దురదృష్టమా ? ఏమిటో అర్థం కాని పరిస్థితి వుందని మనవి చేస్తున్నాను.

గార్లమ శివార్లకు నీరు ఇస్తామని ఇవ్వలేక పోవడంవల్ల వర్షాలు లేక పంటలు ఎండిపోయినాయి. నీరు సప్లయి చేయాలని రైతాంగం అడిగినా అధికారులు సక్రమంగా విధులను నిర్వర్తించకపోవడం వల్ల రైతులు ఇబ్బంది పడ్డారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకొని వస్తున్నాను. రైతులకు ఎన్నో ఇబ్బందులు ఉన్నాయి. వారు అధికారులకు చెప్పుకున్నా ఆ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. విజయవాడ చుట్టుప్రక్కల ఉన్న పంటలకు నీరు వదలడం లేదు. కాబట్టి ప్రభుత్వం ఈ విషయం ఆలోచించి ఇకముందైనా రైతులకు ఆ సదుపాయం కలుగజేయాలని, అలాగే ప్రజలకు మంచినీటి సదుపాయం కూడా కలుగజేయాలని మనవిజేస్తున్నాను. మంచినీటి కొరత గురించి దాదాపు 6 మాసాలనుంచి మేము చెబుతున్నాము. దీని పైన అజమాయిషి లేకుండా పోయింది, ఇది కాంట్రాక్టర్ల జాప్యం అని మునిసిపల్ స్పెషల్ ఆఫీసరు అంటారు. ఎందుకు ఆలస్యం అవుతున్నదని కాంట్రాక్టర్లను అడిగితే డిపార్టుమెంటువారు పైపులు ఇవ్వడం లేదని వారు అంటారు. 2 1/2 ఎకరాల మాగాణికి 5 ఎకరాల మెట్టకు టాక్సు తీసివేస్తామని చెప్పారు. కాని వసూలు చేసినటువంటి అధికారులకు ఏవిధమైన పనిష్‌మెంటు ఇస్తారో తెలియడం లేదు. కాబట్టి ఈ విషయాలగురించి ఆలోచించాలని మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

1-10 p. m.

(శ్రీ పి. సుందరయ్య:— అధ్యక్షా, గవర్నమెంటు ఇచ్చిన నోటు చూసిన తరువాత, సభ్యులు చేసిన ఉపన్యాసాలు విన్న తరువాత గవర్నమెంటు డైరక్షను చాలా పొరపాటుగా ఉందని చెప్పకతప్పదు. కేంద్రప్రభుత్వం నుంచి 800కోట్ల రూపాయలు సహాయం కోరామని, దానిని ఏఏ పనులకు కేటాయించబోయేది చెప్పారు. మీరూ 800 కోట్లు అడిగినందుకు సంతోషం, కాని అది కేంద్రప్రభుత్వం ఇస్తుందిని మాకు ఆశలు పెట్టటం పొరపాటు. గవర్నమెంటు ఆడబ్బును ఏరకంగా ఇవ్వవలసి వస్తుందో మీరు 12వ పేజీలో ఇచ్చారు. 290 కోట్లలో 8 కోట్లు మార్జినల్ మని ఉంది. మీ ప్లాన్ ప్రకారం 412 కోట్లు కనుక 20 కోట్లు మీరు ఖర్చు పెట్టడానికి ఉంది. ఇది మీరు ఖర్చు పెట్టినా వచ్చే ప్లానులో తగ్గిస్తారు. చాలా తీవ్రంగా దెబ్బతగిలితే అవసరంగా ఖర్చు పెట్టిన దానిలో సగం అప్పు. సగం గ్రాంటుగా పరిగణిస్తారు. మీరు కోరినా గవర్నమెంటు ఆఫ్ ఇండియావారు ఇచ్చిన లెక్కల ప్రకారం 50, 60 కోట్లు కన్నా ఎక్కువ ఇచ్చేది లేదని అన్నారు అప్పుతో సహా. మాకు కేంద్ర ప్రభుత్వం 80 కోట్లు కన్నా ఎక్కువ ఇవ్వడం లేదు. మేము ఏమీ చేయలేమని ప్రభుత్వం చెబితే అర్థం ఉండేది. ఈ 800 కోట్లలో దేనికి ఎంత ఖర్చు పెట్టాలో 47 పేజీలో లిస్టు ఇచ్చారు, నాకు అభ్యంతరం లేదు. మీరు 8వ పేజీలో చాలా చక్కగా చెప్పారు to ensure that only production and durable works are selected. ముఖ్యంగా కరువు పారించానికి ఇస్తూ ఏని లేనివారికి పనులు కల్పిస్తూ రైతులు పంటలు వేసుకొనడానికి అప్పులు ఇస్తూన్నామని చక్కగా చెప్పారు

సంతోషం. కాని అది అమలు చేయడానికి మీరు తీసుకున్న చర్యలేమిటి? వ్యవసాయ కార్మికులకే కాదు, సన్నకారు రైతులకు, చిన్నకారు రైతులకు పనులు కల్పించాలని అన్నారు. సంతోషం. అదేవిధంగా ఆర్టిజాన్సుకు ఇదివరకు 5 కోట్లు కేటాయించామని చెప్పారు. బాగానే ఉంది. ఇంకా ఎక్కువ కావాలని మనం అడగవచ్చు. ఈ పనులన్నీ ఆంధ్ర రాష్ట్రంలో దారిద్ర్యం తగ్గించడానికి ఒక భాగమని చెబితే నాకు సంతోషం. కాని ఈ వేళ మీరు కరువు ప్రాంతాలకు ఇవ్వవలసిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని నేను చెప్పక తప్పదు. ప్రతి సంవత్సరం లేక రెండు సంవత్సరాలకు ఒకసారి వర్షాలు లేక బాధపడుచున్న ప్రాంతాలకు తాగేనీరు సరఫరా చేయడానికి ఎంత డబ్బు ఇస్తే బాగుంటుందనే విషయం ఆలోచించాలి. దాదాపు ఆంధ్ర రాష్ట్రం అంతా ఇదే. అని చెప్పి ఇవ్వబోయేది మీరు ఇచ్చిన లెక్కలలో చూపించారు. నేను చెప్పనక్కర లేదు. ఇరిగేషనుకు ప్రాధాన్యం ఇస్తామని అన్నారు. కరువు అని చెప్పి మీరు అదనంగా ఖర్చు పెట్టబోయే 294 కోట్లలో నాగార్జునసాగర్ చీఫ్ ఇంజనీరుకు 28 కోట్లు ఇదివరకు ఇచ్చిన 44 కోట్లు కాకుండా, పోచంపాడు చీఫ్ ఇంజనీరుకు 42 కోట్లు ఇదివరకు ఇచ్చిన 29 కోట్లు కాకుండా, మేజర్ అండ్ మీడియం ఇరిగేషనుకు 74 కోట్లు ఇదివరకు బడ్జెటులో కేటాయించిన 21 కోట్లు కాకుండా పెడుతున్నారు. అంటే మీరు చెప్పిన 294 కోట్లలో 174 కోట్లు పెద్దపెద్ద ప్రాజక్టులకు ఖర్చు పెడుతున్నారు. నాకు అభ్యంతరం లేదు. నాగార్జునసాగర్, పోచంపాడు ప్రాజక్టులను మెట్ట ప్రాంతాలకు ఉపయోగపడేట్లు చేస్తామని చెప్పారు. మనం రాయలసీమకు, మహబూబ్‌నగర్ జిల్లాలలోని దుర్భిక్ష ప్రాంతాలకు నీరు ఇస్తామని వాగ్దానం చేసాము. కాబట్టి దానికి ప్రయారిటీ ఇవ్వండి. ఇదివరకు ఇచ్చిన వాగ్దానాలకు ప్రయారిటీ ఇచ్చి చేయండి. రాయలసీమకు, మహబూబ్‌నగర్, ప్రకాశం జిల్లాలకు ప్రాధాన్యం ఇవ్వండి. అదేవిధంగా మెట్ట ప్రాంతాలకు ప్రాధాన్యం ఇవ్వండి. వాటిని పూర్తి చేయండి. నాగార్జునసాగర్ ప్రాజక్టు లైనింగు కాని పోచంపాడు లైనింగు కాని ప్రాధాన్యం కాదు. తాగేనీటికి ప్రాధాన్యం ఇవ్వకుండా లైనింగుకు ప్రాధాన్యం ఇవ్వడం మంచిది కాదు. వరల్డు బ్యాంకుతో లైనింగు అవసరం లేదని నచ్చచెప్పండి. మీరు కేంద్ర ప్రభుత్వం నుంచి 140 కోట్లు తీసుకొని రాగలిగితే ప్రకాశం జిల్లాకు మీరు చెప్పిన ప్రకారం 28 కోట్లు ఖర్చు పెట్టి నీరు ఇవ్వండి. మీరు మొదట ఫ్లోరిన్‌తో బాధపడుతున్న వారికి నీరు ఇవ్వాలి. అదేరకంగా రాయలసీమ విషయంలో 40 ఏళ్లనుంచి వాగ్దానం చేస్తున్నారు. శ్రీశైలము కుడి కాలువని మొదలు పెట్టండి. మహబూబ్‌నగర్ కాలువ మొదలు పెట్టండి. మీరు 74 కోట్లు ఇస్తున్నారు. కరువు ప్రాంతంలో ఏమి ఏమి చేయవలసి ఉంటుందో చెబితే బాగుంటుంది. అది చెప్పకుండా నాగార్జున సాగర్ కంప్లీట్ చేసే దానికి, పోచెంపాడు కంప్లీట్ చేసే దానికి లైసెన్సులు ఇచ్చే దానికి అని మేము 140 కోట్లు కరువు పేరుతో ఖర్చు పెడతాము అంటే నవ్వుతారు, ప్రజలయొక్క అవసరాలను బట్టి చేయడంలేదు. ఏలుకుబడి కలిగిన వారు పెత్తందార్లు ఏది చెబితే అది చేస్తున్నారు. మీరు కరువుని ప్రయారిటీగా పెట్టుకొని చేయడం లేదు. అట్లా చేసినట్లయితే రాయలసీమ జిల్లాలలోను

1.20 p. m.

నల్లగొండ జిల్లాలోను ఉన్న మెట్ట ప్రాంతాలకి ముందు వారికి శాశ్వతంగా కరువు నివారణ చేయండి. అదే రకంగా కోస్తా జిల్లాలలో కూడా మెట్ట ప్రాంతాలకి ప్రాధాన్యత ఇవ్వండి ముందు మంచి నీళ్ళు ఇవ్వండి. తిండి లేకపోయినా నీళ్ళు త్రాగేదానికి ముందు కల్పించండి. కొంత ఖర్చు పెట్టాము అని చెప్పారు ఈ 240 కోట్లలో మంచి నీటి ప్రణాళికకు ఇందులో మీరు ఏమీ చూపించలేదు పంచాయతీరాజ్ ఇంజనీరుకి 20 కోట్లు ఇచ్చాను కదా దాంట్లో ఉంటుంది అని మీరు అనవచ్చు. కరువు ఉన్న చోట ఖర్చు పెడుతున్నారా. ఇతర స్థలాల్లో పెడుతున్నారా అనేది కూడా ముఖ్యము. మరి ఇప్పుడు అర్బన్ నీరు ప్లీజ్ అంటున్నారు చిత్తూరు జిల్లాలో మంచి నీళ్ళు లేవు. దానికి ఏమైనా ఇస్తారా ఆ ప్రక్కన కృష్ణ పారుతోంది. మీరు 40 లక్షలు పెట్టి బావులు త్రవ్వించారా పంపులు ఇవ్వకుండా ఏడిపిస్తున్నారు, దాని సంగతి ఏమిటి? అర్బన్ సప్లై యొక్క అవసరాన్ని గురించి నేను కాదు అనను. ముందు ఏమీ లేని వారి ఇవ్వమంటున్నాను. దీంట్లో కోటి రూపాయలు హైదరాబాదు సిటికి ఇస్తున్నారు నిజమే హైదరాబాదు సిటీలో ఇండస్ట్రీస్ ఉన్నాయి. 25 లక్షల జనాభా ఉంది దానికి పోటీలేదు, పోచెంపాడు నుంచో శ్రీశైలం నుంచో తీసుకుంటారు ఇస్తాము వాగ్దానం మాత్రం చేస్తారు. సింగూరు అంటారు. ఇంకోకటి అంటారు. దీనికి ఉపయోగము లేని పనులు మీరు చేస్తూ ఉన్నారు. కరువు పేరుతో ఈ పనులు అన్నీ చేస్తూ నిజంగా నీరు లేని వారికి మీరు ఇచ్చేది తక్కువగా ఉంది, ఆ రకంగా మీరు చెబుతున్నారు. కొంతమంది సభ్యులు కూడా మాట్లాడారు, అయ్యా ఫుడ్ ఫర్ వర్క్ అని మీరు వాగ్దానాలు చేశారు అమలు పెట్టలేదు సగం సగము అయింది ఇప్పుడు కరువు అని పేరు వచ్చింది కాబట్టి అప్పుడు చేసిన పనుల ఇది వరకు డబ్బు ఇవ్వకుండా అట్టిపెట్టిన వాటికి ఇప్పుడు ఇవ్వండి అని అటువంటి పనులు కరువు ప్రాంతంలోనే కాదు ఎక్కడ చేసినా సరే ఈ డబ్బు ముందు చాలా ఇచ్చేయండి అన్నారు. ఆ కోరిక బాగానే ఉంది కాని అది కరువుకి సంబంధించిన కాదు. ఫుడ్ ఫర్ వర్క్‌కి మీరు ధాన్యం అది ఇస్తామన్నప్పుడు కరువుతో చాలా ముడిపెట్టకండి. అది మీరు ఇవ్వాలి. మీరు బాండు ప్రాసి ఇచ్చారు ప్రజలకు అది పూర్తి చేసే బాధ్యత మీది. కరువు నుంచి వస్తుంది కాబట్టి కరువులో చేసే పనులకు కాకుండా ఇదివరకు చేసిన పనులకు ఖర్చు పెడతాము అంటే అది మిస్ అప్రాప్రియేషన్ అవుతుంది. కరువు రాక ముందు చేసిన పనులు అన్నిటికి మీరే ఇవ్వాలి.

చేనేత పారిశ్రామికులకు సహాయం చేస్తాము అంటున్నారు. వాగ్దానం చేయడం తేలిక. అందులో ఎన్నికలు దగ్గరకు వచ్చినవి కాబట్టి మరీ ఎక్కువ వాగ్దానాలు చేస్తాము. చేసిన వాగ్దానాలు నిలబెట్టడం లేదు. చేనేత పారిశ్రామికులకు చర్చ జరిగింది నిన్న ఈవేళ. ధరలు 4,5 రెట్లు పెరిగాయి. చేనేత పారిశ్రామికులు గుడ్డను అమ్ముకోలేక పోతున్నారు. 80 కోట్ల విలువగల గుడ్డ నిలువ ఉంది. దానిని మీరు కొనడంగాని, అప్పు ఇవ్వడం గాని చేస్తే తప్ప చేనేత పారిశ్రామికులకు ధైర్యం కలుగదు. దానిని గురించి మీరు దీనిలో

ఏమీ చెప్పలేదు. అదే రకంగా సన్నకారు రైతులకి మీరు ఆర్డర్లు ఇచ్చారు అంటే కాదు. అవి అమలు జరుగుతున్నాయే లేదో చూడాలి ఆర్డర్లు అమలు జరుగుతున్నాయాలేదా లేకపోతే బలుకుబడి ఉన్నవారు వారికి ఇష్టము వచ్చిన వారికే అప్పులు ఇస్తున్నారా? అనేది చూడాలి. అది మీరుగాని మేము గాని చూడడం కష్టం. అందుకని గ్రామ గ్రామాలకు అఖిల పక్ష కమిటీలు వేసి వారి అజమాయిషీ క్రింద వారి సలహా క్రింద కాదు అవి అమలు ఎట్లా ఉన్నది చూసిన ప్పుడే మెరుగుపడుతుంది. అంతేకాని మేము సలహా ఓపికుంటాము ఉద్యోగస్తులకు ఇస్తాము అంటే కాదు. ఉద్యోగస్తులు ప్రభుత్వ ఉద్యోగస్తులు. వారు మంత్రి గారు చెబితే కాదు అనలేరు. అంటే ట్రాన్సఫరు ఆర్డర్సో, డిసిమిసల్ ఆర్డర్సో సస్పెన్షన్ ఆర్డర్సో వస్తాయి. అందుచేత ఏ పని చేసినా అఖిలపక్ష కమిటీల అజమాయిషీ క్రింద చేయాలి కాకుండా మా ఉద్యోగస్తులచేత చేయిస్తాము అంటే అది మంచి కార్యక్రమమే అయినా ఉత్త పై పై మాటలు తప్ప ఆచరణలోనికి రాదు. చేనేత పారిశ్రామికులకు, చాకలి, మంగలి, కమ్మరి, పిషర్ మెన్ వీరందరికి మీరు ఇచ్చినదిచాలదు. ఇప్పుడు చేపలు పట్టుకునేవానికి చెరువులు లేవు. ఎండి పోయాయి కాబట్టి చేపలు పట్టుకునేదానికి లేదు. కాబట్టి సహాయము చేయాలని అడిగారు మరి వర్షాలు పడేదానికి మీరు కూడా యజ్ఞము చేస్తారో ఏమో మాకు తెలియదు, పాపాలు అన్నీ పోయేదానికి మీరు గంగా జలం తెస్తారో రామేశ్వరం దగ్గర జలం తెస్తారో మాకు తెలియదు. ఈ చేపలు పట్టుకునేవారికి వర్షం పడాలి, అప్పుడే మేము చేపలు వారికి ఇస్తాము అంటే అది సమస్య పరిష్కారంకాదు. వాళ్లకు ఈ లోపల ఏమైనా వృత్తి కల్పిస్తారా? లేకపోతే అప్పులు ఇస్తారా? ఆ విషయంచెప్పాలి. మాటలతో వారి కడుపు నిండదు. మీరు దేశంలో ఉన్న దారిద్ర్యాన్ని పోగొట్టడానికి వాగ్దానం చేస్తున్నారే గాని దానికి ప్రాధాన్యత ఇవ్వడంలేదు కరువు సెకండరీ గానే ఉందిగాని కరువు ప్రాంతాలు అనేవి మీదృష్టిలో ఏమీలేవు ఇకపోతే అధిక ధరలు గురించి మేము చౌక దుకాణాలు పెట్టాము అంటున్నారు. ఆ చౌక దుకాణాలకు అత్యవసర సరుకు సప్లయి లేదు. కావలసిన బియ్యము, కావలసిన మానె పగైరాలు ఆ దుకాణాలకు సప్లయి లేదు. ఫుడ్ కార్పొరేషను నుంచి బియ్యము అంటున్నారు. ఆ బియ్యము ఎట్లా ఉంటాయో మంత్రిగారికి తెలుసు కొనుక్కునే వారికి తెలుసు. అవి కూడా 1.50 పైసలు, అన్ని పుచ్చి పోయిన బియ్యము. అటువంటి బియ్యము ఎవరు కొంటారు. రైతుకి మాత్రం క్వింటాలుకి 85 రూపాయలు ఇస్తారు. అసలు ఫుడ్ కార్పొరేషను రద్దు చేయండి మీరు రైతు దగ్గర అంత తక్కువకు కొన్నప్పుడు వాటికి 1 80 పైసలు ఎందుకు? అంత కన్నా తక్కువ పడదు అంటే ఆ ఫుడ్ కార్పొరేషను ఎత్తివేసి రైతుని స్వేచ్ఛగా అమ్ముకునే దానికి మీరు అవకాశం ఇవ్వండి. కేంద్రప్రభుత్వం ప్రకటన చేసింది. కాని మేము ప్రధానంగా హర్యానా పంజాబు రాష్ట్రాల రైతులనుంచే ఈ ధాన్యం కొనబోతున్నాము అన్నారు, ఎక్కడ ఏరైతు దగ్గర ఉంటుందో అక్కడ మేము ప్రతి రాష్ట్రములోను కొంటామని అనలేదు. వెంకటరావుగారు అన్నారు ఫుడ్ కార్పొరేషను కొంటుంది ఫాల్గుణ ధాన్యము 120 రూపాయలు

అడిగాము అని. కోరిక కేమిటి ఎంతైనా అడగవచ్చు. 120 కాకపోతే 200 కోరవచ్చు. ఇక్కడ 85 రూపాయలు ఇవ్వనన్న వెంకటరావుగారు 120 రూపాయలు రికమెండు చేశారంటే నవ్వుతారు. రు. 85 కాదు రు. 100 ఇప్పించమన్నాము, ఇప్పించలేకపోయారు. ఈ రోజు రు. 100 ఇచ్చింది కూడా అమలుజరుపుతారా అని అడుగుతున్నాను. అంటే చేత రైతుకు వచ్చేవట్టి తక్కువ ధర. రైతు దగ్గర మంచి ధాన్యం రు. 90కి కొన్నవారు ఆదే ఫుడ్ కార్పొరేషను దగ్గరగాని మిల్లర్ల దగ్గరగాని, ఒక ఆసామీ దగ్గర గానీ ఉండనివ్వండి, మీరు లాగి, మీకు ఇచ్చిన ధర ఇది. దానిప్రకారం రు. 100 క్వింటాలుకు నీకు ఇస్తే, బియ్యం క్వింటాలు రు. 150 కి మించి నేను అమ్మవలసిన అవసరం లేదు, నీ దగ్గిర ధాన్యం ఉంది, నేను తీసుకుంటాను, అని చెప్పేందుకు ధైర్యం లేదు, మాకు హక్కు లేదు అంటారు. కేంద్ర ప్రభుత్వం హక్కు మేము ఏమీ చేయలేము అంటారు. కేంద్రప్రభుత్వంతో దెబ్బలాడండి. చల్లపల్లిరాజాగారి భూములు మీద హైకోర్టు ఆర్డర్సు ఉన్నాయి కాబట్టి మేము ఏమీ చేయలేము అంటారు. అవసరం లేనప్పుడే హైకోర్టు వస్తుంది, అవసరం లేనప్పుడే కేంద్ర ప్రభుత్వం వస్తుంది. మన ప్రభుత్వం చేతకానితనం కనిపిస్తున్నది. ఇక ప్రజలు ఏమి చేయాలి? ప్రజలు వాళ్లు చేయగలిగి దేనో చేస్తారు.

1-32 p.m. చైర్మన్:—సమావేశాన్ని ఈ రోజు సాయంత్రం 4 గంటలకు వాయిదా వేస్తున్నాను.

(The House then adjourned till 4-00 p. m.)

(The House re-assembled at 4-00 p.m. with the Hon'ble Speaker in the Chair).

(శ్రీ) పి. సుందరయ్య:—అధ్యక్షా, ఉదయం అధిక ధరల గురించి చెపుతున్నాను. వర్షాలు పడకపోయేసరికి పంటలు తగ్గుతున్నాయని ధరలు విపరీతంగా పెంచుతున్నారు. మిగిలిన ప్రాంతాలలో, గ్రామాలలోగాని, పట్టణాలలోగాని, పంటలు పండే చోట్లకూడా సామాన్య ప్రజలంతా విపరీతమైన ధరలకు గురి అవుతున్నారు. అందుచేత ఇతర పనులతోపాటు ధరలను నిర్ణయించి చౌక డిపోలద్వారా సక్రమంగా పంపిణీ జరిగేటట్లు చూడవలసిన బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి. దానికి ఫుడ్ కార్పొరేషను అనీ, సెంట్రల్ గవర్నమెంటు అనీ, ఇంకోటి అనీ సెపాలు పలికితే మాత్రం లాభంలేదు. ఉదయం నేను చెప్పాను రైతుల దగ్గర మాత్రం చాలా తక్కువ ధరకు కొన్నారు. ప్రజలకు మాత్రం రూ. 1. 88 పైసల చొప్పున ఇస్తున్నారు. అవిన్నీ మానివేసి రైతుల వద్ద ఆనాడు కొన్న ధరకు, దానిని బియ్యంగా మారిస్తే ముతక బియ్యం రు. 1 80 పైసలు మంచి బియ్యం, సన్న బియ్యం రు. 1.50 పైసలకు ఈ చౌక డిపోలన్నింటిలోనూ, అమ్మించాలి. కొన్నిలు ఇతర గట్టిగింజలను 1 రూపాయికి మించకుండా అమ్మించాలి. పప్పు ధాన్యాలను 76 జనవరిలోనున్న ధరనుబట్టి అవికూడ 8 రూపాయలచొప్పున అమ్మాలి. నూనె 8 రూపాయలకు ఇవ్వాలి. మేము దిగుమతి చేసుకున్నాం, పామ్‌లీవ్ ఆయిల్ అనీ, సన్ ఫ్లవర్ ఆయిల్ అనీ, వాటిని వాళ్లు యిస్తామన్నారు. మాటలలో వుంది తప్ప ఏ చౌకడిపోలోనూ, ఎక్కడా కూడా ప్రజలకు అందుబాటులో వుండడం లేదు. పేపలకు కూడా యిస్తామన్నారు

వేదలకు ఇవ్వడంలేదు. వచ్చిన తరువాత వాటిని ప్రజలకు సకాలంగా సరఫరా చేసే బాధ్యత ప్రభుత్వానిది. కాని ఎవరో అధికారుల సూపర్ విజన్ అంటే లాభంలేదు. తప్పకుండా దానికి అఖిల పక్ష కమిటీలను వేస్తే సూపర్ విజన్ క్రింద ఇది జరుగుతుంది. ఎక్కడైనా అఖిల పక్ష కమిటీ చేయకపోతే ప్రజలు చెవులు మెలి వేస్తారు. మీకు అధికారం ఇచ్చారు. సకాలంగా సూపర్ విజన్ ఎందుకు చేయడంలేదని నిలదీస్తారు. దీనికి అడ్డంగా బ్లాక్ మార్కెట్ దార్లు దాచి పెడితే వాళ్లకు పిసివెంటివ్ డిటెన్షన్ అవసరంలేదు. ఇప్పటున్న చట్టాలతోనే గట్టిగా మందలించవచ్చు. వాళ్ల ఆస్థులు కూడా కాన్ఫిస్కేట్ చేయవచ్చు. ఆ రకంగా చేసి సకాలంగా సప్లయి చేసే బాధ్యతవుంది. నేను ఇదివరకే చెప్పాను, ఏ పని లేని వాళ్ళకి, ఇతర వృత్తిదారులకూ, సన్నకారు రైతులకూ కూడా పని కల్పించే స్కీమ్స్ పెట్టాలి. ఈ సందర్భంలో రైతులకు ధరలతోపాటు, వాళ్లకు ఇప్పుడు వచ్చే కొత్త పంటలకుకూడా గ్యారెంటీ ధరలు ఇవ్వడంతోపాటు, ఈ రోజు ఏ రైతు అయినా సరే, మధ్య తరగతి రైతు కానివ్వండి, ధనిక రైతు కానివ్వండి, చిన్న రైతు కానివ్వండి ఏమాత్రం వర్షాలు వచ్చినా వాళ్లు పర్యాయ పంటలు వేయాలంటే వాళ్లకు అప్పులు ఇవ్వవలసి వస్తుంది. ఇప్పుడున్న అప్పులు మేము ఈ సంవత్సరం వసూలు చేయం లేదు అంటున్నారు. 4-10 p.m.
మీరు అంటున్నారు గాని బ్యాంకులు అన్నీ వసూలు చేసుకుంటున్నాయి. ఇప్పుడే నాకు టెలిగ్రామ్ వచ్చినది. సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంక్‌కు 5 కోట్ల రూపాయలు విడుదల చేసారు. మీ బాకీలన్నీ ఉన్నాయి. పర్సంటేజ్ యింకా రాలేదు. రిజర్వ్ బ్యాంక్‌కు వెళ్లింది. గాని యింకా రాలేదు. గవర్నమెంట్ విడుదల చేసినది బాకీలకు సరిపోయింది. కాబట్టి క్రొత్త అప్పులు యిచ్చేది లేదని వారు మొండి కేస్తున్నారు. రైతాంగానికి యితర పనులతో పాటు ప్రధానంగా వారికి కావలసిన అప్పులు యిస్తేనే ఏ మాత్రం వర్షాలు పడినా వారికి ఉపయోగం ఉంటుంది. మేము సన్నకారు, రైతులకు, చిన్న వృత్తుల వారికి వ్యవసాయ కార్మికులకు చేస్తాము అంటే చాలదు. రెండున్నర ఎకరాలు దాటి, 10 ఎకరాలు లోపల రైతాంగానికి ఎకరానికి 500 ల రూపాయలు చొప్పున పంటను బట్టి అప్పు యిస్తేనే వ్యవసాయం సాగుతుంది. కాబట్టి అది చేయాలి. ఆఖరికి గవర్నమెంట్ ఒకటి చెప్పినది. సగటు వ్యవసాయ కార్మికుల కూలి రేటు 5 రూపాయలు. ఆంధ్రరాష్ట్రంలోనా, లేకుంటే ఎక్కడా 5 రూపాయలు సగటు సంవత్సరం పొడుగుతా వస్తున్నదో వారు అర్థం కావడం లేదు. పని ఉత్తిడి రోజులలో రావచ్చు. కొన్ని చోట్ల రావచ్చు. కొన్ని రోజులు, కొన్ని వారాలు రావచ్చు. సంవత్సరం పొడుగునా 5 రూపాయలు పురుషులకు, రు. 3-80 పైసలు స్త్రీలకు, చిన్న బిడ్డలకు 3 రూపాయలు దొరుకుతుందని గొప్పగా చెప్పుకుంటూ వున్నది. సగటున నాలుగు రూపాయలు యిస్తాము అంటున్నారు మామూలు బిడ్డకు రెండు రూపాయలు యిస్తున్నారు. ఎవరో నాలుగు రూపాయలు యిస్తున్నారేమో తెలియదు. నాలుగు రూపాయలు యిస్తాము అంటున్నారు. నిజంగా అమలు జరిగితే సంతోషమే దీనితో పాటు ప్రధానంగా కోరేది — ఏ పనులు చేసినా రైరక్షన్ గురించి యిదివరకే చెప్పాము. అఖిల పక్ష కమిటీలు అనేవి గ్రామాల వారీగా వేస్తే తప్ప యిది కేవలం అధికారంలో వున్న పార్టీకి అనుకూలంగా

ప్రజలను మభ్యపెట్టే దానికి మీ కమిటీ లతు పని చేస్తున్నాయి తప్ప యింకొకటి లేదని ఖచ్చితంగా చెప్పాల్సి వున్నది. జి. ఒ. లు మే నెలలో వచ్చినా సైక్లోన్స్‌లో ఒక ఆర్డరు వేశారు. 70-71 పేజీలో వున్నది. రెండవ ఆర్డరులో In the districts of Nellore, Prakasam, Mahabubnagar representative of political parties or voluntary organisation for each affected district చేయమని అన్నారు. మొదటిది చూస్తే అన్ని పొలిటికల్ పార్టీలకు యివ్వమన్నట్లు వున్నది. తరువాత పేరాలో దానిని క్వాలిఫై చేస్తూ పెట్టారు, The District Level Advisory Committee for Drought Relief shall consist of the District Collector as the Chairman and Members of the State Legislature and Rajya Sabha as Members. Such of those political parties which are not represented through Legislature on District Committees would be requested to nominate representatives of parties to the Committee. మొదటి నోట్‌లో జిల్లాలోను, తాలూకా లెవెల్‌లోను ఎమ్.ఎల్ ఎ తో సంబంధం లేకుండా అన్ని పక్షాల యొక్క ప్రతినిధులు ఉండేటట్లు అన్నారు. అది చిన్నదే ప్రభుత్వం చేయదు.

(యింటరప్షన్స్)

ర్వ సెప్టెంబరున యిచ్చిన ఆర్డర్ మిస్లేనస్ అంటే నేను చెప్పగలిగేది ఏమిటి? ఎమ్.ఎల్.ఎ.లకు అధికారాలు ఏమి లేకపోయినా సలహాదారులుగా ఉన్నా మేమే చేయాలి, తాలూకాలో మేమే చేయాలి. జిల్లాలలో మేము చేయాలి. రాష్ట్ర శాసనసభలో ఉండాలి. గ్రామాలలో పంచాయితి సమితిలో ఉంటే మా మాట వినే వాడు లేడు. అక్కడ ఈ రీతిగా చేసి ఉంటే ఎమ్.ఎల్.ఎ. గా వేయాలి. లేకపోతే లేదు అంటే అఖిలపక్ష కమిటీ ఏమిటి? మేము ఉన్నా లేకపోయినా దేశంలో పార్టీలు ఉన్నప్పుడు జిల్లా స్థాయిలో కూడా వేయలేదు. కాని యిక్కడ వేశారు. ప్రక్కనే తాలూకా కమిటీలు వేసేటప్పుడు అక్కడ చెప్పారు. 72వ పేజీలో ప్రకాశం, నెల్లూరు, మహబూబ్‌నగర్, హైదరాబాద్ జిల్లాల్లో, అదే రకంగా యితర తాలూకాలలో వేయమని with the Revenue Divisional Officer concerned as the Chairman and consisting of the representatives of political parties and voluntary organisations and the membership will be limited to ten each. తాలూకాలకు యిచ్చారు గాని జిల్లాలకు లేదు. ఆ ఎనామిలి ఎందుకు ఉండాలో నాకు అర్థం కాలేదు అది పొరపాటు ఈ పొరపాట్లు కొంప ముంచుతాయి. రూ. 80 కోట్లు ఖర్చు పెట్టబోతూ యివి వేయడమే కాదు. ఈ రెండు స్థాయిలలో సలహా సంఘాలు అన్నారు. సలహా సంఘాలు అన్నప్పుడు మేము ఏము చెపితే అది నిర్ణయాలు చేయాలని మేము అనడం లేదు. సలహా సంఘాలుగానే కాదు. అజమాయిషి కమిటీలుగా ఉండాలి. ఏదైనా పొరపాటు సలహా యిస్తే మంత్రివర్గం వున్నది. వైకి రిప్రజంట్ చేయవచ్చు ఆఫీసర్స్. ఇంతే గాని ఏదో సలహా సంఘం పెట్టి రెండు నెలలకో, మూడు నెలలకో ఒక పర్యాయం పిలిచి మొక్కుబడిగా చేయడం కాదు, ఈ మధ్యన మన దేశంలో అలవాటు అవుతున్నది. దేవాలయ

ఆర్చనకు తిరుపతికి పోతే గాని ఏ పని జరగదు. అందుచేత ఈ సలహా సంఘంతో చెప్పకపోతే చేసిన పాపాలన్నీ కడుక్కోవడం కష్టం అవుతుంది.

(ఇంటరప్షన్)

వారు వెళ్లకపోవడం ఏమిటి? అందరికన్న వారే వెడుతున్నారనుకుంటాను. వారిని రానివ్వరేమో, మర్యాదగా దూరంగా ఉంటే పోతుందని, ఈరన్నగారి గతి వారికి పడుతుందని దూరంగా ఉంటున్నారేమో, అది వేరే సంగతి. అందుచేత అజమాయిషీ కమిటీలుగా ఉండాలి. తాలూకా లెవెల్‌లోగాని, జిల్లాలెవెల్‌లో గాని అడ్వయిజరీ కమిటీ కాకుండా యిచ్చినప్పటికి వారి సలహాలకు విలువ యివ్వాలి. అవి ప్రక్కన పెట్టండి గాని పనులమీద అజమాయిషీ చేసేది తాలూకా వ్యాప్తంగా అయితే పని కాదు. గ్రామాలు గ్రామాలుగా చేయాలి. కరువనేది గ్రామాలలో వుంటుంది. తాలూకా హెడ్ క్వార్టర్స్, జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో ఉండదు. రెండు నెలలకు ఒక పర్యాయం, నెలకు ఒకసారి కలుసుకున్నంత మాత్రాన చేయగలిగింది ఏమి లేదు. ఆయా పార్టీల తరఫున గ్రామాలలో చేయాలి. నిన్న ముఖ్యమంత్రి గారు చెపుతూ గ్రామ కమిటీలు వేశాము అన్నారు. గ్రామ మునసబు, కరణం కూడా ఉన్నారు. సర్‌పంచ్. సర్‌పంచ్ ఒక పార్టీకి చెందిఉంటాడు. పైకి ఎంత ఇండిపెండెంట్ అని నాటకం వేసుకున్నా ఏదో ఒక పార్టీకి చెంది ఉంటాడు. గత ఏడు అయినా ఈ రోజుకూ ఎన్నికలు జరగలేదు. అధికారం వున్నవని వారు పోతూ ఉంటే శాసనసభ్యులే పోతూ ఉంటే యింక గ్రామంలో ఉన్న సర్‌పంచ్‌లు పోక ఎక్కడికి పోతారు. అందుచేత గ్రామంలో అధికార పార్టీకి సర్‌పంచ్ ఉన్నారు. గ్రామ మునసబు ఉన్నాడు, కరణం ఉంటాడు. హరిజనులు తరఫున ఒకరిని, అది నామినేట్ చేస్తున్నారు. బాక్వర్డ్ క్లాస్ తరఫున నామినేట్ చేస్తున్నారు. అందుగురు రూలింగ్ పార్టీ వారే. నా పాయింట్ ఒకటే. గ్రామ కమిటి అన్నారు. రూలింగ్ పార్టీకి సంబంధించిన ఉద్యోగులను నింపుకొని వారి యిష్టంవచ్చినట్లు డబ్బు ఖర్చు పెట్టేదానికి అధికారం యిస్తున్నారు తప్ప యింకొకటి ఏమికాదు. మీ అయిదుగురిని అట్లానే పెట్టుకోండి, నాకు అభ్యంతరం లేదు. దానితో పాటు అక్కడ స్థానింగా ఉన్న పార్టీని, మిగిలిన పార్టీల వారితో వేసి వారి అజమాయిషీ క్రింద ఈ పనులు జరగక పోతే— ఎన్నికలు దగ్గరకు వస్తున్నాయి. ఎన్నికలు రాకపోయినా కూడ ప్రభుత్వం ఇచ్చిన డబ్బులో సగం అధికారంలో ఉన్న రాజకీయపార్టీకి, మీ క్రింద ఉన్న ఉద్యోగస్తులకు భాగాలు పంచుకోవడం నేను చాలా తక్కువగా చెబుతున్నాను. ఇంకా ఎక్కువ భాగాలు వస్తున్నాయి. హైదరాబాద్‌లో అబ్కారీ కాంట్రాక్ట్స్ మామూలుగా వచ్చేదానికన్నా కోటి రూపాయలు తక్కువగా పెద్ద మోనాపలిస్ట్‌కు, నిధివంతా ఒక్కటిగా చేసి యిచ్చేశారు. ఎన్నికలకోసం కోటి రూపాయలు గవర్నమెంట్ తీసుకున్నారని ప్రజలు అనుకుంటారు. కోటి రూపాయలు తగ్గించేవటికి కారణాలు చెపుతారు. కెండర్స్ లేదు. ఏమిలేదు అని. అదేరీతిగా గ్రామాలలో ఖర్చు పెట్టేటప్పుడు ప్రజలకు అందుబాటు కాకుండా.....

(శ్రీ పి. గంగారెడ్డి:—ఫాక్ట్స్ అన్నీ తెలుసుకొన్న తరువాత చెపితే బాగా ఉంటుంది.

(శ్రీ పి. సుందరయ్య:—నాకు తెలుసు. చెప్పమంటారా? నాకు టైమ్ లేదు. మూడు రోజులు మీటింగ్ పెట్టించారు. అఖిల పక్ష కమిటి గ్రామాలలో వేయకుండా దాని అజమాయిషి జరగకపోతే ప్రభుత్వం ఖర్చు పెట్టే డబ్బు దుర్వినియోగం అవుతుంది. అందులో ఎన్నికలు దగ్గరకు వచ్చాయి. మరింత దుర్వినియోగం అవుతుంది. అందుచేత ఎన్నికల చేరు పెట్టి ఓటు సంపాదించుకొన్నా సంపాదించుకోవచ్చు. పెద్ద సమస్య లేదు. దుర్వినియోగం కాకుండా కరువు కోసం కేటాయించిన డబ్బు ప్రజలకు ఉపయోగ పడాలి అంటే అఖిల పక్ష కమిటీలు గ్రామస్థాయిలో వేసి వాటి అజమాయిషి చేసి, చేసిన మేరకు అయినా ప్రజలకు ఉపయోగ పడుతుంది. ఇది ప్రభుత్వం అప్రతిష్టపాలు కాకుండా దారితీస్తుంది. ఆ రకంగాచేస్తే బాగా ఉంటుంది గాని ఉద్ఘాటం యిచ్చి అన్ని ఆశలు చూపించి జరగాల్సిన పనులు ఎక్కడా జరగకుండా చేస్తే ఉపయోగం ఉండదు అని చెపుతూ విరమిస్తున్నాను.

(శ్రీ ఎన్. జనార్దనరెడ్డి:—అధ్యక్షా, గౌరవ సభ్యులందరు చెప్పినట్లుగా ఆంధ్ర దేశం ప్రకృతి వైపరీత్యాని మరొకమారు గురి అయింది. గత రెండు దఫాలుగా అతివృష్టికి గురి అయితే ఇప్పుడు అనావృష్టికి గురి అయింది. అది కూడా యింత పెద్ద ఎత్తున అన్ని జిల్లాలలో ఇంత దారుణంగా మున్నెన్నడూ గత కొన్ని ఏండ్లుగా లేదేమోనంటే ఆశ్చర్యము కాదనుకుంటాను. ప్రత్యేకించి కొన్ని జిల్లాలలో తమకు తెలుసు. మొన్న మొన్ననే మీరు ఉ డే జిల్లాలలో కూడ పెద్ద తుఫానుకు గురి అయి ప్రజలు బాధ పడుతూ ఉంటే యిప్పుడు ఆ ప్రాంతంతో మామ పరిస్థితులు ప్రత్యేకించి మెట్ట తాలూకాలలో ఉన్నట్లు మనకు కూడా తెలుసు. ఈ పరిస్థితిలో అందరి ఆలోచనలు, ఎలాచేద్దామనే భావాలకు ఆస్కారమివ్వాలనే
4-20 p. m. ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా శాసన సభను పిలిచి, ఆటు ప్రతిపక్ష నాయకులయితేనేమి, అనుభవజ్ఞులయితేనేమి, ఇటు మా పార్టీలో ఉన్న పెద్దలయితేనేమి, ఆ ప్రాంతంలో వున్న వారి భావాలు తెలుసుకొని, ప్రభుత్వం చేసిన, చేయమన్న కార్యక్రమాలు అందరి ముందు పెట్టి, వాటిపై యీ సభ యొక్క సలహా సంప్రదింపుల కొరకు పిలవడం జరిగిందని నేను ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. చాలా మంది పెద్దలు వారి ప్రాంతాలలో జరిగిన విషయాలు చెప్పారు. వారి అనుభవాన్ని పురస్కరించుకుని కొన్ని సలహాలు యిచ్చారు. వారి సలహాల వలన, వారి అనుభవాల వలన డిపార్టుమెంటు వారు చాలా ప్రయోజనం పొందినారని, పొందుతారని చెప్పడానికి నేను సావకాశిస్తున్నాను. ముఖ్యమంత్రిగారు నోట్ వారి ముందు వుంచినారు. సమగ్రంగా — కేంద్రప్రభుత్వంతో ఏమి సంప్రదింపులు జరిగింది, లేక ఎప్పుడెప్పుడేమి చేసింది, ఏ విధంగా మనరాష్ట్రాన్ని యీ ఆపదనుంచి తప్పించడానికి కేంద్రాన్ని ఏ విధంగా అభ్యర్థించింది, ఆయన తీసుకున్న చర్యలన్నీ కూడ ఈ డ్రాఫ్ట్ కండిషన్సులో వివిధ డిపార్టుమెంట్సునుండి పొందిన సహకారంతో సాధించిన విషయాలన్నీ, నోట్ లో పొందుపరచడం జరిగింది. అయితే, పెద్దలు మామూలుగా, గత పర్యాయం ఎట్లానయితే సైక్లోన్ సందర్భంలో

అన్నారో ఆ విధంగానే, ప్రభుత్వం ఎన్నిచేసినప్పటికి, ప్రజలు సంతృప్తిని ప్రకటించినప్పటికీ, ప్రతిపక్షనాయకులు మాత్రం తమ ధోరణిని అలాగే సాగించారు. కొంత మంది మంచి సలహాలు యిచ్చారు. కొంత మంది విమర్శించాలనే దృష్టితోనే వచ్చారు కాబట్టి వారిలో మార్పు వస్తుందని నేను ఊహించలేను. ఫిగర్సు తప్పు అన్నారు. బహుశా వారు దీనిని సరిగా అర్థం చేసుకోకపోవడంవలన తప్పు అంటున్నారని అనుకుంటాను. లచ్చన్నగారు—గూడూరు తాలూకాలో వర్షం పడితే మొత్తం జిల్లాలో, వర్షం పడిందని ఎట్లా తెలుస్తుంది? అన్నారు. వర్షపాతం కొలవడానికి మనకు సాధన సంపత్తి వుంది. సాంకేతిక పరిజ్ఞాన వుంది. దాని ప్రకారం చెప్పడం జరుగుతుంది. అందులో కొంచెం ఎక్కువ కావచ్చు, కొంచెం తక్కువ కావచ్చు. ఇప్పటి మనకున్న సాంకేతిక పరిజ్ఞానం ప్రకారం మనం తెలుసుకుంటాము. జిల్లా కేంద్రంలో పడితే, జిల్లా అంతటా పడిందని చెప్పటం లేదు చాలా చోట్ల వర్షపాతాన్ని లెక్కవేసే సాధన సంపత్తి వుంది. దానితో చేస్తున్నాం. అంతే కాదు, ఇంకా కొంతకాలం వర్షం లేకపోతే ఏమి చెయ్యాలని ముందుగానే ఆలోచించి — నేనిది వెంకయ్యనాయుడు గారి కోసం ప్రత్యేకంగా చెబుతున్నాను—మీరెప్పుడు కళ్ళు తెరిచారు అన్నారు వారు — ఆగష్టులో వర్షం రావలసి వున్నప్పటికి — మొట్టమొదటి డ్రైస్పెల్ ఆగష్టులో వచ్చింది. వర్షం ఎక్కువ పడడం కాదు, తక్కువపడటం లేదు వ్యవసాయానికి కావలసింది, ఎప్పుడు వర్షం పడి ఎంతకాలం డ్రైస్పెల్ వున్నది? అన్నది ప్రధానం. దీనినిబట్టి నాట్లు వెయ్యడం, వెయ్యక పోవడం జరుగుతూ వుంటుంది. ఇదేమీ అర్థం చేసుకోకుండా వారు-మీరెప్పుడు కళ్ళు తెరిచారు అని అడుగుతున్నారు. డ్రైస్పెల్ ఎంత వుంది, ఏవిధంగా వుంది అన్నది చూసిన తరువాత, ఆగష్టు రివ తేదీన ప్రభుత్వం కొన్ని లక్షల రూపాయలు డ్రింకింగ్ వాటర్ కొరకు ఇవ్వడం జరిగింది. మొట్టమొదట నేను నల్గొండ జిల్లాకు ఆగష్టు 11వ తేదీన వెళ్లాను. అక్కడ పరిస్థితి చూశాను. ఆగష్టు 18వ తేదీన సీనియర్ ఆఫీసర్సుతో, సెక్రటరీస్‌తో మీటింగు కన్వీన్ చేసి రెండు జిల్లాలకు ఒక సీనియర్ కమిషనర్‌ను పంపించినాము. ఆవిధంగా పది మంది కమిషనర్సు వరకు పంపించాము, వర్షం లేకపోతే ఏమి చెయ్యాలనే దానికి సంబంధించి రిపోర్టు తెప్పించడం జరిగింది. అప్పటికే అగ్రికల్చర్ డిపార్టుమెంటు కంటింజెంట్ ప్లాన్ క్రింద అక్కడ ఎటువంటి విత్తనాలు వున్నాయి? ఎరువులు ఎట్లా? అనేవన్నీ ఆలోచించి ఆ ప్లానును తయారుచేసింది. వార్ ఫుటింగ్‌లో యీ విపత్తును ఎదుర్కొనడానికి చర్యలు తీసుకోవడం జరిగింది. అందులో అతిశయోక్తి ఏమీ లేదని మనవి చేస్తున్నాను. అన్ని డిపార్టుమెంట్సునూ ఎలర్ట్ చేశాము. ఈ ప్రయత్నమంతా ఆగస్టులోనే ఒకటిన్నర, రెండు మాసాలకు ముందే చేయడం జరిగింది. అలాగే సైక్లోన్ కొరకు వచ్చిన సెకెండ్ టీమ్‌లో ఒక అధికారిని ఇందుకు కేంద్రం నియోగిస్తే వారికి యీ విషయం నివేదించడం జరిగింది. వారు కొన్ని జిల్లాలు తిరగడం, చూడడం జరిగింది. వారు ప్రెలిమినరి రిపోర్టు సబ్మిట్ చేయడం జరిగింది. ముఖ్యమంత్రిగారు ప్రధానమంత్రిగారికి, అగ్రికల్చర్ మంత్రిగారికి ఇద్దరికి కూడ పంపించినట్లుగా యీ రిపోర్టులోఉన్నది. లెటర్స్ వ్రాస్తున్నారు. కేంద్రప్రభుత్వంతో యీ విషయంలో టచ్‌లో పెట్టుకుని ఎప్పటికప్పుడు ఇన్‌ఫార్మ్ చేస్తున్నారు. అలాగే కేంద్రం క్లియరెన్స్ రాకముందే

వారి టీమ్ రాకముందే 22 కోట్లవరకు ముఖ్యమంత్రిగారు, జిల్లాలవారీగా రిలీజ్ చేయడం జరిగింది. అయితే, కొంత మంది సభ్యులు దీని డిస్ట్రిబ్యూషన్ రేషనల్‌గా జరగలేదన్నారు. నేను మనవిజేస్తున్నాను ఇది ప్రిలిమినరీగా యిచ్చిన డబ్బు, మేము సెకెండు ఇన్‌స్టాల్‌మెంట్ ఇచ్చేటప్పుడు అవన్నీ సర్దుబాటు చేసుకోవచ్చు. మహబూబ్‌నగర్, నెల్లూరు, ప్రకాశం యీమూడు జిల్లాలకు సైక్లోన్ సందర్భంగా ఎక్కువ మొత్తాలు యివ్వడం జరిగింది. అందువలన, ఆ జిల్లాలకు అయిదు, అయిదు లక్షలు చొప్పున ఫాడర్ కొరకు, సబ్సిడైజ్ చేసి యివ్వడం జరిగింది. అక్కడ డ్రాట్ కండిషన్స్ లేవని నేను అనడం లేదు. అక్కడ ఇంతకుముందు యిచ్చాము, కాబట్టి నిధులు సేకరించిన తరువాత, తప్పకుండా వారికి యివ్వడం జరుగుతుంది.

తరువాత; అవ్ని డిపార్టుమెంట్సును మీవద్ద ఏ వర్క్సు రెడీగా వున్నాయి అని అడిగి వాటిని బట్టి ఆయా జిల్లాలకు డబ్బు వెంటనే ఇవ్వడం జరిగింది. సుందరయ్య గారు చెప్పిన ఒక పాయింట్ ఒప్పుకుంటాను. నాగార్జునసాగర్ వంటి ప్రాజెక్టు ఏరియాస్‌లో ఖర్చు పెడుతున్నాము. ఇది డ్రాట్ కొరకు ఇచ్చిందిగదా—అన్నారు. సెంట్రల్ టీమ్ వారు ఇచ్చిన సలహా ఏమిటంటే—మీరు ప్లాన్‌లో వున్న మేజర్ ప్రాజెక్టులకు కూడా దీనిని డైవర్ట్ చేయండి. అవసరమైతే లేబర్‌ను ట్రాన్స్‌పోర్టు చెయ్యండి. అక్కడ పనులు కల్పించండి. అది పర్మనెంట్ ఎసెట్ కావడానికి అవకాశం వుంది అని సెంట్రల్ కమిటీ ముఖర్జీగారి నాయకత్వాన వచ్చిన వారు సలహా ఇవ్వడం జరిగింది. అయితే, సుందరయ్యగారు చెప్పిన విషయం కూడా తప్పకుండా ఆలోచిస్తామని, ఆలోచించడానికి ఇబ్బంది ఏమీ లేదని నేను మనవిజేస్తున్నాను.

4-30 p.m. తరువాత, డ్రాట్‌కు సంబంధించిన ఒక సీనియర్ అధికారిని కమిషనర్‌గా ఎపాయింటు చేయడంజరిగింది. సైక్లోన్‌కు ఒక కమిషనర్ వున్నారు ఈ డ్రాట్‌కు రామన్‌గారిని ప్రత్యేకంగా అపాయింట్ చేయడం జరిగింది. అలాగే మూడు రీజియన్స్‌లో—రాయ సీమలో కడపలోనో మరొకచోటో, కోస్తాకు సంబంధించి విజయవాడలో, తెలంగాణాకు సంబంధించి హైదరాబాదులో ముగ్గురు జాయింట్ కమిషనర్స్ కూడా ఆలోచన వుంది. ప్రతిదానికి హైదరాబాద్‌కు రాకుండా ఆ ప్రాంతంలో వారే నిర్ణయాలు తీసుకుని పని చేయడానికి వీలుగావుంటుందని ఆ విధంగా యీ కార్యక్రమాలను వెంటనే జరపాలని ఆలోచన చేయడం జరిగింది. సెంట్రల్ టీం వారు చెప్పినట్లుగా డబ్బు ఇస్తే దానిని ఖర్చు చేయడంలో మనకున్న మెషినరీ చాలుతుందో లేదో అనే మాట యోచన చేసి ఇప్పుడే రిటైరైన అధికారులను యంగ్‌స్టర్స్‌ను రెడీగా ఉంచండి, సీనియర్ ఆఫీసర్లు కావాలంటే రిటైరైన వారినుంచి మంచి రికార్డు ఉన్న వారిని కంట్రాక్టు బేసిస్ మీద తీసుకుని పని చేయించుకోడానికి సిద్ధంగా ఉండాలని చెప్పడం జరిగింది. అంతా సిద్ధంగా ఉంది. ఫుడ్—ఫర్—వర్క్ కార్యక్రమం గురించి సుందరయ్య గారు చెబుతూ ఇప్పుడు వచ్చేది ఇదివరకు ఖర్చు చేసిన దాని క్రింద పంచాయతీ రాజ్ వారికి మిగిలిన అవ్వు క్రింద సర్దుబాటు చేసినట్లయితే మిస్ ఎప్రాప్రియేషన్ క్రింద వస్తుందని చెప్పారు. అటువంటి అనుమానం అక్కరలేదు. ఇది వరకు ఖర్చు పెట్టిన దాని క్రింద ఏమైన

ఇవ్వవలసి ఉంటే దానిని రెగ్యులర్ ప్రోగ్రాం క్రింద ఇచ్చిన దానిలో సర్దుకోవాలి తప్ప ఇప్పుడు ఇచ్చిన దానిని ప్రత్యేకంగా డ్రాట్ క్రిందనే ఖర్చు పెట్టాలని చెప్పడం జరిగింది. దీని పాత బాకీల క్రింద చూసుకుంటే తప్పు అవుతుంది. సుందరయ్య గారు మొదట నుంచి ఫామిన్ కోడ్ గురించి చెబుతూ వస్తున్నారు. దీనికి సంబంధించిన చరిత్రలోనికిపోతే తెలంగాణా ఏరియాలో 1662 లో వచ్చిన మాన్సా రిపోర్టు ఉంది. మద్రాసుకు సంబంధించిన 1892 పాత ఫామిన్ కోడ్ ఉంది. నిజానికి అప్పటి పరిస్థితులకు ఇప్పటి పరిస్థితులకు సంబంధం లేదు.

శ్రీ పి. సుందరయ్య :— దానిని రద్దు చేయండి.

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి :— నిజానికి దానిని అనుసరించడం లేదు. గంజి కేంద్రాలు పెడితే వాటికి ఎంతమంది పోతారో దానిని బట్టి ఫామిన్ నిర్ణయించే రోజులు అవి. రోడ్ల మీద మనుష్యులు చచ్చిపోతే దానిని బట్టి ఫామిన్ ఉందని అనుకునే రోజులు. ఎప్పుడో బెంగాల్‌లో లక్షల మంది అవిధంగా చనిపోయారని అన్నారు. ఎప్పుడో చిన్నతనంలో విన్నాం, ఇప్పుడు డ్రాట్‌లో చనిపోవడమనేది లేదు. పూర్వం రోజులలో ఫామిన్ కోడ్ క్రింద గుంట తవ్వి దానిని పూడ్చితే కరువు పని అన్నారు. ఇప్పుడు వచ్చిన డిస్ట్రెస్‌ను ఫార్ట్యూస్ క్రింద మార్చుకోవాలని చాలామంది అన్నారు. ప్రభుత్వ ఉద్దేశం కూడా అదే. కేంద్ర మంత్రి గారు చెప్పింది కూడా అదే సరైన పనులు చూజ్ చేసుకోవాలని—

శ్రీ ఎన్. జయపాల్ రెడ్డి :— మంచి కంట్రాక్టర్లను చూజ్ చేసుకుని—

శ్రీ ఎన్. జనార్దన రెడ్డి :— కంట్రాక్టర్లు మీవారూ ఉన్నారు. మావారూ ఉన్నారు. అన్ని పక్షాలలోను ఉన్నారు. ఆ విషయంలోనికి పోవద్దు. కంట్రాక్టర్లు మాపార్టీ వారే ఉండరు. అందరికి సంబంధించిన వారూ ఉంటారు. అందువల్ల ఫామిన్ కోడ్‌ను బట్టి కాక ఫైనాన్స్ కమిషనర్లు విచారణ చేసిన తరువాత వారి సలహాలు తీసుకుని సంప్రదింపులు జరిపి వాటిని బట్టి చేస్తున్నాము. ఇప్పుడు గంజి కేంద్రాల పద్ధతి కాకుండా పనులు కల్పించి పేదలకు పర్చేజింగ్ కెపాసిటీ పెంచి ఫెయిర్ ప్రైస్ షాపుల ద్వారా వారికి సౌకర్యం కల్పించి చేస్తున్నాము. పసికి ఆహారం సప్లయి చేస్తున్నాము. అందువల్ల ఫామిన్ కోడ్ విషయం అక్కరలేదు అనుకుంటాను. సైక్లోన్ వచ్చినప్పటికి డ్రాట్ వచ్చినప్పటికి ప్రకృతి వైపరీత్యాలు ఏమి వచ్చినప్పటికి అప్లయి అయే మాన్యువల్‌ను లేకుండా చేయాలి అని చెప్పాను. అది జరుగుతోంది. లచ్చన్న గారు లెక్కలో పక్షపాతం అన్నారు. పెద్దలు చెన్నారెడ్డి గారు కాని నేను కాని మంత్రులు తయారు చేసిన లెక్కలు కావు ఇవి. అధికారులు తయారు చేసిన లెక్కలు. మరొకరు ప్రభుత్వంలో ఉన్నా లెక్కలను అధికారులే వ్రాస్తారు. అధికారులకు ఒక జిల్లాకు చేయాలని మరొక జిల్లాకు చేయకూడదని ఉండదు. ఒక జిల్లాకు చేసి లచ్చన్న గారి జిల్లాకు లేకుండా చేస్తే వారికి కలిగే లాభం ఏమిటి? ఏదంతా రాజకీయం అని ఆయన అన్నారు. ఏది రాజకీయమో తమరే గుర్తించండి.

శ్రీ గొతు లచ్చన్న :— గత నెల 17 వ తేదీన కలెక్టరు గారు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ నాడు ఆయన చెప్పిన దానికి ఈ పుస్తకంలో ప్రకటించిన దానికి తేడా ఉందని నేను అన్నాను. నేను ఏదో కల్పించి చెబుతున్నానని

అపార్థం చేసుకోవద్దు. కలెక్టరు గారి రిపోర్టు తెప్పించి చెప్పాలంటే చెబుతాను. కలెక్టరు చెప్పినదానికి భిన్నంగా వున్న దానికి తేడా వుంది, కనుక కలెక్టరు చెప్పింది ఎందుకు మారిందంటే జనార్దన రెడ్డి చెయ్యి అందులో ఉందని చెప్పడానికి నాకూ సాహస్యం లేదు. కాని నేను చెప్పింది వాస్తవం.

4-40 p. m.

శ్రీ ఎన్. జనార్దన రెడ్డి :— ఎనక్షర్ 8 లో రెయిన్‌ఫాల్ బేసిస్ మీద వచ్చిన సిట్యుయేషన్. శ్రీకాకుళం జిల్లాలో అంతా బాగున్నదని కాదు. పంట ఎంత శాతం పోయిందనేది ఉంది. రెయిన్‌ఫాల్ మీదనే డ్రౌట్ ఆధారపడదు. డ్రై స్పెల్ మీద ఆధారపడి ఉంటుంది. శ్రీకాకుళం కాని చిత్తూరు కాని రెయిన్ ఎక్కువగా పడినంత మాత్రంచేత వారికి వచ్చిన ఫిక్స్‌డ్ గ్రాంట్లు విషయంలోను మిగతా గ్రాంట్లు విషయంలోను లోపం జరుగలేదు. శ్రీకాకుళం జిల్లాకు తక్కువ వచ్చింది అనడానికి ఆస్కారం లేదు. డ్రింకింగ్ వాటర్ విషయమై సుందరయ్య గారు చెప్పారు, రూరల్ ఏరియాలో డ్రింకింగ్ వాటర్ కోసం కేంద్ర ప్రభుత్వాన్ని 24 కోట్లు అడిగాము. వారు డిసైల్సు ఇవ్వాలని అడిగారు. కొంత వరకు ఇచ్చాము. మిగితావి కూడా ఇస్తాం. మా వెంకయ్య నాయుడు గారు ఎప్పుడు మాట్లాడినా మామూలు రాజకీయమే మాట్లాడుతారు. నెల్లూరు జిల్లాలో అధిక వర్షపాతం ఎక్కడైనా పడితే అది ఆయన నియోజక వర్గమైన ఉదయగిరిలోనే పడింది. నెల్లూరు జిల్లాలో కాస్త వచ్చింది. కాని క్షామం వచ్చిందని చెప్పుకోవలసిన పరిస్థితి అక్కడ లేదు. ఏదిఏమైనప్పటికి, ఇటువంటి విషయాలలో రాజకీయాలు, ఇందిరా గాంధి భోలియా లవతల పెట్టి ఏమి చేద్దాం అనే విషయంలో సలహాలు ఇవ్వాలి. ముఖ్య మంత్రి గారు ఢిల్లీలో ఉండినా ఎక్కడ ఉండినా పనులకు సంబంధించి ఏ చిన్న విషయంలోను పొరపాటు జరుగలేదు. అంతా సక్రమంగా జరిగింది. ఢిల్లీలో ప్రధాన మంత్రి గారిని కలిసినా ఏవో ప్రభుత్వాలు గురించి ఆలోచించారంటే పొరపాటు. అక్కడ ఏ ప్రభుత్వం ఉన్నప్పటికి గౌరవిస్తూ వచ్చాం. రాజేశ్వరరావు గారు ప్రతిపక్ష సహకారం తప్పకుండా ఉంటుంది అన్నారు. అందుకే ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఈ డబ్బును పర్మనెంటు ఎసెట్సు కోసం వాడుకోవాలని అన్నారు. రోడ్లకు వద్దని మేము అనలేదు కాని రోడ్లకు కాకుండా పర్మనెంటు ఎసెట్స్ క్రియేట్ చేయడానికి ఈ డిసైన్‌ను ఫార్ట్యున్‌గా మార్చడానికి ప్రతికాలు వేసి జరుపుతాము. దీనిని మరొక చోటికి షిఫ్ట్ చేసి ఏనా అవిధంగా ఎసెట్స్ క్రియేట్ చేసుకోవాలని ఉద్దేశం. కరీంనగర్ జిల్లాలో 6 కోట్లకు స్కీములు రెడీగా ఉన్నాయని ఆయన అన్నారు. అవసరమైనప్పుడు వ్యవధినిబట్టి ఆర్థిక వనరులు వాటికి సమకూర్చడం జరుగుతుంది. ఒక ఫేజ్‌డ్ ప్రోగ్రాం క్రింద వీటికి వనరులు సమకూర్చడానికి అవకాశం ఉంటుంది.

జిల్లా అఖిల పక్ష కమిటీలు వున్నా కన్వీన్ చేయలేదని అన్నారు కొంత మంది. 11 జిల్లా కలెక్టర్లనుంచి రిపోర్టులు వచ్చినవి. ఒక జిల్లా తప్ప తక్కిన జిల్లాల్లో మీటింగులు కన్వీన్ అయినట్లు వుంది. దీనిలో ఎందుకు మార్పు తీసుకు వచ్చారు అని సుందరయ్యగారు అన్నారు. సైక్లోన్ సందర్భములో ఏర్పాటు చేసినట్లుగా చేయాలని అన్నారు. అట్లా వుండేటట్లు చూడడానికి ప్రయత్నిస్తా

చేస్తాను. కొత్తగా పైర్లు వెడితే ఎరువులు లేవు, పెస్టిసైడ్స్ లేవు అని శోభనా ద్రీశ్వరరావుగారు అన్నారు. కంటింజెంట్ ప్లాన్ ప్రకారం మేన్యూర్స్ వున్నాయి, పెస్టిసైడ్స్ వున్నాయి. క్వాలిటీ విషయంలో కూడా వ్యవసాయ మంత్రిగారు శ్రద్ధ వహిస్తున్నారు. ఎలాంటి అపోహాలను పెట్టుకొనవలసిన అవసరం లేదు. ప్రభుత్వమిచ్చిన నోట్ చదివి వుంటే చాలమట్టుకు అనుమానాలకు అవకాశం వుండేదికాదు. డెల్టా ఏరియాలలో వాటర్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ బాగుచేస్తే బాగుంటుంది, దానికి 110 కోట్లు ఖర్చు అయినా వెంటనే చేక్ అప్ చేయాలని శ్రీ బాపిరాజుగారు అన్నారు. అది ఎంత వరకు సాధ్యమో ఈ ఫండ్స్ డ్రౌట్ ఏరియాలలో ఖర్చు పెట్టవలసి ఉంటుందని సలహా యిచ్చారు. వరల్డ్ బ్యాంక్‌నుంచి సహాయం తీసుకోవాలని అన్నారు. అది ప్రత్యేకముగా చూసుకొనవలసి వుంటుంది. వరల్డ్ బ్యాంక్ లోను గురించి ముఖ్య మంత్రిగారు సంప్రతింపులు ప్రారంభించారు. వరల్డ్ బ్యాంకు సహాయం వాడుకోవాలనే ప్రయత్నముతో వున్నాం అది సత్ఫలితాలనిస్తుందనే నమ్మకం ఉంది. స్పిల్ ఓవర్ వర్క్స్ తీసుకొంటున్నారు, కొత్త వర్క్స్ చేక్ అఫ్ చేయడం లేదని అన్నారు. కలెక్టర్ల మీద కంట్రోలు పెట్టారని అన్నారు. ఒక ఐటమ్‌పైన ఖర్చు చేయడం కాకుండా ఆ ఫండ్స్ యింకొక ఐటమ్‌కు డైవర్ట్ చేసి ఖర్చు పెట్టే అధికారం కలెక్టర్లకు యివ్వడం జరిగింది, రిజిడ్ పాలసీ ఏమి లేదు. స్థానిక అవసరాలకు దృష్టిలో పెట్టుకొని పెర్మనెంటు మెజర్స్ తీసుకుంటే బాగుంటుంది. కలెక్టరు, రిలీఫ్ కమిటీ కూర్చొని చేయడానికి అవకాశం వుంటుంది అని మనవిచేస్తున్నాను. వెంకటేశ్వర రావుగారు యఫ్.సి.ఐ. యిచ్చే రైస్ తీసుకువచ్చి యిచ్చారు. సుందరయ్యగారు కూడా యఫ్.సి.ఐ. గురించి చెప్పారు భానుప్రకాశ్ గారు యిక్కడ వున్నపుడు ముఖ్యమంత్రిగారు దీని విషయం చెప్పారు. యఫ్.సి.ఐ. క్వాలిటీ బాగాలేదని, తక్కువ ధరకు కొంటున్నారు. రైస్ అమ్మేటపుడు క్వాలిటీని చూడడం లేదనే విషయం వచ్చినపుడు వెంటనే అధికారులను పిలిచి మంచిది కాదనుకొనే రైస్ యివ్వవద్దని చెప్పారు. మంచి క్వాలిటీ తీసుకోవాలని అన్నారు. ఫేయిర్ ప్రైసెస్ షాప్స్ గురించి చెప్పడం జరిగింది. సివిల్ సప్లయిస్ కమిషనర్ శ్రద్ధ వహించి అక్కడకు వెళ్లి క్వాలిటీ విషయంలోపైన వారితో సంప్రతించి అస్యూరెన్స్ తీసుకొన్నారు. ఇక పైనక్వాలిటీ తక్కువరకం సప్లయిచేయడం జరగదని ఆశిస్తున్నాం. ఇటువంటివి జరిగితే అధికారులపైన చర్య తీసుకొంటామని చెప్పాం. మన అధికారులు వారితో టచ్‌లో వున్నారు, పోతిన చిన్న గారు విజయవాడ మంచి నీటి విషయం చెప్పారు. కొంతమంది సభ్యులు వారి వారి నియోజకవర్గాలలోని ప్రాజక్టుల గూర్చి చెప్పారు. అవి చేయడానికి వీలు వుంటుంది. కాదు అని చెప్పడం కాదు వారిని పెర్మనెంటు అసెట్స్‌గా శాశ్వతంచేయడానికి ఏర్పాటు చేయడం జరుగుతున్నది. మండలి కృష్ణారావుగారు వాలంటరీ ఆర్గనైజేషన్స్‌ని వాడుకోవాలన్నారు. మనకువున్న వనరులతో సహాయం చేయడానికి, ఇతర ఆర్గనైజేషన్స్‌తో కాంటాక్టు చేయడం జరుగుతున్నది. కేర్ సంస్థతోగాని, యితర సంస్థలతోగాని కాంటాక్టు చేసి పెర్మనెంటు ఆసెట్స్‌కి ఎంతవరకు ఉపయోగపడుతుందని చూస్తున్నారు. వారిని ఇన్‌వాల్వ్ చేయాలనే ఆశతో వున్నాము. వారిచ్చిన సలహాలను తప్పకుండా ప్రభుత్వం గుర్తుకు తెచ్చుకొంటుంది. ఎక్కడైనా. ఏమైనా

తప్పులు జరిగితే శాసన సభ్యులు వారివారి ప్రాంతాలలోని విషయాలను ప్రభుత్వ దృష్టికి తెస్తే వాటిని సరిదిద్దడానికి రాష్ట్రస్థాయిలో సంఘము వుంది. దానిని త్వరలో కన్‌వీన్ చేస్తున్నాం. జిల్లాలకు వెళ్లి గౌరవసభ్యులు విషయాలను తెలుసుకోవాలని చెబుతున్నాను. విశాఖ జిల్లాకు పోతే అక్కడ చెరువులలో నీరు వుంది. అంత మాత్రాన అక్కడ పంటలు బాగా వున్నాయి కనను. ఉన్న పరిస్థితులను, భవిష్యత్తులో ఎదుర్కొనే యిబ్బందులను బేరీజు వేసుకొని ప్రభుత్వానికి సలహాలు ఇస్తూ ఈ కార్యక్రమాన్ని కొనసాగించడానికి ప్రభుత్వానికి తోడ్పడు తారని ఆశిస్తూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— అధ్యక్షా, రాజకీయాలను గురించి మాట్లాడడం వెంకయ్యనాయుడుగారికి అలవాటు కనుక వారు అట్లా మాటాడి నారు అన్నారు. నాటకాలు వేయడానికి నేను యిక్కడకు రాలేదు. రాజ కీయాలను గురించి మాటాడడానికే వచ్చాను కనుక వాటికోసము పోట్లాడు ను. ముఖ్యమంత్రిగారు నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు వచ్చినపుడు సైక్లోన్‌లో దెబ్బ తిన్న స్కూల్ బిల్డింగులు కాని, చెరువుల మరమ్మత్తు కాని ఎంత డబ్బు అయినా ఖర్చు పెట్టి చెక్ అప్ చేయాలి, సెక్రటేరియట్‌ని తాకట్టు పెట్టి అయినా సరే డబ్బు యిస్తానన్నట్లుగా చెప్పారు. దానిని నేను అఫిషియట్ చేస్తాను. నెల్లూరు జిల్లాలోని ప్రతి సమితిలోను 30 ఎలిమెంటరీ స్కూల్ బిల్డింగుల కప్పులు ఎగిరిపోయాయి. వాటికి ప్రభుత్వం డబ్బు యిచ్చినందువల్ల పూర్తిచేసుకొనక పోతున్నామని అన్నారు. స్కూలు బిల్డింగ్స్, రోడ్స్ 8 వ పేజ్‌లో పడి వాటిని ఆపివేస్తున్నారు. నెల్లూరు, ప్రకాశం, మహబూబ్‌నగర్ జిల్లాలో ఇంతకు ముందే సైక్లోన్ వర్క్స్ వున్నాయి. అది ఖర్చు పెట్టిన తరువాత యిస్తామన్నారు సంతోషము. ముఖ్యమంత్రిగారు, యిచ్చిన హామీ సంతోషముగా వుంది కాని జరిగింది ఏమీ లేదు. పంచాయతీరాజ్ 8 కోట్లు అడిగితే ఒకటిన్నర కోట్లు యిచ్చాం. చీఫ్ ఇంజనీరుతో మీటింగు జరిపి కోటి రూపాయలు పాస్ చేసు కోండి అన్నారు. ఆప్పుడైనా పనులు మొదలు పెట్టకపోతే ఎపుడు పనులు జరుగు తాయి? జాయింట్ కమీషనరును వేశామన్నారు. సైక్లోన్ రిలీఫ్ కమీషనరుగా నెల్లూరు జిల్లాలో వున్న రామన్‌గారిని 4 రోజులలో స్పెషల్ ఆఫీసర్ అంటూ డ్రాట్ రిలీఫ్ కమీషనరుగా వేశారు. యింకొక క్రైసిస్ వస్తే దానికి వేస్తారేమో. అందువల్ల శివపేజ్‌లో వున్న వర్క్స్‌కి డబ్బు శాంక్షన్ చేస్తున్నారా లేదా? దానికి తీరకాలు యిచ్చారా? డ్రాట్ ఫండ్స్ యిచ్చే పరిస్థితి కన్పించడం లేదు. పెండింగ్ వర్క్స్‌కి డబ్బు యిస్తారా లేదా?

4-50 p. m.

శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి :— వారు డ్రాట్, సైక్లోన్ గురించి అడిగారు. ముఖ్యమంత్రిగారు మూడవ పేజ్‌లో చెక్ చేయమన్నారు. ఇక్కడకు వచ్చి ఆర్డర్ ఇచ్చారు. నెల్లూరు శాసనసభ్యులు ముఖ్యమంత్రిని తిరుపతిలో కలుసుకుని చెప్పగానే చర్య తీసుకున్నారు రామన్‌గారిని వేసి తీసేశారనిచెప్పారు. అక్కడకు వెళ్లి కలెక్టరుకు అసిస్ట్ చేయవ సిందని సంపించాము కాని పర్మనెంట్‌గా ఎప్పా యింట్ చేయలేదు అందువల్ల రామన్‌గారు అక్కడ వున్నారు. దానికి, ఆపరేషన్స్‌కు సంబంధం లేదు.

శ్రీ ఎన్ రాఘవరెడ్డి (నల్గొండ) :— స్పిల్ ఓవర్ వర్క్స్ తీసుకోవడం వల్ల రైతులకు ప్రయోజనం కల్గడం లేదు. బావులు త్రవ్వడం, తక్కువీలు ఇవ్వడం కూలీలకు పని కల్పించడం చేయాలి. మా జిల్లాకు వచ్చినప్పుడు కేంద్ర టీమ్‌కు, రాష్ట్ర టీమ్‌కు, మంత్రులకు చెప్పుకున్నాము. కాని ఇంతవరకూ ప్రభుత్వం దాని గురించి ఆలోచించలేదు. లెక్కలు మేము తయారు చేయలేదు. అధికారులు తయారుచేశారని చెప్పారు. హుజూర్‌నగర్ ఎక్కువగా కరువుకు గురి అయిన ప్రాంతం. సాగర్ క్రింద 160 గ్రామాలలో 130 గ్రామాలు కరువుకు గురి అయ్యాయి. తక్కువగా గురిఅయిన ప్రాంతాలను ఎక్కువగా గురి అయినట్లు. ఎక్కువగా గురి అయిన ప్రాంతాలను తక్కువగా గురి అయినట్లు వారు ఇటువంటి తప్పులు దిద్దికపోతే ఎలా? నల్గొండ జిల్లాలో 70 వేల బావులకు ఇవ్వాల్సివుంది. అది ఇస్తారా?

శ్రీ ఎన్.జనార్ధన రెడ్డి:-నల్గొండజిల్లాలో బావులనుతీసుకోవాలని చెప్పారు. వారు అక్కడ స్థానికంగా వున్న రెవ్యూ కమిటిలో సభ్యులు. జిల్లా కలెక్టరుతో..

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— ఈ డబ్బు డైవర్ట్ చేయటానికి వీలులేదని కలెక్టరు చెప్పారు.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :— కలెక్టర్ ఈజ్ ఎంపవర్డ్‌టు డైవర్ట్ అని జి.వోలో వుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— బావులు ఇండివిడ్యువల్ యాజమాన్యం క్రిందకు వస్తాయి కనుక ఈ డబ్బును డైవర్టు చేయడానికి వీలులేదని కలెక్టరు స్పష్టంగా చెప్పారు. కావాలంటే మీ పార్టీ సభ్యులను కూడా అడగండి.

శ్రీ ఎన్.జనార్ధనరెడ్డి:—మీరు నా వద్దకురండి. కలెక్టరుతో మాట్లాడతాను. హుజూరాబాద్‌లో రెయిన్ ఫాల్ గురించి చెప్పారు. వర్షపాతాన్ని బేస్ చేసుకొని తయారు చేసిన లెక్కలు ఇవి. అంతేకాని పైరు నాటిన దాని మీద వేసింది కాదు. పంట ఎంత పోయిందో మరొక పేజీలో వుంది.....

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—విశాఖపట్టణం, శ్రీకాకుళం, విజయనగరం, ఈ మూడు జిల్లాలకు ముందు ఇండికేషన్‌గా మైనర్ ఇరిగేషన్ క్రింద 92 లక్షలు ఇస్తాము కావలసిన పథకాలు తయారుచేయండి అని చెప్పారు. ఆల్టిమేట్‌గా 81 లక్షలు ఇచ్చారు. కోత పెట్టింది 61 లక్షలు. రాష్ట్ర మొత్తం మీద ఇద్దాం అనుకున్నది 8 కోట్లు అయితే అందులో అర కోటి తగ్గింది అన్నారు. రాష్ట్ర మొత్తం మీద 50 లక్షలు తగ్గితే ఈ మూడు జిల్లాకు 61 లక్షలు ఎలా తగ్గింది? ఇంతకుముందు జరిగిన దాని గురించి అడగడం లేదు. ఇకముందు అయినా దానిని సర్దడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం మంచిది 14 వేల బోర్ వెల్స్ పథకం చేస్తాం, అందులో 4 వేలు ప్రభుత్వం తరపున జరుగుతుందని చెప్పారు. 10 వేలు ప్రైవేటు కంట్రాక్టర్లకు ఇవ్వడం జరిగింది, కొన్నిటికి కనీసం సైట్ చూపలేదు, అనేక స్థలాలతో పని ప్రారంభం కాలేదు. అనేక చోట్ల పంప్ సెట్స్ ఫిక్స్ చేయలేదు, అది నిజం కాదా? వాటి గురించి ఏమీ చర్య తీసుకుంటారు?

శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి:— మైనర్ ఇరిగేషన్‌కు శ్రీకాకుళం జిల్లాకు 10 లక్షలు, విశాఖపట్టణంకు 21 లక్షలు విజయనగరంకు 23 లక్షలు ఇచ్చాము. ఇంతేగాక మంత్రి పద్మనాభరాజుగారు వెళ్లినప్పుడు అక్కడి స్థానికులు రిప్రజెంట్ చేసిన తరువాత సరైన తేది చెప్పలేను కాని మరో 25 లక్షలు ఇవ్వడం జరిగింది.

శ్రీ ఘాట్టం శ్రీరామమూర్తి :— పి డబ్లియు,డి., మైనర్ ఇరిగేషన్ క్రింద 92 లక్షలు ఇస్తామని ఇండికేషన్ ఇచ్చి వెనక్కు వెళ్లారు.

శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి :— అది ప్రిలిమినరి గ్రాంటు, అవసరాన్ని బట్టి వర్క్ కు కేకవ్ చేశాక గ్రాంట్ రిలీజ్ చేస్తాము. అందులో ఇబ్బంది లేదు. అక్కడ ఇచ్చింది ఖర్చు కాలేదు. శ్రీరామమూర్తిగారు ఎవెర్చి హెన్షన్స్ పెట్టుకోనక్కరలేదు, అవసరమైతే తప్పకుండా ఇసాము. బోర్ వెల్స్ పంచాయత్ రాజ్ చేస్తుంది.

శ్రీ పి. సుబ్బయ్య:— డ్రాట్ ఏరియాగా డిక్లేర్ కాలేదని కలెక్టరు చెబుతున్నారు. ఓబులరెడ్డి జిల్లా ఎడ్వైజరి కమిటికి అధ్యక్షత వహించినప్పుడు వచ్చినప్పుడు కరువు ఎలా వున్నదో స్వయంగా చూశారు. అక్కడ ఏకగ్రీవంగా తీర్మానం పాస్ చేసి ప్రభుత్వానికి పంపడం జరిగింది. అక్కడ జరిగిన కేటాయింపులు చెబుతాను. ఎర్రగుండపాలెంకు 41 లక్షలు శాంక్షన్ చేసి 30 లక్షలు కోశారు. సైక్లోన్ వర్క్స్ క్రింద మూడవ ఫేజ్‌గా తీసుకున్నారు. ఇప్పుడు కోసిన 30 లక్షలను మార్కాపురం, గిద్దలూరు, ఎర్రగుండపాలెం లకు ఇస్తారా? ఫామిన్ కోడ్‌ను సవరిస్తారా? ఆపరియాలను కరువు ప్రాంతాలుగా ప్రకటిస్తారా?

శ్రీ కె. వెంకటేశ్వరరావు.— మెహబూబ్‌నగర్ డ్రాట్ ఏరియా, ప్రభుత్వం దానిని నిర్లక్ష్యం చేసి ఒక్క పైసా కూడా రిలీఫ్ వర్క్స్ కోసం కేటాయించలేదేమి అని అడిగితే మంత్రిగారు సైక్లోన్‌లో కేకవ్ చేసిన పనులు చాలా వున్నాయి, ఆ ఫండ్స్ పూర్తిగా ఖర్చు చేసిన తరువాత ఆలోచిస్తామని చెప్పారు. 500 లక్షలరూపాయల వర్క్స్ కేకవ్ చేస్తే 200 లక్షలు రిలీజ్ చేశారు. అదంతా ఖర్చయింది. మైనర్ ఇరిగేషన్ క్రింద 50 లక్షల బిల్స్ పే చేయవలసివుంది. ఫుడ్ ఫర్ వర్క్ క్రింద 17 లక్షలు బాకి వుంది. వాటికి సమాధానం చెప్పకుండా కొత్త ప్రపోజల్స్ పంపండి. డబ్బు ఇస్తామని చెప్పడం అర్థం కాకుండా వుంది....

శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి:— ఫ్యామిన్ కోడ్‌ను సవరించాలని సుబ్బయ్య గారు చెప్పారు. ఒక్క ఫ్యామిన్‌కే కాకుండా సైక్లోన్‌కు సంబంధించి కూడా ఒక మాన్యువల్ తయారు చేస్తామని చెప్పాను. నేను చెప్పినప్పుడు మీరిక్కడ లేరు. డ్రాట్ అని డిక్లేర్ చేయాలని చెప్పారు. వారు ఒక అపోహలో వున్నారు. అది డిక్లేర్ చేసేది కాదు. జిల్లా కలెక్టరు అక్కడ పడిన వర్షం బట్టి చూస్తారు దానిని మేము ఆమోదిస్తాము. ఇక్కడ మార్చేది చేర్చేది లేదు. వర్షం పడిన దానిని బట్టి చేస్తారు. వర్షం పడినా వంట లేనిచోట కూడా సహాయం చేయాలి. అంతేగాని డ్రాట్ అని డిక్లేర్ చేయడం అనేది లేదు.

నెల్లూరు, ప్రకాశం, మహబూబ్‌నగర్ జిల్లాల గురించి వెంకటేశ్వరరావుగారు చెప్పారు. అక్కడ తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. సహాయం అందించడం జరుగుతుంది.

(శ్రీ ఎన్.పి.వెంకటేశ్వర చౌదరి:—అధ్యక్షా, చిత్తూరు పట్టణంలో త్రాగు నీటి ఎద్దడి వుంది. మిగతా జిల్లాలలో మునిసిపాలిటీస్ కొత్త స్కీమ్స్‌ను తీసుకుంటున్నాయి. కాని ముఖ్యమంత్రిగారు యిచ్చిన పుస్తకములో చిత్తూరు జిల్లా గురించి చెప్పలేదు. కాళహస్తి, చిత్తూరు పట్టణములో త్రాగునీటి యిబ్బందిని తొలగించడానికి స్కీమ్స్ తీసుకోవాలని కోరుతున్నాను. 5-00 p.m.

(శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:— సహాయం చేయగూడదని కాదు. నిన్ననే కాళహస్తి, చిత్తూరు తిరిగి వచ్చాను. అక్కడ ఎలార్మింగ్ సిట్యుయేషను ఏమీ లేదు. తప్పకుండా సహాయం చేయవలసినప్పుడు చేస్తాము.

SEATEMENT BY THE CHIEF MINISTER

REVISED OFFICE TIMINGS.

Dr. M. Channa Reddy :—Mr. Speaker, Sir, the Government had introduced revised office timings in June, 1979. With the on-set of Winter, the Government have decided to change the office timings.

The timing now be from 9-30 a.m. to 5-00 p.m. with an half-an-hour interval for offices located within the Secretariat and from 9-00 a.m. to 4-30 p.m. for the offices located outside the Secretariat. The Office timings of the Districts will be from 9-30 a.m., to 5-00 p.m. Saturday and Sunday will continue to be weekly holidays. The office timings for Secretariat and Offices outside the Secretariat have been staggered by half-an-hour with a view to facilitate the transport arrangement. This will help the public transport system to take the office going public in Twin Cities without much inconvinience and rush. These revised timings will come into force with effect from 15th October, 1979.

(హర్షధ్వానాలు)

(శ్రీ యం. వెంకయ్యనాయుడు:— అధ్యక్షా, ఆలస్యంగా అయినా మేము చెప్పిన దానిని వారు ఒప్పుకున్నారు. వారికి ఒప్పుకునే బుద్ధిని కలిగించినటువంటి భగవంతుడికి ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

డాక్టరు యం. చెన్నారెడ్డి :—వారు సరిగా అర్థం చేసుకునే బుద్ధిని భగవంతుడు వారికి ప్రసాదించుగాక.

(శ్రీ ఎన్. జయపాల్ రెడ్డి:—ముఖ్యమంత్రిగారు ఆఫీసు టైమింగ్స్ మార్చినారు. వింటర్ కోరకు గాకుండా ఎర్మనెంటుగా వుంచితే బాగుంటుందని కోరుతున్నాము. ఆ సైడ్‌నుండి వీడున్నర అన్నప్పుడు సభ్యులు చప్పట్లు కొట్టారు, యిప్పుడు తొమ్మిదిన్నర అన్నప్పుడు చప్పట్లు కొడుతున్నారు.....

డాక్టరు యం. చెన్నారెడ్డి:—అది వింటర్‌కు అని చప్పట్లు కొడుతున్నారు.

(శ్రీ ఘాట్టం శ్రీరామమూర్తి:—ఇది పర్మిశీజనుకు ఒకమారు మారుతూ వుంటుందా? పీజనల్ కండిషన్‌ను బట్టి వుంటుందా?

మిస్టర్ స్పీకరు:—మారివందుకు సంతోషించండి.

NON-OFFICIAL BUSINESS:

(a) NON-OFFICIAL BILL:

The Andhra Pradesh Legislature Proceedings (Protection of Publication) Bill, 1979.

Sri Bhattam Sreerama Murthy:— Sir, I beg to move for leave to introduce the Andhra Pradesh Legislature Proceedings (Protection of Publication) Bill, 1979.

Mr. Speaker:—Motion moved.

The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Legislature Proceedings (Protection of Publication) Bill, 1979."

The Motion was adopted and the Bill was introduced.

(b) NON-OFFICIAL RESOLUTION

re: Extending by Ten Years the Rules of Reservation to the Scheduled Castes, Scheduled Tribes in the Legislature and in Employment.

Sri B. Machinder Rao:—Sir I beg to move:

"This House recommends to the State Government to prevail upon the Central Government to extend by ten years from 1980 to 1990 the rule of reservation to the Seheduled Castes/Scheduled Tribes in the Legislatures and in Employment, as the said down trodden community has not yet acquired equal status with the other communities, in the Society."

Mr. Speaker:—Motion moved.

Sri B. Machinder Rao: —Speaker, Sir, though more than 30 years were over after independence, the Scheduld Castes and other Communities have not come up to the minimum standards with the other communities. It is necessary that the reservations should be extended for over 10 years more till the Nation feels that these Communities have come up to the satisfactory standard.

Therefore, I request the Leader of the House and Leaders of the Opposition to support this Resolution and recommend to the Central Government for implementation. I am not going into the details. I hope that the Leader of the House and other Leaders of the Opposition would speak and support this Resolution.

Dr. M. Channa Reddy:—Sir, this is an accepted fact all over the contry by all parties. There is no question of discussion We also support the Resolution

శ్రీ యం. వెంకయ్యనాయుడు:—ముఖ్యమంత్రిగారు వారంతట వారు చెప్పడం సంతోషమే.

డాక్టరు యు. చెన్నారెడ్డి:—అది రహస్యం కాదు. దేశమంతా ఒప్పుకున్నదే.

శ్రీ యు. వెంకయ్యనాయుడు:—ఒప్పుకున్నదే. కాని దేశములో జరిగే పరిస్థితులు వచ్చే స్టేటుమెంటును చూస్తే అనుమానాలువస్తున్నాయి. ఎలక్షన్లు వాయిదాలాంటివి-ఈ విధంగా శాసనసభలో చర్చించారనే విషయం బయట జనానికి తెలియడం మంచిది. అందుకని చర్చ జరిగితే మంచిది

మిస్టరు స్పీకరు:—చర్చించడం రెజల్యూషను పాసు చేయడానికే కదా ఏకగ్రీవంగా ఒప్పుకునే తీర్మానము పైన చర్చ ఎందుకు?

శ్రీ పి. జనార్థన రెడ్డి:—30 సంవత్సరాలు అయినా అభివృద్ధి కాక పోవడానికి కారకులు ఎవరు? ఇక్కడ కూర్చున్నవారు కాదా?

Mr. Speaker:—The question is :

"This House recommends to the State Government to prevail upon the Central Government to extend by ten years from 1980 to 1990 the rule of reservation to the Scheduled Castes/Scheduled Tribes in the Legislatures and in Employment, as the said down-trodden community has not yet acquired equal status with the other communities, in the Society."

The Resolution was adopted unanimously.

ANNOUNCEMENT

re: Joining of Sri K. Prabhakara Reddy : Deputy Speaker, in the Congress (I) Legislature Party.

Mr. Speaker:—I am to announce to the House that I have received a letter from Sri K. Prabhakara Reddy informing that he has joined the Congress (I) Legislature Party.

(Interruptions)

Sri S. Jaipal Reddy:—We have not seen him here for the last three days.

(Interruptions)

Mr. Speaker:—I have also received another letter from the Leader of the Congress (I) Legislature Party informing that Sri K Prabhakara Reddy has been admitted into the Congress (I) Legislature Party.

(Interruptions)

5-10 p. m.

(శ్రీ పి. సుందరయ్య:—అధ్యక్షా, అపోజిషను తరపునుంచి ఒక సాంప్రదాయంగా డిప్యూటి స్పీకరును తీసుకున్నారనుకోండి. ఇప్పుడు డిప్యూటి స్పీకరుగా ఉన్నవారు అపోజిషనునుంచి రూలింగు పార్టీలోకి వెళ్లారు. దానితోబాటు వారు డిప్యూటి స్పీకరు పదవికి కూడా రాజీనామా పంపించి ఉంటే చాలా హుందాగా ఉండేది అపోజిషనునుంచి డిప్యూటి స్పీకరుగా ఒకరిని తీసుకోవాలని కన్వెన్షను క్రింద పెట్టుకున్నాము. అపోజిషనునుంచి డిప్యూటి స్పీకరుగా ఆయనను ఎన్నుకున్నారు. కనుక ఆయన అపోజిషనునుంచి కాంగ్రెస్-ఐ పార్టీలోకి వెళ్లారు కనుక వెంటనే డిప్యూటి స్పీకరు పదవికి కూడా రాజీనామా చేస్తే బాగుండేది. ఇప్పుడు వారి పొజిషను ఏమిటి? ఇప్పుడు ఆ కన్వెన్షన్‌ను గవర్నమెంటు తోసి పారవేస్తుందా? ఆ రోజున హౌస్ అంతా కలసి ఆ కన్వెన్షన్‌ను అంగీకరించాము.

Mr. Speaker:—I think the Government is making note of what you are saying.

(శ్రీ నిహెచ్. రాజేశ్వరరావు:—ఇది అపోజిషను ప్రిరోగేటివ్. అపోజిషను పార్టీలకు ఉన్నటువంటి ఒక అపూర్వమైన అధికారం అది. దానిని మేము వదలదలచుకోలేదు. ఎవరో లాక్కొని పోతామంటే పోవడానికి వీలు లేదు. అది మాకు ఇచ్చివేసి వారిని పొమ్మనండి.

(నవ్వులు)

Mr. Speaker:—It is for the Government to accept it. I have no say in this matter.

Sri P. Sundrayya:—The Government has got the majority. It can change the conventions. But it should inform us. Now, a new convention is going to be established.

As per our Convention the Speaker would be from your choice and the Deputy Speaker would be from the Opposition, especially from the major opposition party.

Mr. Speaker.—They are hearing what you are saying. It is for the Government to say any thing.

(శ్రీ పి. సుందరయ్య:—లీడర్ ఆఫ్ ది హౌస్‌గా ముఖ్య మంత్రిగారు ఉన్నారు. డిప్యూటి స్పీకరు జనతా పార్టీనుంచి రాజీనామా చేసానని అన్నారు. దానిని నేను అంగీకరిస్తున్నానని కాంగ్రెస్-ఐ పార్టీ తరపున ముఖ్యమంత్రిగారు మీకు ఇచ్చారు. ఇచ్చినప్పుడు దానిని గురించి ముఖ్యమంత్రిగారు చెప్పాలి. అపోజిషను తరపున డిప్యూటి స్పీకరును ఎన్నుకున్నాము. ఇప్పుడు ఆ కన్వెన్షనును మేము మానివేసి మా పార్టీ తరపున డిప్యూటి స్పీకరును పెట్టదలచుకున్నాము అని ముఖ్యమంత్రిగారు డిక్లేర్ చేస్తే మేము ఏమి చేయలేము.

Let him declare like that. Let them declare that the Deputy Speaker would also belong to their party from tomorrow onwards. They Should come out. What about tomorrow?

మిస్టరు స్పీకరు:—కన్ వెన్షను రేపు ఎట్లాగ ఉంటుందని అడిగితే నేను ఏమి చెప్పగలను?

Sri P. Sundarayya:—We want a clarification. Let the Government say about it.

మిస్టరు స్పీకరు:—అది రూలు అయితే అప్ హోల్డు చేయడమో, చేయక పోవడమో చేయవచ్చు.

(శ్రీ) యం. వెంకయ్యనాయుడు:—అధ్యక్షా, మీరు అడ్వకేటు మీకుకాగా తెలుసు. ఎవరైనా డైవర్సు ఇచ్చినప్పుడు తీసుకున్న కట్నం ఇచ్చిపోతారు. తీసుకున్న కట్నం సంగతి దేవుడెరుగు, అత్తగారి ఆస్థికూడా తీసుకొని పోతాను అంటే ఎట్లాగ? ఇది లా కు, మోరల్ ప్రిన్సిపుల్సుకు విరుద్ధంగా వుంది.

(నవ్వులు)

Mr. Speaker:—There is no law about it here.

(శ్రీ) కె. బాపిరాజు:— అధ్యక్షా, లచ్చన్నగారు, మరికొంతమంది జనతా నుంచి జనతా ఎస్ కు మారారు. నేను ఇండిపెండెంటు క్యాండిడేటుగా గెలిచి కాంగ్రెసు—ఐ పార్టీలోకి వచ్చాను. అలాగే వారుకూడా కాంగ్రెసు-ఐ పార్టీలోకివచ్చారు. వారు పదవి పట్టుకొని పోతున్నారనే బాధ మీకెందుకు. మనం ఇక్కడ కొంచెము స్పోర్టివ్‌గా ఉండాలి. ఆయన డెప్యూటీ స్పీకరు పదవిలో ఉండకూడదని చెప్పడం బాగుండలేదు. ఆయనంతట ఆయనే వద్దని మానివేస్తే అది వేరే విషయం.

(శ్రీ) పి. సుందరయ్య :— అయితే బాపిరాజు గారు చెప్పినట్లు చాలా స్పోర్టివ్‌గా ఉంటాము. వారు డిప్యూటీ స్పీకరు పదవికి రాజీనామా పెడితే అట్లాగే స్పోర్టివ్‌గా తీసుకోవచ్చు.

(శ్రీ) గౌతు లచ్చన్న:—అధ్యక్షా, ఈ సాంప్రదాయాన్ని ఈ శాసనసభలో తమ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిగారు డిక్లేర్ చేయడం జరిగింది. ఇది అందరూ ఏకగ్రీవంగా ఆమోదించిన సాంప్రదాయం. తమరు చెప్పినట్లు ఈ సాంప్రదాయాన్ని కొనసాగించడమా, లేదా? అవే అధికారం అధికార పార్టీది. ఏ సాంప్రదాయంమీద డిప్యూటీ స్పీకరును ఎన్నిక చేశారో ఆ సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారా? లేక ఆ సాంప్రదాయంవల్ల మాకు ప్రమాదం వచ్చింది కనుక మేము ఆయనను కలుపుకున్నాము. ఈ సాంప్రదాయానికి తిలోదకాలు ఇచ్చామని అధికారపార్టీవారు చెబుతారా? ఈ సాంప్రదాయం మీఅధ్వర్యంలో జరిగింది. కాబట్టి ఈ సందర్భంలో మీ నిలవాకు విలువ ఉంటుందని తమ దృష్టికి తీసుకొని వస్తున్నాను.

Announcement: re: Joining of Sri K. Prabhakara Reddy, Deputy Speaker, in the Congress (I) Legislature Party.

(శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:—డిప్యూటీ స్పీకరుగారు పార్టీలు మార్చవచ్చు. మేము ఏమీ అనడం లేదు. పార్టీలు మారిన వాళ్ళు గెలిచిన చోట రాజీనామాలు పెడితే బాగుంటుందనే సిద్ధాంతానికి మేము కట్టుబడే ఉన్నాము. ఈ డిప్యూటీ స్పీకరు పదవి పరిణామాలకు ఇచ్చే సాంప్రదాయం పెలకొల్పడం జరిగింది. It is as forceful as Law. చట్టానికి ఎంత విలువ ఉంటుందో ఈ సాంప్రదాయానికి కూడా అంతే విలువ ఉంటుందని గమనించి వారు డిప్యూటి స్పీకరు పదవికి రాజీనామా పెడితే హుందాతనంగా ఉంటుంది. వారు ఏ పార్టీలో ఉన్నా చక్కగా ఉంటారు. ఒక పార్లమెంటరీ సాంప్రదాయాన్ని కాపాడినట్లు అవుతుంది. ఆ విధంగాచేసి ప్రతిపక్షంనుంచి డిప్యూటి స్పీకరును ఎన్నుకునే అవకాశం కల్పించాలని మనవిచేస్తున్నాను.

(శ్రీ కె. వెంకటరామయ్య:—ఇప్పుడు (శ్రీ గౌతు లచ్చన్నగారు ఆపోజిషను లీడరుగా ఉన్నారు. వాను జనతా పార్టీనుంచి జనతా-ఎస్ పార్టీకి వచ్చారు. అయితే వారు రాజీనామా చేసారా? వారికి ఒక న్యాయం, ఇతరులకు ఒక న్యాయం ఉంటుందా? ఇప్పుడు డిప్యూటి స్పీకరు పదవిని వదలడం, వదలకపోవడం అనేది (శ్రీ ప్రభాకర రెడ్డిగారికే వదలాలి.

Sri S. Jaipal Reddy:—As Sri Latchanna has recalled, it was the Chief Minister who made a statement on the floor of the House that the office of the Deputy Speaker would go to the Opposition Bench. As a consequence of which, the Janatha Party made a choice in favour of Sri K. Prabhakara Reddy without knowledge of the Chief Minister also. Now I am not only finding fault with Sri K. Prabhakara Reddy who is eloped with in-Law's Treasury, I am also finding fault with the Chief Minister who is practicing the politics of seduction. Mr. Rosayya was the Leader of the Opposition in the Council and he was seduced into ransom and made as a Minister. I do not know what would befall to our Deputy Speaker.

Mr. Speaker :—You must also be careful. Otherwise you will also be eloped.....

(LAUGHTERS)

Sri S. Jaipal Reddy :—I hope I will have that much power against such thing.

(LAUGHTERS)

The question is whether he can remain as Deputy Speaker here. About 40 people have defected to Congress (I). None of us made a big issue of that. But here is the case of Mr. Prabhakara Reddy, o is the Deputy Speaker. The Deputy Speakership legitimately bel to the Opposition. He told the Press that if a demand is made would resign as Dy. Speaker. Now, all the Opposition parties

made a formal demand. It is for him to respond. Even otherwise it is incumbent upon the Leader of the House, who has been practicing this type of seduction to see that he resigns. At any rate, I am making it clear that we cannot possibly put up with him as Deputy Speaker in this House.

Sri Bhattam Sriramamurthy :— Sri K. Prabhakara Reddy has so for not exercised his choice between being in the Opposition party or being in the Ruling party. I have no objection if he wants to choose the Ruling party and leave the Opposition. Let him decide whether he wants to be the Deputy Speaker or a Member in the Ruling Party. If he still wants to continue in the Ruling Party, he must immediatly leave the Deputy Speakership. Let him choose between these two things. We leave these things to him. Let him take a decision earlier.

Mr. Speaker :—As far as my knowledge goes, the Deputy Speakership is the unanimous choice of the House. He is elected unanimously by the House. You are saying that it is the prerogative of the opposition to have the Deputy Speakership. మీ [illegible], మీ అండర్ స్టాండింగ్స్ నేను కాన్ఫిజన్ లోకి తీసుకోలేను. ఆనాడు వారు అపోజిషనుకు ఇస్తామని ఇచ్చారు. ఆ విధంగా ఇస్తామని వారు అన్నప్పుడు (శ్రీ) ప్రభాకర రెడ్డిగారు యునానిమస్‌గా ఎలక్టు అయినారు. అంతవరకే నాకు తెలుసు.

Sri E. Ayyapu Reddy (Panyam) :—The Speaker and the Deputy Speaker are expected to be the custodians of the traditions, rules and regulations and privileges of the members. We have arrived at consensus tradition that the Deputy Speakership must go to the Opposition. Now, I must say that he has discharged his functions as Deputy Speaker very well. He rather got the admiration of all. As Deputy Speaker, he has to keep up the tradition of the House. It demands him to tender his resignation to the Deputy Speakership. That would enhance his own prestige. Let him sacrifice his post and go to other side on account of his personal convictions. I hope Hon'ble Member, Sri K. Prabhakara Reddy would resign to the post of Deputy Speakership so that again the ruling party will have a choice of making another man from the opposition to be the Deputy Speaker. When one good tradition has been established, let that be continued. Therefore, we expect Sri K. Prabhakara Reddy would submit his resignation to the Deputy Speakership and permit the Opposition to make their own choice in this regard.

5-20 p. m.

(శ్రీ సిపెచ్. విఠల్ రెడ్డి:— ఉపాధ్యక్షుని పోస్టు ప్రతిపక్షాల వాళ్ళు పాలక పక్షం వాళ్ళు ఒక ఎగ్రిమెంటుకి వచ్చి ప్రతిపక్షానికి ఇచ్చారు కాబట్టి ఇది ఎపంట్లీ అంగీకరించి వారికి ఉపాధ్యక్ష పదవి ఇచ్చింది. కాబట్టి ఇప్పుడు వారు కాంగ్రెస్ లో చేరినారు కాబట్టి వారు ఉపాధ్యక్ష పదవికి రాజీనామా ఇస్తే ఒక మంచి సాంప్రదాయంగా ఉంటుంది. ఆ ఉపాధ్యక్షపదవికి మళ్ళీ తిరిగి అప్పోజిషను వాళ్లకు అవకాశం కలిగించవలసి ఉంది.

(శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— ప్రతిపక్షానికి ఉప సభాపతి పదవి, అప్పోజిషన్ లీడరుకి క్యాబినెట్ హోదా ఇవ్వడం అనేది మా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అని ముఖ్యమంత్రిగారు ఈ సభలో వారు కలవిచ్చారు. ఇప్పుడు వారు రిజైన్ చేయకం చేయకపోవడం వారి ప్రిరాగేటివ్ అనుకోండి. అయినా మీరు ఏ పలుకుబడి ఉపయోగించి వారినిఆ వైపుకు తిప్పుకోగలిగారో అదే పలుకుబడితో వారిచేత రాజీనామా ఇప్పించండి. లేదా ముఖ్యమంత్రిగారు మేము మరల ఆ సాంప్రదాయం విత్ డ్రా చేసుకున్నాము అని చెప్పండి. వారిచేత రాజీనామా ఇప్పించి మరల ప్రతిపక్షానికి అవకాశం ఇవ్వడం చాలా అవసరం. తరువాత నాకు చాలా బాధ కలుగుతున్నది ఏమిటంటే ఒక వ్యక్తి పార్టీకి రాజీనామా చేసి అధికార పార్టీకి వెళ్ళితే చానిని మేము విమర్శిస్తుంటే ఆ విమర్శనచాలా తేలికగా తీసుకుంటున్నారు. రాజ్యాంగవేత్తలు చానివల్ల రాజ్యాంగంలో నిర్దేశించిన పరిస్థితికి ఇది భిన్నంగాఉంటుని ప్రజాస్వీకం దృష్టిలో పరిజా ప్రతినిధులు కీర్తి ప్రతిష్టలు దిగజారి పోతాయేమో అని ఒకసారి ఆలోచించమని మనవి చేస్తున్నాను.

(శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—ఆ రోజు ముఖ్యమంత్రిగారు అది పరిశీలనకి ఇచ్చాము అనిచెప్పిన తరువాత ముఖ్యమంత్రిగారికి అప్పటివరకు ఆపదవికి ఎవరిని చూసి చేశారు, అభ్యర్థి ఎవరు అన్న విషయం వారికి తెలియదు. ప్రభాకరరెడ్డిగారిని సెలెక్టు చేశారు. అయన నామినేషను వేశారు. దీనివల్ల అది ప్రతిపక్షానికి ఇవ్వాలనేది వారు అంగీకరించారు అనేది స్పష్టమవుతోంది. ఈ పార్టీవంచి ఆ పార్టీకివెళ్ళారు వారు అది వారి ఇష్టం. అందుచేత ఇప్పుడువారు డిప్యూటీ స్పీకరు పదవి కావాలో ఆ పార్టీలో ఉండాలో వారు ఏదో ఒకటి చూజ్ చేసుకోవాలి.

(శ్రీ సిపెచ్. జంగారెడ్డి:— ఉపాధ్యక్షపదవికి అభ్యర్థి ప్రభాకరరెడ్డిగారు అనేముందు తెలిస్తే బహుశా చీఫ్ మినిష్టరుగారు ఒప్పుకునేవారు కాదు. అక్కడ అప్పుడున్న రాజకీయలనుబట్టి, అప్పుడు సభాపతిని ఆ పార్టీ నుంచి ఉపసభాపతిని ఈ పార్టీనుంచి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇప్పుడు అ తా ఆ పార్టీలో చేరిపోతున్నారు. అది బలుపో వాపో తరువాత వారంతా మునిగినప్పుడు తెలుస్తుంది. నావలో ఎక్కువమంది ఎక్కుతుంటే నావికుడు సంతోషిస్తాడు కాని తరువాత అది మునిగితే అంతా లబోదిబోమంటారు, అది ఆలోచించుకోవలసి వస్తుంది.

re: (2) The Leadership and the Members of the A. P. Janatha Legislature party.

(శ్రీ) ఎన్. జైపాల్ రెడ్డి:— పాయింటాఫ్ ఆర్డర్ అధ్యక్షా, మీరు (శ్రీ) ప్రభాకర రెడ్డిగారు కాంగ్రెస్-ఐ లో చేరారు అని ఇప్పుడే కలవు ఇచ్చారు. కాని వారు ఏ పార్టీ నుంచి వచ్చి ఆ పార్టీలో చేరారో చెప్పలేదు. ఎందుకంటే వారు నెల రోజుల క్రితమే వారు జనతానుంచి జనతా ఎస్ కి వచ్చారు. ఇప్పుడు వారు ఏపార్టీనుంచి రిజైను చేసి వచ్చి దానిలో చేరారో చెప్పలేదు.

మిస్టర్ స్పీకర్ :—దానిలో పాయింట్ ఆఫ్ ఆర్డరు లేదు. అటువంటి కన్వెన్షను ఏమి లేదు.

(శ్రీ) సిహెచ్. శ్యామలరావు:— ఇప్పుడు మనం అనుకున్న సాంప్రదాయం ప్రభాకర రెడ్డిగారికి ఇస్తే వారు వచ్చి ఇందులో చేరారు. అదే కన్వెన్షన్‌తో మళ్లీ ఇచ్చాము అనుకోండి వారు కూడా వచ్చి మరల దీంట్లో చేరుతారు. ఒక్క సి.పి.ఎం. సి.పి.ఐ తప్ప అంతా ఇటు చేరుతారు. కాబట్టి అది సి.పి.ఎం కో సి.పి.ఐ కో ఇస్తే మంచిది.

(పలువురు గౌరవ సభ్యులు లేచి ఒకేసారి మాట్లాడారు.)

re : (2) The Leadership and the Members of the A.P. Janata Legislature Party

Mr. Speaker : —" I am to anuounce to the House that I have received a letter from Sri S. Jaipal Reddy, MLA., stating that he has been elected as the Leader of the Andhra Pradesh Janata Legislature Party following the expulsion of Sri G. Latchanna, MLA., from the Janata Party. The following are the members of the Janata Party.

1. Smt. T. Lakshmi Kantamma
2. Sri. B. Niranjana Rao
3. ,, Vaddi Ranga Rao
4. ,, E. Seetarama Sastry
5. ,, G. Appala Naidu
6. ,, B. Machinder Rao
7. ,, P.V.S. Rama Rao
8. ,, M. Padmanabham
9. ,. N.S.N. Reddy
10. ,, M. Venkaiah Naidu
11. ,, A. Vasudeva Rao
12. ,, B. Armugam
13. ,, C. Janga Reddy
14. ,, G.V. Rattaiah
15. ,, L. Narayana
16. ,, Chenchu Lakshmaiah
17. ,, M. Babu Paramkusam
18. ,, N.P. Venkateswara Choudary
19. ,, Dr. V. Sivaramakrishna Rao
20. ,, P. Ranga Reddy

లచ్చన్నగారు ఏ పార్టీకి చెందినారు. లచ్చన్నగారి వెనుక ఎంతమంది ఉన్నారు. అనే విషయం శ్రీ జైపాల్ రెడ్డి ఇదివరకు రైజ్ చేశారు, అందుచేత నేను లచ్చన్నగారికి మనవిచేసేది ఏమంటే, ఇవాళ 5వ తేదీ. 12వ తేదీ లోగా మీరు ఏ పార్టీకి చెందింది, మీ వెనుక ఎవరెవరు ఉంది నాకు తెలియజేస్తే నేను దానిప్రకారం నడచుకోడానికి అవకాశం ఉంటుంది. మీరు పంపించకపోయిన పక్షంలో 12వ తేదీన నేను రూల్సు ప్రకారం వ్యవహరించవలసి ఉంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ గౌతు లచ్చన్న:— అధ్యక్షా, తమకు తెలిసిన విషయమే మన దేశంలో ఉన్న చరిత్ర. ఎమర్జన్సీ తుదిలో, ఆనాడు ప్రజాస్వామ్యానికి ప్రమాదం వచ్చింది అన్న సందర్భములో, లోక్‌సభకు ఎన్నికలు జరుగుతున్న ఆనాడు. ప్రతిపక్షాలలో ఉన్న సోషలిస్టు పార్టీగాని, కాంగ్రెసు— ఒ గాని, భారతీయ లోక్ దల్ గాని. సి.ఎఫ్.డి. గాని, జనసంఘం గాని, వీరందరూ కూడా మేము జనతాపార్టీ పేరుతో ఎన్నికలలో పాల్గొంటామని ప్రకటన, నాకు జ్ఞాపకం ఉన్నంతవరకు 77 జనవరి 22వ తేదీనాడు మురార్జీగారి నివాసంలో జరిగిన ప్రకటన అది. ఇది ఎన్నికలలో గెలిచిన తరువాత 77 మే 1వ తేదీన జనతాపార్టీ నిర్మాణం అయిన సందర్భం, ఇది చరిత్రలో ఎక్కడా జరిగి ఉండదు. పార్టీ నిర్మాణం తరువాత ఆపార్టీ పేరుతో ఎన్నికలలో పోటీ చేయటం మొదట. అందుచేత ఇది 5 పార్టీలయొక్క సమ్మేళనం. ఈ 5 పార్టీలలో ఈనాడు లోక్‌దళ్ అనేది బయటపడింది. సోషలిస్టుపార్టీ రెండు వర్గాలై ఒక వర్గం బయటపడ్డారు, సి.ఎఫ్.డి. రెండు వర్గాలై ఒక వర్గం బయటపడ్డారు. అందువల్ల ఇందులోపార్టీ మాస్కిడి అనేది కాదు ఏ లోక్‌దళ్ నుంచి మేము అందులోకి పోయామో ఆ లోక్‌దళ్‌గా మేము ఈనాడు మిగిలి ఉన్నాము. తమరు చెప్పినట్లుగా ఇది ఒక ప్రతిపక్ష నాయకత్వం గురించి ఇంతవరకు ఏమి నిర్ణయం చేయలేదు, ప్రకటించ లేదు, అని కొంత ప్రచారం జరిగింది. అది ఒక పొరబాటు అని మనవిచేస్తున్నాను, ఆలిండియా స్థాయిలో జనతా-ఎస్ గా విడిపోయిన పెద్దలు మేము ఒక నూతన జాతీయ పక్షాన్ని నిర్మాణం చేయబోతున్నామని పదేపదే ప్రకటిస్తున్నారు. అలా ప్రకటిస్తున్న సందర్భంలో మేము ఆంధ్రరాష్ట్రంలో ఉన్న వారం అందరం సమావేశమై అంతవరకు అంధ్రపదేశ్ జనతాగా, స్వతంత్రంగా ఉండాలని ఒక నిర్ణయం సమావేశంలో చేసి పత్రికలలో ప్రకటించాము. ఇందులో దాచుకున్నది ఏమిలేదు. ఈనాడు ఎవరు ఏ పార్టీయో, బయట ఒక పార్టీ లోపల ఒక పార్టీ, ఇంట్లో ఒక పార్టీ, దొడ్లో ఒకపార్టీ చెప్పుకునే దౌర్భాగ్యస్థితికి 50 ఏళ్ళు ప్రజాసేవలో తిరుగుతూ, 1950నుంచి 29 సంవత్సరాలు ప్రతిపక్షంలో వ్యవహరించేస్తున్న ఈ సందర్భంలో పార్టీ పేరు దాచుకోవలసిన అవసరం లేదు. తమరు సెలవిచ్చినట్లు ఈ లోక్‌దళ్ పార్టీతో ఎంతమంది సహకరించి పనిచేస్తారు, ఏ నాయకత్వం మీద పనిచేస్తారో మీకు 12వ తేదీ లోగా అందజేస్తామని మనవిచేస్తున్నాను.

5-30 p. m. Mr. Speaker:—With the permission of the House, I adjourn the House Sine Die.

The House, then adjourned Sine Die.